ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
12
సోమవారం 28 ఆగస్టు 2017



పశ్చిమ గోదావరి జిల్లా.. నలుచెరగులా.. సముద్రం.. గోదావరి.. కాల్వలు.. వాగులు.. జలపాతాలు కనువిందు చేస్తుంటాయి. అపార జలరాశులతో సందర్శకులను మంత్ర ముగ్దులను చేస్తుంటాయి. నీటి ప్రవాహాన్ని చూడగానే ఎవరికైనా సరే అందులో జలకాలాడాలని మనస్సు ఉవ్విళ్లూరుతుంది. లోతుపాతులు తెలుసు కోకుండా అందులోకి దిగామా.. ప్రమాదం కొనితెచ్చుకున్నట్లే. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలను గమనిస్తే పరిస్థితి అర్థం అవుతుంది. ఏటా జలగండంలో పడి పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందులో ఎక్కువ మంది సరదాగా ఈతకు వెళ్లిన వారే కావడం గమనార్హం. ప్రత్యేక కథనం.. మధ్యపేజీల్లో..

జలగుండాలు

ఏటా పదుల సంఖ్యలో మృత్యువాత

నదీ పరీవాహక ప్రాంతాల్లో పెరుగుతున్న ప్రమాదాలు



- ప్రాణాలు తీస్తున్న ఈత సరదాలు
- గోదావరి, సముద్రం, కాలువలు.. వాగుల్లో యువత సాహసాలు
- మరింత లోతుకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు
- వినాయక విగ్రహాల నిమజ్జనంలో అప్రమత్తంగా ఉండాలి.. లేకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే

పేరుపాలెంలో బీచ్‌లో ఎంత సరదా ఉంటుందో.. అంతేమాదిరి మృత్యు కెరటాలు కబలిస్తుంటాయి. ఏటా ఐదారుగురు బలవుతుంటారు. మరికొందరి ఆచూకీ తెలియదు.

గోదావరి పరివాహక ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలను లెక్కకడితే ఏటా 30 నుంచి 50 మంది గోదావరిలో చిక్కుకుని చనిపోతుంటారు.

ఇక కాలువలు, వాగులు అయితే లెక్కలేదు. జిల్లాలో నిత్యం ఎక్కడో ఒకచోట ఇందులో పడి మృతి చెందిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

కొవ్వూరులోని పది స్నాన ఘట్టాలు ప్రమాదకరమే. గోష్పాద క్షేత్రం పుణ్య స్నానాలు ఆచరించడానికి ఎక్కడెక్కడి నుంచో గోదావరి వస్తుంటారు. అవగాహన లేకపోవడంతో స్నానఘట్టాల్లో వేసిన పెన్సింగ్ దాటి లోపలికి వెళ్లడంతో ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.

హాస్టళ్లకు పౌష్టికాహారం

- కాంట్రాక్టర్ల వ్యవస్థకు స్వస్తి పలకనున్నారా ?
- వసతి గృహాలకు ఈ-పాస్ విధానంలో పౌరసరఫరాల సంస్థ ద్వారా ఐదు రకాల సరుకులు పంపిణీ
- పంపిణీకి ప్రతిపాదనలు సిద్ధం
- పైలట్ ప్రాజెక్టుగా పశ్చిమలో సెప్టెంబరు నుంచి అమలు



(ఏలూరు సిటీ):
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇప్పటి వరకు నడుస్తున్న కాంట్రాక్టర్ల వ్యవస్థస్థానే ప్రభుత్వమే పౌరసరఫరాల సంస్థ ద్వారా సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా పశ్చిమ గోదావరి జిల్లా నుంచే అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆన్‌లైన్ విధానంలోనే సరుకులు ప్రభుత్వ వసతి గృహాలకు ఇ-పాస్ ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు. ఆగస్టు నుంచే ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినా సెప్టెంబరు నుంచి ఈ కార్యక్రమం అమలు - మిగతా 11లో..

4 రోజులే గడువు

- టౌన్‌షిప్‌లో డీడీలు చెల్లించక పోతే కొత్త వారికి అవకాశం
- రెండో జాబితాపై కసరత్తు
- మొత్తం ఇళ్లు 22,035
- డీడీలు చెల్లించింది 14,247
- భీమవరంలో 9,550 ఇళ్లకు 5,600 డీడీలు
- పాలకొల్లులో 7,159 ఇళ్లకు 5,507 డీడీలు
- తాడేపల్లిగూడెంలో 5,376 ఇళ్లకు 3,140 డీడీల సమర్పణ

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి):
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్‌యోజన - ఎన్టీ ఆర్ నగర్ (టౌన్‌షిప్)లకు డీడీల చెల్లింపులు తగ్గిపోయాయి. గడువు మరో నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఎంపికైన లబ్ధి దారులు డీడీలు చెల్లించకపోతే కొత్త వారికి అవకాశం ఇచ్చేందుకు చర్యలు - మిగతా 11లో..

గురువును గుర్తిస్తారా?

- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఉన్నట్టా ? లేనట్టా ?
- ఉన్నతాధికారి గరంగరం నేపథ్యంలో డైలమా
- ఏం చేస్తున్నారని సన్మానించాలంటూ ప్రశ్నలు

(ఏలూరు అర్బన్):
జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహణ, ఉత్తమ సేవలందించిన టీచర్లను పురస్కారాలతో సత్కరించే వేడుకలు డైలమాలో పడ్డాయి. జిల్లా ఉన్నతాధికారి నుంచి వచ్చిన సంకేతాలే ఈ గందరగోళానికి తావిస్తున్నాయి. ఏలూరులో శనివారం జరిగిన విద్యాధికారుల సమావేశం సందర్భంగా ఉన్నతాధికారి చేసిన వ్యాఖ్యలే దీనికి బలం చేకూరుస్తున్నాయి. ఆ అధికారి వార్నింగ్‌లు, మౌఖిక ఆదేశాలు యధాతథంగా అమలు చేయాల్సిన పరిస్థితులు తలెత్తితే.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని - మిగతా 11లో..

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో
సాధించే
విజయం కంటే..
సత్యంతో సాధించే
పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్ల' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతీ

జంతర్‌మంతర్

1. మెకువల ► ....
2. వియోనిగం ► ....
3. భాతంసుప్ర ► ....
4. చాపంయతీ ► ....

చుక్కలు కలపండి





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో ఆదివారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	44-00
వంగ	24-00
బెండ	20-00
మిర్చి	22-00
కాకర	16-00
బీర	14-00
క్యాబేజి	18-00
క్యారెట్	26-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	36-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	28-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	26-00
కీరదోస	18-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జున్‌రెడ్డి
క్రాంతి	వివిపి - 2

గణనాథుడికి విశేష పూజలు

ఏలూరు రూరల్ : నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయకుడికి ఆదివారం నిత్య పూజలతోపాటు విశేష అర్చనలు నిర్వహించారు. స్థానిక పోలీసు రిజర్వు లైనులో ఏర్పాటు చేసిన గణనాథుడికి విశేష అర్చనలు నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ ఆవరణలో అన్న సమారాధన నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ పాల్గొని పూజలు చేశారు. అన్న ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా వడ్డించారు. పవరుపేటలోని విఘ్నేశ్వరాలయంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి సోదరుడు రాధాకృష్ణ, మీనా దంపతులు పాల్గొని గరిక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎస్ఆర్.నగర్‌లో నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద దంపతులు విశేష పూజలు చేశారు. పెద్ద పోస్టాఫీసు వద్ద కుండీ సెంటర్‌లో 24 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం వద్ద విశేష పూజలు నిర్వహించారు. తూర్పు వీధిలోని ఓంగోషాయి సిద్ధ లింగ దేవరస్వామి తృతీయ గణపతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పేరయ్య కోనేరులో 22 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం వద్ద చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చేపల మార్కెట్‌లో గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఏటిగట్టు సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రామచంద్రరావుపేటలోని శంకర మందిరం ఎదురుగా ఉన్న శ్రీమత్ మార్కండేయ వేద పాఠశాల వద్ద నాట్యాచారిణి స్నేహలత శిష్య బృందం ఆధ్వర్యంలో కళాకారులు సంప్రదాయ జానపద నృత్యాలు అలరించాయి. 27వ డివిజన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినూత్నంగా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు.

రూరల్ మండలంలో... శనివారపుపేట శ్రీరామ్‌నగర్ ఏడవ లైను వద్ద గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా విశేష గణపతి హోమం నిర్వహించారు. సత్రంపాడులోని లక్ష్మీగణపతి స్వామి 19వ చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా స్వామికి గరిక పూజ చేసి దివ్యనీరాజనాలు సమర్పించారు. రెండవ రోజు శనివారం స్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సౌభాగ్యలక్ష్మి ఆలయంలో ఉన్న స్వామివారికి విశేష పూజలు చేశారు. గుడివాకలంక గ్రామంలో భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలను నిర్వహించారు.



సత్రంపాడులో గణనాథుడికి గరిక పూజ

ఘనంగా నిమజ్జనం... చవితి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలు ప్రాంతాల్లో మూడు రోజులుగా పూజలు అందుకుంటున్న విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించి అనంతరం తూర్పు లాకుల వద్ద నిమజ్జనం చేశారు.







హోమం నిర్వహిస్తున్న దృశ్యం... అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్న ఎస్పీ రవిప్రకాష్... గణనాథులను ఊరేగిస్తున్న దృశ్యం

150 మందికి ఆర్టీసీ వనిత ఫ్యామిలీ కార్డుల అందజేత

ఏలూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్.పెదబాబు అన్నారు. ఆర్టీసీ నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డు పక్షోత్సవాలు ఆదివారం ప్రారంభించారు. స్థానిక ఏడవ డివిజన్‌లో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ పాలడుగు దీప్తి మురళీశ్యాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన పాల్గొని ప్రసంగించారు. పేద ప్రజల ప్రయాణానికి సేవలు అందిస్తున్న ఆర్టీసీ ప్రయాణంలో రాయితీ కల్పించేందుకు వనిత ఫ్యామిలీ కార్డును ప్రవేశపెట్టిందన్నారు. తెలుపురంగు రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ రూ.100 రూపాయలు చెల్లించి కార్డు పొందాలన్నారు. రెండు సంవత్సరాలు పది శాతం రాయితీతో వర్తిస్తుందన్నారు. డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వనిత ఫ్యామిలీ కార్డు ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈనెల 31వరకు పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి లబ్ధిదారులకు వనిత కార్డులను అందించారు.



ఆర్టీసీ వనిత కార్డును అందజేస్తున్న కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు

1 నుంచి వీఆర్ఏల నిరాహార దీక్షలు

ఏలూరు ఫైర్‌స్టేషన్ : ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలు పెంచాలని సంఘ నాయకులు మీసాల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే వీఆర్ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా కనీస వేతనం 15 వేల రూపాయలు ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాగ్దానం చేసి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు 10 వేల 500 రూపాయల జీతం పెంచినట్లుగానే ఇక్కడ కూడా పెంచాలన్నారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నెలనెలా వేతనాలు కూడా సరిగా ఇవ్వడంలేదన్నారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటవ తేదీన విజయవాడలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్టు తెలిపారు. వీఆర్ఏలందరూ పాల్గొని నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని కోరారు.

రుణాల మంజూరులో లోపించిన పారదర్శకత

ఏలూరు టూటౌన్ : పేదలకు రుణాలు మంజూరు చేయడంలో పారదర్శకత లోపించిందని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జి.శివశంకర్ ఆరోపించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు నగపాలక సంస్థలో జరిగే ఇంటర్వ్యూల్లో అన్యాయం జరుగుతుందన్నారు. జన్మభూమి కమిటీల సూచించిన టీడీపీ కార్యకర్తలకే రుణాలు అందుతున్నాయన్నారు. పార్టీల కతీతంగా పేదలకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోన్ల మంజూరులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

మీ-సేవ ద్వారా త్వరితగతిన సర్టిఫికెట్లు ఇప్పించండి

ఏలూరు టూటౌన్ : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా మీ-సేవల ద్వారా జరిగే సేవలు లబ్ధిదారులకు అందడంలేదని నగర ప్రజల సంక్షేమ సంఘ నగర కార్యదర్శి మావూరి శ్రీనివాసరావు అన్నారు. సంఘ కార్యాలయంలో ఆదివారం వై.కనకారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మీ-సేవా కార్యాలయాల నుంచి సకాలంలో ధృవపత్రాలు అందడంలేదన్నారు. విద్యార్థులకు కులం, ఆదాయం సర్టిఫికెట్లు కావాలంటే మీ-సేవా కేంద్రాల్లో డబ్బులు చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం వీఆర్వో సంతకం కోసం ఆయన చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ తరువాత ఆర్ఐ, తహసీల్దారు సంతకాల కోసం తిరగాల్సి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ 15 నిమిషాల్లో మీ-సేవాలో సర్టిఫికెట్లు పొందే విధంగా ఏర్పాట్లు చేస్తే అధికారులు నీరుగారుస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీ-సేవా ద్వారా విద్యార్థులు సకాలంలో సర్టిఫికెట్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో 12 వేల మంది పేదలు ఉన్నారని, వీరందరికీ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు.

కాకినాడలో బుజ్జి ప్రచారం

ఏలూరు రూరల్ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బడేటి బుజ్జి, మరో 500 మంది కార్యకర్తలు టీడీపీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ కాకినాడ పుర వీధుల్లో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం కాకినాడ ఆరు, ఏడు డివిజన్లలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాకినాడ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. కాకినాడను స్మార్ట్ సిటీగా చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధికి బాటలు వేస్తున్న చంద్రబాబుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మిలియన్ మార్చ్ విజయవంతం చేయాలి

ఏలూరు అర్బన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ ఆందోళనను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్‌వివిఎం శ్రీనివాస్, జి.కృష్ణ పిలుపునిచ్చారు. మిలియన్ మార్చ్‌కు అన్ని సంఘాల మద్దతు కోరుతూ ఆదివారం ఏలూరులో వివిధ ఉద్యోగ సంఘ నాయకులను, ఉపాధ్యాయులను కలుసుకుని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ అంతమయ్యేవరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు.

పేదలకు, అనాధలకు సేవ చేయాలి

● బిషప్ జయరావు పొలిమేర పిలుపు



జయరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఏలూరు టూటౌన్ : పేదలకు, అనాధలకు సేవలు అందించి మన కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఏలూరు కథోలిక పీఠాధిపతి మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అన్నారు. విద్యానగర్‌లోని బిషప్స్ హౌస్‌లో జయరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లాడుతూ పేదలను, అనాధలను ఆదుకోవడానికే మనలను దేవుడు ఎన్నుకున్నాడని గుర్తు చేశారు. విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు తగిన సహాయం అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పేద విద్యార్థులను చేరదీసి వారిని అక్కున చేర్చుకుని వారికి సరైన విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు తాను కరిగిపోతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలన్నారు. చిన్న పిల్లలకు ఎంతో చిన్న మెదడు ఉంటుందని, దాంతో ఆటలాడుకోవద్దని ఉపాధ్యాయులకు హితవు పలికారు. బాధ్యతాయుతంగా కమిట్‌మెంట్‌తో పని చేయాలని సూచించారు. ప్రజలను దేవుని వైపు ఆధ్యాత్మిక చింతనతో నడిపించాలని గురువులకు హితవు పలికారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడానికి కృషి చేసినందుకు బిషప్ జయరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురువులు, కన్యాస్త్రీలు, ఉపాధ్యాయులు, ఉపదేశకులు, విశ్వాసులు, కథోలిక విద్యాసంస్థల ఏజీఎం ఫాదర్ మోజెస్ పాల్గొన్నారు.



ఏలూరు రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నరసింగరావు

రైల్వే స్టేషన్‌లో 'స్వచ్ఛ నీరు'

ఏలూరు క్రైం : ఏలూరు రైల్వే శాఖ ఈనెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్, పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో ఆదివారం స్వచ్ఛ నీరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సికింద్రాబాద్‌కు చెందిన డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నరసింగరావు స్టేషన్‌లోని అన్ని కుళాయిలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలని, దానిలో భాగంగానే స్వచ్ఛనీరు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతోపాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. సమయం ప్రకారం వాటర్ ట్యాంకులను శుభ్రపర్చాలని సూచించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో మంచినీరు సరఫరాపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్ ఐ.కామేశ్వరరావు, ఏలూరు చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ బి.ఉమాశంకర్, ఏలూరు చీఫ్‌హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం.నానాజీ, ఏలూరు అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ అభిరామ్ పాల్గొన్నారు.

స్టూడెంట్ వాయిస్



విద్యకు ప్రాధాన్యమివ్వాలి

నేటూరి సాయికృష్ణ, విద్యార్థి

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను ప్రభుత్వం మెరుగుపర్చాలి. యువతకు మంచి ఉపాధి కల్పించే దిశగా విద్యా వ్యవస్థను ప్రభుత్వం తీర్చిదిద్దాలి. విద్యకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి. అందరూ చదవాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గానికి ఒక్క కళాశాల చొప్పున ఏర్పాటు చేయాలి. అప్పుడే ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించే అవకాశం కలుగుతుంది. విద్యార్థులు విజ్ఞానం కోసం గ్రంథాలయాలకు వెళ్ళేవారు. ఇప్పుడు పఠనంపై శ్రద్ధ పెట్టకుండా ఫోన్‌లు, వాట్సప్‌లు, ఫేస్‌బుక్ చాటింగ్‌లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అవి మార్చుకోవాలి.

● ఏలూరు క్రైం

గణపతి నిమజ్జనం

ఏలూరు సిటీ : ఏలూరు అశోక్‌నగర్‌లోని అశోక ప్లాజాలో నిర్వహించిన గణపతి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం జానంపేట వద్ద పోలవరం కుడికాల్వలో శ్రీగణపతి నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. ఎటుచూసినా దైవచింతన ఆధ్యాత్మిక భావాలతో అడుగడుగునా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో సాగిన గణపతి విగ్రహ నిమజ్జన ఊరేగింపులో వందలాది మంది భక్తులు పాల్గొని మానవాళి మనుగడకు ఆధ్యాత్మిక చింతన అవసరమని, సర్వమత సామరస్యానికి ఏలూరు నిదర్శనమని గణేష్ ఉత్సవాలతో మరోసారి హేలాపురి ప్రజలు నిరూపించారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో ఆర్‌వీఎస్.రామచంద్రరావు, సీఆర్‌రెడ్డి కళాశాల అధ్యాపకులు చలపతిరావు, ముళ్ళపూడి త్రిపుర ప్రసాద్, ఎస్.శేషగిరిరావు, నిడదవోలు వెంకటేశ్వరరావు, పత్తి సాగర్, అనపర్తి రామకృష్ణ, నూతనకుమార్, విపత్తుల నివారణ శాఖ అదనపు జిల్లా అధికారి హనుమంతురావు పాల్గొన్నారు.



గణనాథుని నిమజ్జనోత్సవంలో డీపీఆర్‌వో రామచంద్రరావు, తదితరులు

విధుల్లో చేరిన వన్‌టౌన్, టూటౌన్ ఎస్‌ఐలు





బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐలు రామకోటేశ్వరరావు, కె.రామారావు

ఏలూరు క్రైం : ఏలూరు వన్ టౌన్, టూటౌన్ ఎస్‌ఐలుగా వీరంకి రామకోటేశ్వరరావు, కె.రామారావు ఆదివారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన రామకోటేశ్వరరావు ఎంఏ చదివి 2009లో ఎస్‌ఐగా ఎంపికై పోలీసు శాఖలో చేరారు. రాజమహేంద్రవరంలో ఎస్‌ఐగా ఐదేళ్ళు పని చేసిన ఆయన రెండున్నరేళ్ళ క్రితం పెదవేగి ఎస్‌ఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అక్కడ పని చేస్తున్న ఆయనను ఈనెల 21న ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణా జిల్లాకు చెందిన కె.రామారావు 2011లో ఎస్‌ఐగా ఎంపికై పోలీసు శాఖలో చేరారు. గణపవరం, తణుకులో ప్రొబేషనరీ ఎస్‌ఐగా పని చేసిన ఆయన అనంతరం తాడేపల్లిగూడెం రూరల్ ఎస్‌ఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అక్కడి నుంచి ఆయన ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యి 25 నెలలపాటు సమర్థవంతంగా విధులను నిర్వర్తించారు. ఆయనను ఈనెల 21న ఏలూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో ఆదివారం ఉదయం ఆయా స్టేషన్‌లలో ఎస్‌ఐలుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఐలను పలువురు అభినందించారు. అనంతరం వారు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.

వీఆర్‌ఏలకు కనీస వేతనమివ్వాలి

ఏలూరు రూరల్ : పదో పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.15 వేలు చెల్లించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కైకాల గోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ వర్మ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో ఆదివారం గ్రామ రెవెన్యూ సహాయకుల ఎన్నికలు, సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి దండు నరసింహరాజు, కోశాధికారి ప్రమోద్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గోపాలరావు మాట్లాడుతూ రిక్రూట్‌మెంట్ ద్వారా వచ్చిన వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలన్నారు. నైట్ వాచ్‌మెన్, అటెండర్, వీఆర్‌ఏల పదోన్నతుల్లో వాటాను 30శాతం నుంచి 70శాతానికి పెంచాలన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సర్వీస్ రూల్స్ క్రమబద్ధీకరణ కోసం మంత్రి వర్గ ఉప సంఘం నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు తీర్మానాలను ఆమోదించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మలపూడి సుధాకర చౌదరి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఏలూరు టూటౌన్ : శనివారపుపేట 33/11కెవి ఉప కేంద్రం పరిధిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న సందర్భంగా అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు జరుపుతున్న కారణంగా సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాతవాహననగర్, శ్రీరామ్‌నగర్, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని డివిజినల్ ఇంజనీర్ కె.నాగేశ్వరరావు కోరారు.

పేకాట ఆడుతున్న
ఐదుగురు అరెస్టు

ఏలూరు క్రైం : ఏలూరు వన్‌టౌన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వన్‌టౌన్‌లోని రామా లాడ్జిలో పేకాట ఆడుతున్నట్టు ఆదివారం రాత్రి సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఏలూరు పడమర వీధికి చెందిన సీహెచ్.దుర్గాప్రసాద్, ఆముదాల అప్పలస్వామి కాలనీకి చెందిన గురుగుపల్లి రాజు, దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన దాసరి గణేష్, వేముల ఏసులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.30,500 నగదు, రెండు మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

వృద్ధులకు వస్త్రాల పంపిణీ

ఏలూరు టూటౌన్ : ఆదివారం సిటీ క్రిస్టియన్ యూత్ కన్వీనర్ ఎం.స్టీఫెన్ అధ్యక్షతన గన్‌బజార్‌లో జయరావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ పొలిమేర హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిషప్ జన్మదిన వేడుకలు పేద ప్రజల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముందుగా కేక్‌ను కట్ చేసి జయరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రతీ ఒక్కరు చేయూతనివ్వాలన్నారు. పేద ప్రజలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిజ్జువరపు ప్రసాద్, పి.వరుణ్, పి.వి.రమణ, ఎం.మస్తాన్‌రావు, కె.యోహాను, డి.రాజాలాల్, యు.నాగేశ్వరరావు, డి.వెంకటలక్ష్మి, ఎం.పాప, కె.కనక, వై.మరియమ్మ, సి.హెచ్.మహాలక్ష్మి, సి.హెచ్.వెంకీ పాల్గొన్నారు.



వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న హరికృష్ణ



విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతున్న సీఐ మూర్తి, చిత్రంలో అరెస్టు అయిన నిందితులు

అంతర్ జిల్లాల
దొంగల ముఠా అరెస్టు

అలంపురం వద్ద నలుగురు అరెస్టు

రూ.2.50 లక్షల విలువైన బంగారం, రెండు బైక్‌లు స్వాధీనం

పెంటపాడు : అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.2.50 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్టు టౌన్ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తి తెలిపారు. పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

తూర్పుగోదావరి జిల్లా కరప మండలం నడకుదురులో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న తమరన అశోక్‌కుమార్ కాకినాడ వన్‌టౌన్, టూటౌన్, కరప పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీట్ ఉంది. దోపిడీలు, చైన్ స్నాచింగ్ నేరాలపై రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్షను అనుభవించాడు. ఆ సమయంలో అతనికి ఆకివీడుకు చెందిన తాపీపని చేసే నెల్లూరి కిషోర్ లక్కవరం, కొయ్యలగూడెం, తడికలపూడి, గోపాలపురం, బుట్టాయిగూడెం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి శిక్షఅనుభవించేందుకు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రావడంతో పరిచయం ఏర్పడింది. జైలు నుంచి విడుదలైన అనంతరం వీరిద్దరూ ఆకివీడులో ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్న పొనమండి విజయ్‌బాబు, కూలీ పనులకు వెళ్లే నమ్మి కేశవ వరప్రసాద్‌లతో కలసి ముఠాగా ఏర్పడి దొంగతనాలు ప్రారంభించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 27వ తేదీన తాడేపల్లిగూడెం సుబ్బారావు పేటకు చెందిన పసల విజయలక్ష్మి మెడలోని నాలుగుకాసుల సూత్రాల తాడును కాజేశారు. పెంటపాడు మండలం పడమరవిప్పరు నుంచి ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు దంపతులు కె.పెంటపాడు మీదుగా తాడేపల్లిగూడెంకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా అతని భార్య మెడలోని రెండున్నర కాసుల నల్లపూసల తాడును లాక్కుని బైక్‌పై ఉడాయించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు గూడెం, పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయి. నరసాపురం రూరల్ పరిధిలోని మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో కూడా వీరిపై చైన్ స్నాచింగ్ కేసు ఉంది.

ఆదివారం అలంపురం వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు మోటార్ సైకిళ్లపై వెళ్తున్న వీరి వద్ద దొంగిలించిన బంగారం బయటపడింది. వారిని అదుపులోకి తీసుకుని రూ.2.50 లక్షల విలువైన నాలుగు కాసుల విలువగల బంగారు సూత్రాల తాడు, మూడున్నర కాసుల నానుతాడు, ఒక సూత్రం, రెండున్నర కాసుల నల్లపూసల తాడును స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. మోటార్ సైకిళ్లను సీజ్ చేసినట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో పెంటపాడు ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



అత్తకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న కోడలు రత్తమ్మ

కోడలు..కొడుకై రుణం తీర్చుకుంది..

జీలుగుమిల్లిలో అత్తకు తలకొరివి పెట్టిన కోడలు

జీలుగుమిల్లి : అత్తింటికి కోడలుగా అడుగు పెట్టిన ఆమె కొడుకుగా మారి చనిపోయిన అత్తకు తలకొరివి పెట్టి అత్త రుణం తీర్చుకుంది. జీలుగుమిల్లికి చెందిన అనపాల భద్రమ్మ (70) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. గతంలోనే ఆమె భర్త, కుమారుడు, మనవడు కూడా వేర్వేరు కారణాలతో మృతి చెందారు. ఈ క్రమంలో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది. దీంతో కోడలు రత్తమ్మ అన్నీ తానై ఆదివారం అత్తకు అంత్యక్రియలు నిర్వహించింది. మృతురాలు భద్రమ్మ గతంలో జీలుగుమిల్లి ప్రధాన సెంటరులో మొక్కజొన్న పొత్తుల్ని అమ్మి వచ్చిన సొమ్ముతో జీవనం సాగించేది. అనంతరం తన వృత్తిని కోడలికి అప్పగించింది. చివరకు ఇదే వృత్తి వారిద్దరికీ జీవనాధారం అయింది. ఈ క్రమంలోనే అత్త చనిపోవడంతో కోడలు రత్తమ్మ అంత్యక్రియలు నిర్వహించి అత్త రుణం తీర్చుకుంది.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ఏలూరుక్రైం : ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని భీమడోలు-పూళ్ళ మార్గమధ్యలో గొలుసుల గేటు వద్ద గుర్తు తెలియని ఒక వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు 40-45 ఏళ్ళ వయస్సు గల ఆ వ్యక్తి నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్.వి.జాన్సన్ సిబ్బందితో ఆదివారం సాయంత్రం సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జాన్సన్, సెల్ నెంబర్ 9441963889నకు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.



పోలవరం కాల్వలో గాలిస్తున్న ఫైర్‌సిబ్బంది

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

పోలవరం కాల్వ వద్ద మోటార్ సైకిల్

కాల్వలో గాలింపు చర్యలు

దెందులూరు : కుమారుడు కన్పించడం లేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. మేదినరావుపాలెం గ్రామానికి చెందిన కలిదిండి సుబ్బారావు అనే వ్యక్తి తన కుమారుడు సాయికుమార్ (23) శనివారం అర్ధరాత్రి నుంచి కనిపించడం లేదని మోటార్ సైకిల్ మాత్రం పోలవరం కాల్వ సమీపంలో ఉందని దెందులూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది ఆదివారం కాల్వలో గాలింపు చర్యలు చేపట్టారు. కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కిషోర్‌బాబు తెలిపారు.

మరో 37 మందికి చెక్కులు



దళితులకు పరిహారం చెక్కులను అందిస్తున్న తహసీల్దార్ గంజి రత్నమణి

గరగపర్రు దళితులకు రూ.లక్ష చొప్పున పరిహారం అందజేత

పాలకోడేరు : గరగపర్రులో సామాజిక బహిష్కరణకు గురైన దళితులకు అధికారులు రెండవ విడతగా 37 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున పరిహారాన్ని ఆదివారం సాయంత్రం పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయంలో అందించారు.

గరగపర్రులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే విషయమై తలెత్తిన వివాదం సామాజిక బహిష్కరణకు దారి తీసిన ఘటన విదితమే. అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, మంత్రులు గ్రామంలో పర్యటించి సామాజిక బహిష్కరణ జరిగిన మాట వాస్తవమేనని నిర్ధారించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగానే గత నెలలో కలెక్టర్ చేతుల మీదుగా 170 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున పరిహారం అందించారు. అదే విధంగా దళితులను బహిష్కరించిన వారిపై కేసు పెట్టిన 53 మందికి కూడా చెక్కులు అందించారు. ఈ క్రమంలో గ్రామంలో రేషన్‌కార్డులు కలిగి ఉన్న మరో 37 మందికి కూడా ఆదివారం సాయంత్రం తహసీల్దార్ గంజి రత్నమణి చెక్కులు అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో దళితులకు సంబంధించిన రేషన్ కార్డులు కలిగి ఉన్న 260మందికి పరిహారం చెక్కులు అందించామని తెలిపారు. అయితే దళితులు మాత్రం ఇంకా మరో 33 మంది ఆన్‌లైన్‌లో రేషన్‌కార్డు కోసం ఇప్పటికే పొందుపరిచి ఉన్నారని, వారికి కూడా పరిహారం అందించాలని కోరుతున్నారు. అధికారులు అన్నట్టుగానే గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, అంబేద్కర్ విగ్రహం ప్రస్తుతం ఎక్కడ ఉందో అక్కడే ప్రభుత్వ లాంఛనాలతో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇవన్నీ పరిష్కారమయ్యే వరకు తాము ఉద్యమిస్తూనే ఉంటామని దళితులు తెలిపారు.

క్రికెట్ బుకీ అరెస్టు

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెంలో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న బుకీని పట్టణ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సాలిపేట జీకే జ్యూయలరీ సందులోని ఓ ఇంటిలో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో వానపల్లి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, టీవీ, లాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ సీఐ సీహెచ్ఆర్ఎల్ఎంఎస్ మూర్తి తెలిపారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ఉపాధ్యక్షుడు, గ్లోబల్ హెడ్ రాజన్న

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు ఉన్న రంగాన్ని ఎంచుకోవాలని టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ఉపాధ్యక్షుడు, గ్లోబల్ హెడ్ వి.రాజన్న అన్నారు. ఆదివారం పెదతాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్మించిన 32 గదుల క్లాస్‌రూం కాంప్లెక్స్‌ను, సెమినార్ హాలును ఆయన ప్రారంభించారు. ఈ భవనాన్ని ఏపీ నిట్ కోసం కేటాయించారు. అనంతరం రాజన్న విద్యార్థులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి విద్యార్థులు భవిష్యత్ లో ఏ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయో వాటికి సంబంధించిన కోర్సులను ఎంచుకోవాలని సూచించారు. కేవలం ఐటీ రంగంలోనే ఉద్యోగాలు కావాలనుకుంటే సాధ్యం కాదని తెలుసుకోవాలన్నారు. భవిష్యత్తులో మొబిలిటీ, డేటా సైన్సెస్, సోషల్ మీడియా క్లౌడ్‌అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీలో అవకాశాలు మెరుగా ఉంటాయన్నారు. సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ అందరికంటే ముందుంటే భవిష్యత్‌కు ఢోకా లేదన్నారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ పాబోలు వెంకటేశ్వరరావు, అప్పారావు, నిట్ వరంగల్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, కాలేజీ బాడీ గవర్నింగ్ సభ్యుడు డాక్టర్ టి.రమేష్, కాలేజీ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీహరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు తదితరులు పాల్గొన్నారు.



అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ఉపాధ్యక్షుడు, గ్లోబల్ హెడ్ రాజన్న

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	32	25
భీమవరం	32	25
తణుకు	32	25
తాడేపల్లిగూడెం	31	25
నరసాపురం	32	26
పాలకొల్లు	32	25
నిడదవోలు	32	25
కొవ్వూరు	32	25
జంగారెడ్డిగూడెం	31	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	10
రాణి చిన్నయమ్మారావు సదనం	22
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	3
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	1
ధర్మ అప్పరాయ సదనం	99
కాటేజీలు	14

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కంటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,680
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,310
వెండి (కేజీ)	: 39,929

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

గిట్టుబాటు ధర కోసం ఐక్యంగా పోరాడాలి

ఆయిల్ పామ్ ఫారమ్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరరాఘవరావు

టి.నర్సాపురం: ఆయిల్ పామ్ రైతులు ఐక్యంగా పోరాడితేనే గిట్టుబాటు ధర సాధ్యమవుతుందని ఆయిల్ పామ్ ఫారమ్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బా వీరరాఘవరావు అన్నారు. టి.నర్సాపురం శివాలయం వద్ద నవభారత్ కంపెనీ జంగారెడ్డిగూడెం జోన్ ఆయిల్ పామ్ ఫారమ్స్ వేల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జోన్ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీరరాఘవరావు మాట్లాడుతూ దేశంలోనే ఆయిల్ పామ్ పంటలో లక్ష 45 వేల హెక్టార్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, ఒక పశ్చిమ గోదావరి జిల్లాలోనే 65 వేల ఎకరాలు పామాయిల్ సాగు చేస్తున్నారన్నారు. దేశంలోనే ఆయిల్ పామ్ పండించిన పంటలో అగ్రభాగం 70% ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతుందన్నారు. రైతులు ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడి సాధించి వంటనూనె కొరతను అధిగమించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి వ్యయం టన్నుకు రూ.1000 అవుతుండగా జూలై నెలలో టన్నుకు ప్రభుత్వం రూ.6782 ధర నిర్ణయించిందన్నారు. దిగుమతి సుంకాన్ని 35% పెంచాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాన్ని ప్రతీ 2 సంవత్సరాల కొక్కసారి వెచ్చించాలన్నారు. క్రూడ్ ఆయిల్ ధర నిర్ణయించడంలో పారదర్శకత పాటించాలన్నారు. కోఆపరేటివ్ సెక్టార్ ద్వారా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి రైతులకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, రైతు ప్రతినిధులు వి. రంగారావు, ఎ.రామకృష్ణ, బి.కృష్ణమూర్తి, బి.రామారావు, నల్లూరి శ్రీరామమూర్తి, బొంతు సత్యనారాయణ, పెద్దిన ప్రసాద్, పెద్దిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరరాఘవరావు

రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ఏలూరు అర్బన్ : ఉపాధ్యాయుల ప్రతిభను, విద్యాసేవానిరతిని గుర్తించి వారిని ఘనంగా సత్కరించడం ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన సర్వేజనా సుఖినోభవంతు అనే సామాజిక సాంస్కృతిక సేవాసంస్థ జిల్లాలోని టీచర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని న్యూఢిల్లీలో సెప్టెంబరు 25న రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల అందజేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు ఉపాధ్యాయులు దరఖాస్తులు పంపుకోవచ్చునన్నారు. విద్యాబోధనతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, ఆర్ట్స్, యోగా టీచర్లు వారి విద్యార్హతలు, బోధన, శిక్షణ అనుభవాల పూర్తి వివరాలుగల సర్టిఫికెట్లు, ఫొటోలు, పత్రికా క్లిప్పింగుల ఫొటోస్టాట్ కాపీలతోపాటు నాలుగు పాస్‌పోర్టుసైజు ఫొటోలను దరఖాస్తుకు జతచేసి సెప్టెంబరు 3వ తేదీలోగా తమ కార్యాలయానికి పంపాలని కోరారు. దరఖాస్తులను సర్వేజనా సుఖినోభవంతు, డోర్ నెంబరు 1-20-103, 1వ అంతస్తు, గోకుల్‌నగర్, వెంకటాపురం, తిరుమలగిరి పోస్టు, సికింద్రాబాద్-15 చిరునామాకు పంపాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నెంబరు 9652347207లో సంప్రదించాలని కోరారు.

నేడు డయల్ యువర్ కలెక్టర్

ఏలూరు రూరల్: జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 28వ తేదీ ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిఆర్‌ఓ కట్టా హైమావతి తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ నేరుగా ప్రజలతో మాట్లాడి వాటిని అక్కడికక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యకు పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను 9866263344 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

నేడు రఘువీరా రాక

చాగల్లు: పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి సోమవారం చాగల్లు విచ్చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లా బేగ్ తెలిపారు. జైపూర్ షుగర్ కంపెనీ సంక్షోభంలో ఉన్న తరుణంలో ఫ్యాక్టరీ పరిధిలోని కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫ్యాక్టరీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న తరుణంలో కార్మికులకు సంఘీభావం ప్రకటించి చర్చిస్తారని తెలిపారు.

30, 31 తేదీల్లో మునిసిపల్ వర్కర్ల సదస్సు

ఏలూరుఫైర్‌స్టేషన్: ఏపీ మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఈనెల 30, 31 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్టు సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకట్రావు, వి.సోమయ్యలు తెలిపారు. 30వ తేదీ ఉదయం జగదాంబ జంక్షన్‌లో సీఐటీయూ కార్యాలయానికి చేరుకోవాలన్నారు. సమావేశంలో జీవో 279 రద్దుకై సెప్టెంబర్‌లో నిర్వహించబోయే రాష్ట్ర వ్యాప్త సమ్మెపై చర్చ జరుగుతుందన్నారు. అన్ని మునిసిపాలిటీల్లోని కాంట్రాక్టు వర్కర్లు హాజరుకావాలన్నారు.



జిల్లా టీమ్‌కు ఎంపికైన జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ క్రీడాకారులు

జిల్లా హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

2 నుంచి కృష్ణా జిల్లాలో అంతర్ జిల్లా పోటీలు

ఏలూరుఫైర్‌స్టేషన్ : సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జిల్లా టీమ్‌ను ఎంపిక చేసినట్టు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కె.కొండలరావు తెలిపారు. 13 మందితో కూడిన జాబితాను ఆదివారం ప్రకటించారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో కృష్ణా జిల్లా జి.కొండూరు మండలంలో జరిగే అంతర్ జిల్లా పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్ పాఠశాల నుంచి డి.విక్రమ్, కె.ధనుష్, వి.జె.విక్రమ్, టి.కార్తీక్, ఏలూరు పోలీసు హైస్కూలు నుంచి డి.ప్రశాంత్, ఎన్.వంశీ, సిద్దాపురం హైస్కూలు నుంచి ఇ.దుర్గామహేష్, ఎం.బాలస్వామి, ఆకివీడు జడ్పీ హెచ్ఎస్ నుంచి జి.జయరాజు, బి.శివనాగవర్మ, బుట్టాయిగూడెం జడ్పీ హెచ్ఎస్ నుంచి ఎ.డి.సాయిప్రకాష్, భీమవరం జడ్పీ హైస్కూలు నుంచి ఎం.ఆంజనేయులు, కామవరపుకోట హైస్కూలు నుంచి జి.పవన్‌కుమార్, ఎన్.ఉదయ్‌కిరణ్, ధర్మాజీగూడెం హైస్కూలు నుంచి ఎస్.కె.వంశీ, చిట్యాల హైస్కూలు నుంచి వి.అయ్యప్ప ఎంపికయ్యారు. స్టాండ్‌బైగా రాకేష్, ఎ.సుభాని, ఇ.యశ్వంత్‌సాయి, బి.ఎన్.వి.సతీష్‌ను ఎంపిక చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

భీమవరంక్రైం : ఎప్పటి నుంచో భీమవరం ప్రాంతంలో తిరుగుతున్న వ్యక్తి అపస్మారకస్థితిలోకి వెళ్ళడంతో అతనిని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీనికి సంబంధించి భీమవరం వన్‌టౌన్ స్టేషన్ రైటర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కొద్దికాలంగా రెల్లి కాలనీ ప్రాంతంలో ఓ వ్యక్తి(35) తిరుగుతూ ఉన్నాడు. అయితే శనివారం అతను స్పృహ తప్పి పడిపోవడంతో అక్కడున్న స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైటర్ సత్యనారాయణ తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కాకినాడలో టీడీపీదే విజయం

భీమడోలు : కాకినాడ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేకు అప్పగించిన 31, 32 వార్డుల్లో ప్రచారం నిర్వహించగా, ఎమ్మెల్యేతోపాటు మంత్రులు

అటూ..ఇటూ

జవహర్, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పీతల సుజాత, కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎమ్మెల్యేలు వి.అనిత, బడేటి బుజ్జి, తదితరులు వార్డులలో ఇంటింటికి తిరిగి టీడీపీకి ఓట్లు వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.

స్టూడెంట్ వాయిస్



ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన నాయకులు

బి.అశోక్‌కుమార్, విద్యార్థి, చింతలపూడి

ప్రభుత్వంలో ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ నాయకులైనా ప్రజాసంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలి. అవినీతిని ఎండకట్టాలి. కాని నేటి రాజకీయ నాయకులు అధికారం కోసమే పోరాటం చేస్తున్నారు తప్ప ప్రజాసంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరిస్తున్నారు. నాయకులు తమ ఆదిపత్యం కోసం నడిపే రాజకీయాలు ప్రజల మనసులను చీల్చి స్వార్థపూరిత భావాన్ని పెంచుతున్నాయి. దీనిని ప్రజలు గ్రహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయం ఇదే విధంగా ఉంది.

● కామవరపుకోట



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ గురువారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

రేచర్ల, యర్రగుంటపల్లి, అల్లిపల్లి, ఊటసముద్రం, సీతానగరం, చింతంపల్లి, మేడిశెట్టివారిపాలెం, లింగపాలెం, మరంగూడెం, ధర్మాజీగూడెం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు

08823 - 222340,223655,223440

ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	వీఐపీ-2
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

గణేశ్ మహారాజ్‌కీ జై



తీన్‌మార్ డప్పులతో ఊరేగింపులో పాల్గొన్న చిన్నారులు

● వైభవంగా వినాయక నిమజ్జనోత్సవాలు

● ఉత్సాహంగా పాల్గొన్న యువత

కామవరపుకోట : మండలంలో పలు గ్రామాలలో ఆదివారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. తడికలపూడి పంచాయతీలో ఐదు సెంటర్‌లలో నెలకొల్పిన విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి కోనేరులో నిమజ్జనం చేశారు. కామవరపుకోట ముదిరాజుల కాలనీలో చిన్నారుల ఆధ్వర్యంలో వినాయక పూజలు నిర్వహించారు. ఆదివారం తీన్‌మార్ డప్పులతో స్వామివారి ప్రసాదాలు పంపిణీ చేస్తూ చిన్నారులు స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

శివుని అవతారంలో వినాయకుడు

చింతలపూడి : వినాయకుని విగ్రహాలు నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఒక్కొక్కచోట ఒక్కో విధమైన విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. బర్మావారివీధిలో ఏర్పాటు చేసిన చవితి శిబిరంలో శివుని రూపంలో ఉన్న విఘ్నేశ్వరుడు నందీశ్వరుడిని ఆసరాగా పక్కన శివలింగంతో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇటువంటి తరహా విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక రత్నవిలేజ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఏడు అడుగుల వినాయకుని శిబిరంలో



శివుని అవతారంలో ఉన్న విఘ్నేశ్వరుడు

మూడో రోజైన ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. 20 జంటలు వ్రతాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాన్ని, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శంకర్‌బాబు, రాజేష్, సీతారామరాజు, ఈశ్వర్‌కుమార్ తెలిపారు. ఎనిమిదిరోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఆదివారం రాత్రి పిల్లలతో గేమ్‌షో నిర్వహించారు.

కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే గుణం ఉండాలి

చింతలపూడి : జనసేన పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ 46వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వారోత్సవాలు ప్రారంభించారు. వెలమపేటలో ఉన్న అనాథాశ్రమంలో 30 మంది పిల్లలకు పండ్లు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకుడు టి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ కష్టాన్ని చూసి సాయం చేసే మనస్తత్వం, ఏ అన్యాయం జరిగినా, నష్టం జరిగినా నేనున్నానంటూ న్యాయ పోరాటం చేస్తున్న ఏకైక రాజకీయ నాయకుడు పవన్‌కల్యాణ్ అని అన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్య, చేనేత కార్మికుల పక్షాన పోరాటం, అగ్రిగోల్డ్ బాధితులు, ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మండలంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాగం రాము, గోపి, శ్రీను, రాధాకృష్ణ, సుభాష్, కొప్పుల నాని, తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న పవన్ అభిమానులు



సమావేశంలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

గ్రామీణ సమస్యలపై బీఎస్పీ పోరాటం

కామవరపుకోట : ప్రజాసమస్యలపై బహుజన సమాజ్‌పార్టీ (బీఎస్పీ) పోరాటాలు చేస్తోందని రాష్ట్ర నాయకుడు బెజ్జం కిరణ్‌కుమార్ తెలిపారు. కామవరపుకోటలో ఆదివారం ఆడమిల్లి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బీఎస్పీని బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కలపాల రాజకుమార్, ఉభయగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ సముద్రాల సుందరరావు, ఎ.నాగరాజు, బి.వెంకట్, ఆనందరాజు,

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కామవరపుకోట : కామవరపుకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. పెదతాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్ పాఠశాలలో ఈ నెల 26వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ హ్యాండ్‌బాల్ సెక్షన్ పోటీలలో కామవరపుకోట హైస్కూల్ పదో తరగతి విద్యార్థి ఎస్.ఉదయ్‌కుమార్, తొమ్మిదో తరగతి విద్యార్థి జి.పవన్ ఎంపికయ్యారని తెలిపారు. సెప్టెంబరు 2, 3 తేదీలలో కృష్ణాజిల్లా జి.కొండూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. శిక్షణ ఇచ్చిన పీఈటీ ఎ.రామకృష్ణ, పీడీ ఎం.సుబ్బారావులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీఈటీలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత వైద్యశిబిరం

కామవరపుకోట : కామవరపుకోట మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తూర్పుయడవల్లిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విజయవాడ కామినేని ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎ.విశ్వనాథ్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 120 మంది రోగులకు ఉచితంగా ఏకో, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.

ముద్రగడకు మద్దతుగా కిర్లంపూడికి తరలివెళ్లిన నాయకులు

చింతలపూడి : కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ ముద్రగడ పాదయాత్రకు మద్ద తుగా చింతలపూడి మండలం నుంచి ఆదివారం కాపు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ముద్రగడ పాదయాత్రతో ప్రజలను కలుసుకోలేకపోయినా తాము ముద్రగడను కలిసేందుకు వెళుతున్నామని, నియోజకవర్గ కాపు సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరావు తెలిపారు.



కిర్లంపూడికి బయలుదేరిన కాపు నాయకులు

ఉపాధి రుణాల దరఖాస్తుదారులు ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలి

దెందులూరు : దెందులూరు మండలంలోని 17 పంచాయతీల్లో బీసీ కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత సహకార సంఘాల పరిధిలో ఉదయం 10 గంటలకల్లా ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలని ఎంపీపీ సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి అన్నారు. వారంతా తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరై బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రలు వేయాల్సి ఉంటుందని, ఎవరైనా ఇంటర్వ్యూకు హాజరుకాకపోతే వారు అర్హులైనప్పటికీ వారి దరఖాస్తులు పరిశీలించడం జరగదని వారు తెలిపారు.



చల్లచింతలపూడిలో గణేశ్ నిమజ్జనం ఊరేగింపు





విద్యుత్ దీపాల వెలుగులతో గణేశుడు...పెదవేగిలో ఉత్సవాలు



పెదపాడులో గణపతిని తరలిస్తున్న భక్తులు

ఘనంగా గణేశ్ నిమజ్జనాలు...

దెందులూరు : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి మూడోరోజు సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లచింతలపూడిలోని యాదవుల పేటలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నాగనబోయిన సత్యనారాయణ, సర్పంచ్ మోహనరావు ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కొత్తకమ్మవారిగూడెంలో, రామారావుగూడెం, దెందులూరు, కొవ్వలి, పోతునూరుతోపాటు పలు గ్రామాల్లో వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా దెందులూరు పోలీసులు ముందుగా కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు ఊరేగింపులను పర్యవేక్షించారు.

ఘనంగా సాగుతున్న ఉత్సవాలు

పెదపాడు : జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఆదివారం పెదపాడు మండలంలో ఘనంగా జరిగాయి. పెదపాడు, గుడిపాడు, వడ్డిగూడెం, సత్యవోలు తదితర ప్రాంతాలతో పాటుగా పలుచోట్ల నిమజ్జనాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తీన్‌మార్ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. దారి పొడవునా గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు, యువత, చిన్నారులతో వాతావరణం సందడిగా మారిపోయింది. తోటగూడెం సమీపంలోని కృష్ణా కాలువలో గణేష్ నిమజ్జనాలు జరిగాయి.

ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాల అలంకరణ

పెదవేగి : వేగివాడ ఆంజనేయస్వామివారి గుడిదగ్గర ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసిన దేవతల చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. విద్యుద్దీపాలపై ఏర్పాటు చేసిన వినాయకుడు, ఆంజనేయస్వామి, దుర్గామాత, సాయినాథుడు, వెంకటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి, శివపార్వతులు ఇలా పలు దేవతాచిత్రాలు చూరులకు కనువిందు చేస్తున్నాయి. ఈ చిత్రాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిలో ఉన్న ఈ విద్యుద్దీపాలంకరణ కాంతులు వాహనదారులను సైతం దృష్టి మళ్ళిస్తున్నాయి.

స్టూడెంట్ వాయిస్



ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

నాగనబోయిన రాజసంపత్
బీటెక్ విద్యార్థి, చల్లచింతలపూడి

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు సైతం వేలు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. అసలు విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఉంది. అటు ప్రభుత్వ ఉద్యోగులు, ఇటు ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వపాఠశాలల్లోనే చదివించి ఆదర్శంగా నిలవాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు పూర్తిస్థాయిలో బలోపేతం అవుతాయి. ప్రభుత్వపాఠశాలల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, దుస్తులు, సైకిళ్ళు సైతం ఉచితంగా అందిస్తున్నారు.

● దెందులూరు

హలో.. హలో..

తహసీల్దారు పెదపాడు	
జీజేఎస్‌కుమార్	9491041444
ఎంపీడీవో	
ఎస్. ఆశీర్వాదం	9493742447
మండల వ్యవసాయాధికారి	
గద్దే రమేష్	8886612953
ఏపీఎం (డ్వాక్రా)	
వేణుగోపాల్	949778259
ఎ.ఎస్.ఓ.	
ఈ.ఓ. పెదపాడు	
ఇలియాస్ బేగ్	9440477549
మండల విద్యాశాఖాధికారి	
దేవినేని వెంకటరమణ	9949510531
సబ్ ఇన్‌స్పెక్టర్ పెదపాడు	
కె. రామకృష్ణ	9440796637

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539

పెదపాడు : 9491555163

పెదవేగి : 9440614633



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం అధ్యక్షుడు ఎం.కిష్టప్ప తదితరులు

కురుమలను ఆదుకోవాలి

కొత్తూరు (పెదపాడు) : ఉమ్మడి రాష్ట్రంలో 90 లక్షలు జనాభా ఉన్న కురుమ కులస్తులు, ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంలో 50 లక్షల మంది వరకు ఉన్నారని, కురుమలను ఆర్థికంగా, సామాజికపరంగా, రాజకీయపరంగా అన్నివిధాలుగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం అధ్యక్షుడు ఎం.కిష్టప్ప తెలిపారు. పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ముదుగూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.క్రిష్టప్ప మాట్లాడుతూ అత్యధికంగా రాయలసీమ ప్రాంతంలో కురుమ కులస్తులు అత్యధికంగా ఉన్నారని, ఏపీ కురుమ సంఘాన్ని బలోపేతానికి చేయడానికి కురుమ కులస్తులున్న గ్రామాల్లో పర్యటించి చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు.



కొవ్వలిలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న విహాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొయ్యగర్ల శ్యాంబాబు

విహాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ

దెందులూరు : గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మౌలిక వసతుల కల్పనకు విహాన్ స్వచ్ఛంద సంస్థ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతుందని విహాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొయ్యగర్ల శ్యాంబాబు అన్నారు. ఆదివారం కొవ్వలిలో విహాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు, దుప్పట్లను సభ్యులు నేటూరి గోపాలకృష్ణ, గ్రామస్తుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని, ప్రార్థించే పెదవులకన్నా సేవ చేసే చేతులే మిన్న అనే సిద్ధాంతంతో సంస్థ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పెదవేగి : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తుల తాకిడి పెరిగింది. విశేష సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం, లలితసహస్రనామ దేవిఖడ్గమాలార్చన పూజలు చేశారు. పూజా టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ. 11,010, ఫొటో విక్రయాల ద్వారా రూ. 954, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 14,730 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణకుమార్ తెలిపారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికిగాను భక్తులు రూ. 55,330 విరాళాలుగా అందించారు. ఏలూరుకు చెందిన సంపంగి ధనుంజయ్ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని 25 వేల రూపాయలు విరాళం అందించారు.

బీసీలకు జనాభా దామాషాలో ఉపాధి రుణాలేవీ..?

దెందులూరు : ప్రభుత్వం జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వడంలో బీసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, బీసీ సంఘాలు దెందులూరులో రహస్య సమావేశం నిర్వహించినట్లు సమాచారం. దీనికి ప్రధాన కారణం... గౌడ, యాదవ, పలు బీసీ సంఘాలు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నాయి. దీనికితోడు జనాభాలో 50 శాతం మంది బీసీలు ఉన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 92 వేల మంది బీసీలు ఉండగా, ఎస్సీలు 53 వేల మంది, కాపులు 15,500 మంది, అన్ని సామాజిక వర్గాలు కలిపి 41 వేల మంది ఉన్నారు. ఇక దెందులూరు మండలానికి వచ్చేసరికి బీసీలు 1602 మంది బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన యూనిట్లు 109, నూటికి 8 శాతం ఉన్న కాపులు 671 మంది దరఖాస్తు చేసుకోగా వారికి 150 యూనిట్లు, ఎస్సీ, ఎస్టీలు 23 శాతం ఉండగా, 917 మంది దరఖాస్తు చేసుకోగా వారికి 216 యూనిట్లు మంజూరు అయ్యాయి. ఈ నేపథ్యంలో బీసీ సంఘ నాయకులు తాము వేరే ఏ కులానికిగాని వ్యతిరేకం కాదని, కాని మొదటి నుంచి తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకుని ఉన్న బీసీలు నూటికి 50 శాతం ఉన్నప్పటికీ వారికి కేవలం 109 యూనిట్లు మాత్రమే ఇవ్వడం వెనుక అంతర్యమేమిటని, ప్రభుత్వం వెంటనే బీసీలకు ఎక్కువ యూనిట్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. దీంతోపాటుగా రహస్య సమావేశమైన పలు బీసీ సంఘ నాయకులు ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి బీసీలకు ఎక్కువ యూనిట్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలంటూ చర్చించినట్లు తెలుస్తోంది.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

దెందులూరు : ఎవరైనా గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దెందులూరు ఎస్‌ఐ నరహరశెట్టి రామకిషోర్‌బాబు హెచ్చరించారు. అనుమతి లేనిదే ఎటువంటి షాపులు నిర్వహించినా వారిపై కేసులు నమోదుచేసి, జైలుకు పంపిస్తామని, దీంతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కొంతమంది మద్యం, పేకాట ఆడుతున్నారని సమాచారం వస్తోందని, ఇలాంటివాటిపై బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



కొత్తూరులో బీరయ్య దేవుని ఊరేగింపులో భక్తులు

ఘనంగా బీరయ్య దేవుడి పండుగ

కొత్తూరు (పెదపాడు) : పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో బీరయ్య దేవుడి పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. కురుమ కుల దైవమైన బీరయ్య దేవుడి పండుగను కురుమ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామంలోని బీరయ్య దేవాలయాన్ని వివిధ రకాల విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై బీరయ్య దేవుడి విగ్రహాలను ఉంచి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. దారి పొడవునా మహిళలు బీరయ్య దేవుడికి నిండుబిందెలతో పసుపు-కుంకుమ నీళ్లను పోసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదుగూరి సూర్యనారాయణ, కడిమి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజులే గడువు

(1వ పేజీ తరువాయి..)

తీసుకుంటున్నారు. ఆ దిశగా రెండో జాబితాకు సంబంధించి సర్వేను ప్రారంభించారు. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘాల్లో టౌన్‌షిప్‌లను నిర్మిస్తున్నారు. ఆగస్టు 31వ తేదీలోగా ఎంపికైన లబ్ధిదారులు డీడీలు చెల్లించాల్సి ఉంటుంది. మూడు పట్టణాలో 22,035 ఇళ్లను కేటాయించారు. ఇప్పటివరకు 14,247 మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించారు. భీమవరంలో కేటాయించిన 9,500 ఇళ్లకుగాను ఇప్పటి వరకు 5,600 మంది, పాలకొల్లులో 7,159 ఇళ్లకుగాను 5,507 మంది, తాడేపల్లిగూడెంలో 5,376 ఇళ్లకుగాను 3140 మంది లబ్ధిదారులు డీడీలు సమర్పించారు. మరో నాలుగు రోజుల్లో కొద్దోగొప్పో లబ్ధిదారులు ముందుకు వస్తారని ఆశిస్తున్నారు. ఏపీటిడ్కో టౌన్‌షిప్ ప్రాజెక్టులు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని భావిస్తోంది. మొత్తం లబ్ధిదారులు డీడీలు సమర్పిస్తేనే ప్రాజెక్టు ముందుకు సాగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే తాడేపల్లిగూడెం నుంచి కాంక్రీట్ మెటీరియల్‌ను పంపిణీ చేసేందుకు కాంట్రాక్ట్ దక్కించుకున్న ఎల్‌అండ్‌టీ కంపెనీ చర్యలు తీసుకుంది. అందుకు సంబంధించి నిర్మాణాలను తాడేపల్లిగూడెంలో చేపడుతోంది. ఇళ్ళ నిర్మాణంలో తీసుకున్న బ్యాంకు రుణాలు చెల్లించేందుకు కష్టతరమవుతుందన్న ఉద్దేశంతో ఎంపికైన లబ్ధిదారుల్లో కొందరు ముందు వెనుక ఆలోచిస్తున్నారు. లబ్ధిదారులపై భారంపడుతుందన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం నిర్మాణవ్యయాన్ని తగ్గించింది. ఏ కేటగిరిలో 75 వేలు, బి కేటగిరిలో రూ.లక్ష, సి కేటగిరిలో దాదాపు రూ.1.45 లక్షలు మేర నిర్మాణ వ్యయాన్ని తగ్గించారు. దీంతో లబ్ధిదారుల్లో కొంత మేర సానుకూలత ఏర్పడింది. ఫలితంగా డీడీలు చెల్లించేందుకు కాస్త ముందుకు వచ్చారు. దీంతో సుమారు 65 శాతం మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించారు. మిగిలిన వారు మరో నాలుగు రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది.

రెండో జాబితా సిద్ధం..

తొలివిడతలో ఎంపికైన లబ్ధిదారుల నుంచి స్పందన లేకపోతే ప్రాజెక్టు పూర్తిచేసేందుకు మునిసిపాలిటీలు రంగంలోకి దిగాయి. పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం పట్టణాల్లో కేటాయించిన ఇళ్లను పూర్తిచేసే దిశగా రెండో జాబితాను సిద్ధం చేస్తున్నాయి. తొలిజాబితాలో ఎంపికైన లబ్ధిదారులు డీడీలు సమర్పించకపోతే ఆ స్థానంలో రెండో జాబితాలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఆ దిశగా పట్టణాల వారీగా సర్వేలు నిర్వహిస్తున్నారు. భీమవరంలో ఇప్పటికే నాలుగు వేల మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. పాలకొల్లు, తాడేపల్లిగూడెంలో చెరో రెండు వేల మంది లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపిక చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. తొలి విడత ఎంపికైన లబ్ధిదారుల నుంచి స్పందన లేకపోతే రెండో జాబితా వారికి అవకాశం కల్పిస్తారు.

నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగి

నరసాపురం : నరసాపురం-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు మరో స్లీపర్ బోగి పెంచారు. ఇప్పటి వరకు 23 కోచ్‌లతో ఉన్న ఈ రైలు మూడు రోజులుగా 24 బోగీలతో నడుస్తోంది. ఇందులో ఐదు జనరల్ బోగీలు, 14 సెకండ్ క్లాస్ స్లీపర్, మూడు థర్డ్ ఏసీ, ఏసీ ఫస్ట్ క్లాస్ ఒకటి, ఏసీ సెకండ్ క్లాస్ బోగి మరొకటి చొప్పున ఉన్నాయి. నరసాపురం రైల్వే స్టేషన్‌లో గతంలో 23 బోగీలు నిలుపుదల చేసేందుకు మాత్రమే ఫ్లాట్ ఫాం ఉండేది. ఈ ఏడాది స్టేషన్‌ను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం ట్రాక్‌ను పెంపునకు అనుమతి ఇచ్చారు. దీంతో స్టేషన్ వెనుకభాగంలో ట్రాక్‌ను సుమారు 25 మీటర్ల మేర పెంచారు. ఇటీవల పనులు పూర్తి కావడంతో అదనపు బోగిని జత చేసి నడుపుతున్నారు. దీనివల్ల ముందుగా రిజర్వేషన్ చేయించుకొని వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణీకులకు రిజర్వేషన్ బెర్తులు ఓకే అవుతున్నాయి. అలాగే నరసాపురం నుంచి నడుస్తున్న నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌కు త్వరలో అదనపు బోగీలు పెంచే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ రైలులో నెలలు ముందుగానే రిజర్వేషన్ టిక్కెట్లు బుక్ అయిపోతుండటంతో ప్రయాణికులకు టిక్కెట్లు దొరకడం గగనంగా మారింది. ప్రస్తుతం ఈ రైలులో ఒక సెకండ్ ఏసీతోపాటు రెండు త్రీ టైర్ ఏసీ, ఐదు జనరల్, 11 స్లీపర్ క్లాస్ బోగీలున్నాయి. చాలాకాలం నుంచి ఈ ట్రయిన్‌కు అదనంగా బోగీలు జత చేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. స్టేషన్‌లో ట్రాక్ దానికీ అనుకూలంగా లేకపోవడంతో బోగీలను పెంచే అవకాశం లేకపోయింది. ప్రస్తుతం ఆ పనులు పూర్తి కావడంతో త్వరలో ఈ ఎక్స్‌ప్రెస్‌కు బోగీలు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గురువును గుర్తిస్తారా ?

(1వ పేజీ తరువాయి..)

సెప్టెంబరు 5న జిల్లాలో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల అందజేత కార్యక్రమాలపై ప్రతికూల ప్రభావం చూపడం ఖాయం.

అసలేం జరిగిందంటే...

శనివారం విద్యాధికారుల సమావేశం జరిగింది. ఉప విద్యాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సర్వశిక్షాభియాన్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. విద్యా సంబంధిత పలు అంశాలపై జిల్లా ఉన్నతాధికారి వారితో సమీక్షించారు. ఈ సమావేశం సందర్భంగా సెప్టెంబరు 5న నిర్వహించాల్సిన గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే అవార్డులపై ఉన్నతాధికారి ఎదుట ప్రస్తావించి, అనుమతి పొందాలని విద్యాధికారులు సిద్ధమయ్యారు. ఊహించని విధంగా ఉన్నతాధికారి నుంచి అసంతృప్తితోపాటు ఒకింత ఆగ్రహావేశాలు వ్యక్తం కావడంతో సమావేశంలో ఉన్న వారంతా అవాక్కయ్యారు. ఏం చేస్తున్నారని టీచర్లకు సన్మానాలు చేయాలని ఉన్నతాధికారి ప్రశ్నించారు. సత్కారాలు జరపడం తనకు ఇష్టం లేదని, తెగేసి చెప్పేశారు. మండల, డివిజన్ స్థాయి విద్యాధికారుల సన్మానాలకు సైతం వ్యతిరేకమని మండిపడ్డారు. అంతగా అవసరమనుకుంటే మండల స్థాయిలో ఆ రోజున టీచర్లకు పురస్కారాలు ఇచ్చుకోవాలని తేల్చి చెప్పారు. ఒకవేళ ఎవరైనా అవార్డు స్వీకరిస్తే.. ఇక్కడ (జిల్లాలో ?) తాను ఉన్నంత వరకు వారిని వదిలిపెట్టనని, ఏదో విధంగా వేధిస్తూనే ఉంటానని ఆ ఉన్నతాధికారి ఘాటుగానే హెచ్చరించినట్టు సమాచారం. దీంతో ఈ సమావేశానికి హాజరైన వారంతా పరిస్థితి అనుకూలంగా లేదని గమనించి, తర్వాత మరో సందర్భంలో నచ్చచెప్పడానికి నిర్ణయించుకుని మెల్లగా అక్కడి నుంచి నిష్క్రమించారు.

ఇప్పుడెలా..

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 5న గురు పూజోత్సవ వేడుకలు నిర్వహించడం, విద్యాపరంగా ఉత్తమ సేవలందించిన టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో గౌరవించడం దశాబ్దాల కాలంగా సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను జిల్లా విద్యా శాఖ, రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యాశాఖ, జాతీయస్థాయిలో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ అందజేస్తాయి. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ పురస్కారాలకు అర్హుల వడబోత ప్రక్రియ పూర్తయ్యి, తుదిఎంపిక దశకు చేరుకుంది. దీనికి భిన్నంగా జిల్లా పురస్కారాలు తాజా పరిస్థితుల నేపథ్యంలో డైలమాలో పడినట్టయ్యింది. వాస్తవానికి సెకండరీగ్రేడ్ టీచర్ల(ఎస్‌జీటీ) అవార్డులు మండలానికి ఒకటి చొప్పున, ప్రతీ సబ్జెక్టుకు ఒకటిచొప్పున డివిజన్‌కు ఐదుగురేసి స్కూల్ అసిస్టెంట్లకు, ఇవికాక ఐటీడీఏ డీవైఈవో, జిల్లా పరిషత్ డీవైఈవోల కోటా కింద.. ఇలా సుమారు 85 మంది టీచర్లకు, మరికొందరు విద్యాధికారులకు ఉత్తమ పురస్కారాలు ఇవ్వాల్సి ఉంది. నిబంధనల ప్రకారం ఈ పురస్కారాలకు క్షేత్రస్థాయిలో అర్హుల జాబితాలు, ప్రతిపాదనలు ఇప్పటికే జిల్లా విద్యా శాఖకు అందాలి. వీటిపై జిల్లాస్థాయి కమిటీ వడబోత, తుది పరిశీలన అనంతరం ఉత్తముల గురించి సిఫార్సులు చేస్తుంది. కమిటీ సిఫార్సులకు అనుగుణంగానే ఉన్నతాధికారులు తుది ఎంపికలు చేస్తారు. ఈ ప్రక్రియలన్నీ ఇప్పటికే ప్రారంభమై, తుది దశకు చేరుకోవాల్సి ఉన్నప్పటికీ తాజా పరిణామాలతో ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అయోమయంలో పడ్డాయి.

ముద్రగడ అరెస్టుకు నిరసనగా
కాపు నాయకుల అర్ధనగ్న నిరసన

ఏలూరు రూరల్ : కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాపు నాయకులు ఆదివారం రాత్రి ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. పోలీసు కేసులకు భయపడం, కాపులపై చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాపునాడు నగర అధ్యక్షుడు జల్లా హరికృష్ణ మాట్లాడుతూ నెల రోజులుగా యాత్ర చేయకుండా ముద్రగడ పద్మనాభంను నిర్బంధించడం దారుణమన్నారు. ఆదివారం పాదయాత్ర నిర్వహిస్తున్న పద్మనాభంను ఏ నిబంధనలపై అరెస్టు చేశారని ఆయన ప్రశ్నించారు. ముద్రగడ వెంట వెళ్తున్న వారిపైనా కేసులు పెట్టడం సరికాదన్నారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేదిలేదని, కాపులకు రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తోట పద్మారావు, తూము సత్యనారాయణ, వినయ్‌కుమార్, బొత్స మధు, కె.శ్రీనివాసరావు, గంటా బుజ్జి, పి.మాధవరావు, బత్తిన రంగారావు, ఉమా మహేశ్వరరావు, బొద్దపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హాస్టళ్లకు పౌష్టికాహారం

(1వ పేజీ తరువాయి..)

చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ విధానం అమలుకు ఈ నెల 30న ఆయా శాఖలకు చెందిన రాష్ట్ర అధికారులు జిల్లాలోని అధికారులతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబరు నుంచి ఐదు రకాల సరుకులను ప్రభుత్వ వసతి గృహాలకు అందజేస్తారు.

జిల్లాలో 247 వసతి గృహాలు :

జిల్లాలో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, వికలాంగ సంక్షేమశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సర్వ శిక్షాభియాన్ పాఠశాలలు, కేజీబీవీఎస్ స్కూళ్ళలో విద్యార్థులకు సంబంధించి వసతిని ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం 247 వసతి గృహాలు నడుస్తున్నాయి. ఇప్పటి వరకు ఇక్కడ ఆహార తయారీ విషయంలో కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే వసతి గృహాలు నిర్వహించే ప్రతీ ప్రభుత్వశాఖ ఇప్పటివరకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా టెండర్లు పిలిచి అక్కడ అవసరాల మేరకు సరుకుల కొనుగోళ్లు జరిగేవి. దీంతో జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాల్లో ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించే విషయంలో నాణ్యత కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించిన ప్రత్యేక పరిశీలన బృందాలు ఇదే విమర్శలను వారి నివేదికల్లో వెల్లడించింది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఈ-పాస్ విధానం ద్వారా సరుకులు

జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు బియ్యంతోపాటు పామాయిల్, కందిపప్పు, ఉప్పు, చక్కెర వంటి సరుకులను నేరుగా పౌరసరఫరాల సంస్థ ద్వారా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే చౌక డిపోలకు నేరుగా ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారా సరుకులు సరఫరా అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ప్రక్రియలో ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారా సరుకులను సరఫరా చేయాలని నిర్ణయించారు. ఈ సరుకులను ఆన్‌లైన్ విధానంలో ఈ-పాస్ ద్వారా హాస్టల్ వార్డెన్ల బయోమెట్రిక్ తీసుకుని సరుకులను సరఫరా చేస్తారు. ఈ విధానం అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా పశ్చిమ గోదావరి జిల్లాను ఎంపికచేశారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టులోనే అమలు చేయాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల సెప్టెంబరు నుంచి మొదలు పెట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారులు చెబుతున్నారు.

30న శిక్షణ :

ఈ-పాస్ ద్వారా వసతి గృహాలకు సరుకులు సరఫరా నిమిత్తం ప్రభుత్వ వసతి గృహాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నెల 30న ఏలూరులో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లతోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల శాఖాధికారులు పాల్గొంటారు. జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు సంబంధించిన వార్డెన్లు, ఆయా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు.

నర్సుల వైద్యం.. నిండు గర్భిణి మృతి



పీహెచ్‌సీలో మృతదేహం వద్ద రోధిస్తున్న భర్త తంబి

ధర్మాజీగూడెం పీహెచ్‌సీ వద్ద ఆందోళనకు దిగిన మృతురాలి బంధువులు

లింగపాలెం : వైద్యుడి విధులను నర్సులే చేయడంతో నిండు గర్భిణి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పీహెచ్‌సీలో ఆదివారం ఓ నిండు గర్భిణి ప్రసవం కోసం చేరింది. నొప్పులు ఎక్కువైన సమయంలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో నర్సులే ఆమెకు వైద్యం చేశారు. దీంతో ఆమె మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు దిగారు. లింగపాలెం మండలంలోని మఠంగూడెం శివారు సుందరావుపేటకు చెందిన దేవరపల్లి విఘ్నేశ్వరి ఏలూరులో నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల ధర్మాజీగూడెంలోని బంధువుల ఇంటికి వచ్చారు. విఘ్నేశ్వరి నిండు గర్భిణీ కావడంతో ఈనెల 25న పురిటి నొప్పులు రావడంతో వెంటనే స్థానిక పీహెచ్‌సీలో కాన్పు నిమిత్తం జాయిన్ చేశారు. అయితే ఆదివారం ఉదయం నొప్పులు ఎక్కువ కావడంతో పీహెచ్‌సీ సిబ్బంది కాన్పు చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విఘ్నేశ్వరి మృతి చెందింది.. దీంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే విఘ్నేశ్వరి మృతి చెందిందని బంధువులు ఆరోపించారు. కాన్పు కష్టంగా ఉందని తాము వేరే ఆసుపత్రికి తీసుకెళ్తామని వైద్యులను అడిగినా అవసరం లేదన్నారని బంధువులు తెలిపారు. దీంతో ఆదివారం పీహెచ్‌సీ వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారిని అరెస్టు చేయాలంటూ ఆందోళనకారులు పట్టుపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలిస్తుండగా వైద్యులపై చర్యలు తీసుకోకుండా మృతదేహాన్ని తీసుకువెళ్లనిచ్చేదిలేదని ఆందోళనకారులు భీష్మించారు. దీంతో సీఐ రాజేష్, సర్పంచ్ వరప్రసాద్, గారపాటి బుజ్జియ్య, తహ సీల్దార్ బి.సోమశేఖర్ ఆందోళనకారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరుకు తరలించారు.

పీహెచ్‌సీ వద్ద ఆందోళన చేస్తున్న విషయాన్ని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే పీతల సుజాతకు తెలిపారు. స్పందించిన సుజాత కలెక్టర్, డీఎంహెచ్‌వోతో మాట్లాడి బాధితురాలికి న్యాయం చేయాలని సూచించారు. దీనిపై ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

క్రీడాకారులుగా ఎదగండి



వెలగాలి క్రీడా జ్యోతి : జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే అంజిబాబు

యువతకు ఎంపీ గంగరాజు సూచన - భీమవరంలో అంతర్ రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

భీమవరంఎడ్యుకేషన్ : కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని,క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు ఉంటాయని ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. కాస్మోపాలిటిన్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ అంతర్ రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు.క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖపట్నం, మంగళగిరిలలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు.అదే మంచి బాటగా నిలుస్తుందన్నారు.నాలుగు రోజుల పాటు పోటీలు జరుగుతాయన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కాస్మోపాలిటిన్ క్లబ్ జాతీయ స్థాయి టోర్నమెంట్లు నిర్వహించి క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని స్తుందన్నారు. దాంతో పాటు సేవా కార్యక్రమాల్లోను క్లబ్ ముందుండడం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. మాజీ ఎంపీ యర్రా నారాయణస్వామి మాట్లాడుతూ క్రీడల్లో మన వారు ఎంతో బాగా రాణిస్తున్నారన్నారు. దీనికి నిదర్శనం సింధూ, సైనానెహ్వాల్ పతకాలు సాధించడమేనన్నారు. వాళ్లను స్ఫూర్తిగా తీసుకుని యువతీయువకులు క్రీడల్లో రాణి టంచాలని సూచించారు. క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు మాట్లాడుతూ 30 ఏళ్ళగా క్లబ్ ద్వారా టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు.ఆరు రాష్ట్రాల నుంచి ఈ టోర్నమెంట్‌కు 150 మంది క్రీడాకారులు వచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షుడు కృష్ణప్రసాద్, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు,ఏపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ మహేష్, పొత్తూరి బాపిరాజు, క్లబ్ సెక్రటరీ తటవర్తి కృష్ణబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆటాడేద్దాం రండి : బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీ గోకరాజు గంగరాజు, మాజీ ఎంపీ యర్రా నారాయణ స్వామి

2020లో పతకం సాధిస్తా : సాత్విక్, ఏపీ



ఈ ఏడాది వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో ఆడా. ఆస్ట్రేలియాలో జరిగిన సుధీర్‌మెన్ కప్పులో క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్ళా. గోపీచంద్ అకాడమీలో శిక్షణ పొందుతున్నా.2020 ఒలింపిక్‌లో పతకం సాధించాలన్నదే లక్ష్యం.

వరల్డ్ ఛాంపియన్ అవుతా : థామస్, కేరళ



డబుల్స్‌లో 2003 నుంచి 2012 వరకు నేషనల్ ఛాంపియన్‌గా నిలిచా. ఢిల్లీ, మెల్‌బోర్న్ కామన్ వెల్త్ క్రీడల్లో రజతం, కాంస్య పతకాలు సాధించా. ఎలాగైనా వరల్డ్ ఛాంపియన్‌గా నిలవాలన్నదే లక్ష్యం.

5 గంటలు ప్రాక్టీస్ : మణికంఠన్, తమిళనాడు



తమిళనాడు రాష్ట్రంలో మెన్స్ సింగిల్స్‌లో స్టేట్ నెంబర్ వన్ ర్యాంకు నాది. 2017 స్టేట్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచా. రోజూ 5 గంటల పాటు ప్రాక్టీస్ చేస్తా. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎక్కువ.

పట్టుదల ఉండాలి : యువరాజ్, పాండిచ్చేరి



పాండిచ్చేరి రాష్ట్రం మొదటి ర్యాంకులో ఉన్నా.1998 నుంచి బ్యాడ్మింటన్ ఆడుతున్నా. స్పోర్ట్స్ కోటాలో పోస్టల్‌లో ఉద్యోగం చేస్తున్నా. స్పోర్ట్స్‌లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే విజేతగా నిలవగలరు.

సైనా..సింధూ స్ఫూర్తి : వైష్ణవి, తెలంగాణ



ఛండీఘర్‌లో జరిగిన నేషనల్ టోర్నమెంట్ 2014జూనియర్ విభాగం డబుల్స్‌లో విజేతగా నిలిచా. తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ మొదటి స్థానంలో నిలిచాను. సైనా, సింధూల్లాగా ప్రతిభ కనబరిచిన దేశానికి పేరుప్రఖ్యాతలు తేవాలన్నదే లక్ష్యం.

7 గంటలు శిక్షణ : సోనికా సాయి, ఆంధ్రా



బిఏ సెకండియర్ చదువుతున్నా. జూనియర్ మిక్స్‌డ్ డబుల్స్‌లో విజేతగా నిలిచా. స్పెయిన్‌లో జూనియర్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్ళా.ఈ ఏడాది నుంచి సీనియర్ విభాగంలో ఆడుతున్నాను.రోజుకు 7 గంటలు శిక్షణ పొందుతాను.

'బంగారం'లాంటి బతుకులు కావు

పేరులోనే బంగారం.. బతుకులో లేదు - స్వర్ణకారుల జీవితంపై తెలంగాణ స్పీకర్ మధుసూదనాచారి ఆవేదన

తణుకు : పేరులోనే బంగారం తప్ప.. స్వర్ణకారుల బతుకులో బంగారం ఉండదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సి.మధుసూదనాచారి అన్నారు. తణుకు కమ్మ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పొడుగు రామాచారి ప్రమాణ స్వీకారోత్సవ సభకు హాజరై మాట్లాడారు.రాజ్యాధికారం విశ్వబ్రాహ్మణులకు అందని ద్రాక్ష అన్నారు. ప్రపంచాన్ని డబ్బు,రాజ్యాధికారం రెండే శాసిస్తున్నాయ్యారు. స్వర్ణకారులకు చేయూత నివ్వడానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 200 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.మీ బతుకులు బంగారంలా ఉండేలా చేసుకోవాలన్నారు. పోరాటాలు చేస్తేనే ఫలితాలు వస్తాయని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ స్వర్ణకారులందరూ ధనవంతులుకారని పేద కుటుంబాలు ఉన్నాయన్నారు.దామాషా పద్ధతిలో రాజ్యాంగంలో స్వర్ణకారులకు అన్ని రంగాల్లోనూ అవకాశాలు కల్పించాలన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచార్యులు మాట్లాడుతూ తెలంగాణలో విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారుల అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు.అనంతరం పొడుగు రామాచార్యులుతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు మార్కొండ శేషాచార్యులు,చెంగయ్యచారి,కలిశెట్టి శ్రీనివాస్ కణితి శ్రీనివాస్, పలువురు సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభలో సంఘీభావం తెలుపుతున్న స్వర్ణ సంఘ నాయకులు



గన్నవరం స్వర్ణభారతి ట్రస్టులో ఆదివారం జరిగిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సన్మాన సభకు కామవరపుకోట నాయకులు హాజరయ్యారు. కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణంరాజు, మురళీ, ఎస్.లక్ష్మీసూర్యనారాయణరాజు అభినందనలు చెప్పారు. - కామవరపుకోట

పట్టిసీమ నీరు విడుదల

పోలవరం : పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి ఆదివారం 23 మోటార్ల ద్వారా 8,150 క్యూసెక్కుల గోదావరి జలాలను కుడి కాలువలోకి ఎత్తి పోశారు. ఇటుకల కోట వద్ద ఉన్న డెలివరీ చానల్ ద్వారా నీటిని మళ్లించి కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టాకు తరలిం చారు. 24 మోటార్లు ఉండగా ఒక మోటార్ బుధవారం చిన్న సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయింది. దాంతో 23 పంపులు మాత్రమే పనిచేశాయి. దీంతో కుడికాలువ నిండుగా ప్రవహించింది. గోదారమ్మ ఉరకలేస్తూ కృష్ణమ్మ వైపు సాగింది.

జైన్‌ల చాతుర్మాస దీక్ష విరమణ

ఏలూరురూరల్ : ఏలూరులో మార్వాడీలు సందడి చేశారు.. జైనులు అతి పవిత్రంగా భావించే చాతుర్మాస ఉపవాస దీక్షలు విరమణ సందర్భంగా వితరాగ్ దర్శితా శ్రీజి శిష్య బృందంతో నగరంలో ఆదివారం పెద్ద ఎత్తున భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎన్నో వేల మైళ్ళ దూరం నుంచి కాలిబాటన ఏలూరు చేరుకున్న వితరాగ్ దర్శితా శ్రీజికి జైన సంఘం (మార్వాడీ) సభ్యులు ఆదివారం భర్తియా చాంబర్ కళ్యాణ మండపం వద్ద ఘన స్వాగతం పలికారు. చాతుర్మాసంలో నాలుగు నెలల పాటు ఉపవాస దీక్షలు చేసిన మార్వాడీ మహిళలు ఆది వారం దీక్ష విరమించి మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా పట్టణ వీధులన్నీ కళకళలాడాయి.

ముక్తి మార్గం దీక్ష

వితరాగ్ దర్శితా శ్రీజి

జైన్ మతంలో ఉపవాస దీక్ష తీసుకున్న వారికి ముక్తికి మార్గం, స్వర్గ ప్రాప్తి కలుగుతుంది.. చేసిన పాపాలు తొలగిపోతాయి. అందుకే నాలుగు నెలల పాటు మార్వాడీ మహిళలు చాతుర్మాస ఉపవాస దీక్ష చేసి ముక్తి మార్గం పొందుతారు.



ఏలూరులో ఊరేగుతున్న జైన్ మహిళలు


విప్పలపాడు-విరన్నపాలెం గ్రామాల మధ్య ఉన్న జల్లేరు కొండవాగును వాహనాలపై దాటి వెళుతున్న గిరిజనులు

విరుచుకుపడే కొండవాగులు

ఏటా తప్పని మరణాలు

బుట్టాయగూడెం: పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలోని కొండవాగులు ఎందరో ప్రాణాలను నిలువునా హరిస్తున్నాయి. వాగుల ఉధృతిని అంచనా వేయలేక కొట్టుకుపోతున్నారు. ఏటా ఏదో ఒక మండలంలో ఇటువంటివి జరుగుతూనే ఉన్నాయి.గత సంవత్సరం ఇదేకాలంలో పులి రాముడుగూడెం- కన్నారప్పాడు గ్రామాల మధ్య ఉన్న కాల్వ దాటుతూ కన్నారప్పాడు గ్రామానికి చెందిన కొండరెడ్డి గిరిజనుడు వాగు ఉధృతికి కొట్టుకుపోయి మరణించాడు. రెండవ రోజుకాని అతని మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. 2015 ఆగస్టులో అయితే ఏకంగా ఒకేసారి ఆరుగురు భక్తులు వాగులో కొట్టుకుపోయి మరణించడంతో ఏజెన్సీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆదివాసీల ఆరాధ్యదైవం గుబ్బల మంగమ్మతల్లిని దర్శించుకోడానికి కృష్ణా జిల్లాకు చెందిన భక్తులు వచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం ఇంటికి బయలు దేరుతుండగా భారీవర్షం..ఒక్కసారిగా అమ్మవారి ఆలయం పైభాగం నుంచి వరద రావడంతో వాగు దాటుతున్న భక్తులు పలువురు కొట్టుకుపోయారు. ఆరుగురు భక్తులు ప్రాణాలను కోల్పోయారు. అలాగే పట్టిన్నపాలెం వద్ద ఉన్న జల్లేరు కొండవాగును దాటుతుండగా ట్రాక్టరు కొట్టుకుపోవడంతో పదిమంది వరకు కూలీలు మరణించారు. ఇటీవల కొండవాగులపై వంతెనలు నిర్మించడంతో కొంతవరకు మరణాలు తగ్గాయి. అయినా వర్షాకాలం వచ్చిందంటే ఏజెన్సీవాసులకు కంటిమీద కునుకు ఉండదు.బయటకు వెళ్ళినవారు తిరిగి వచ్చేదాకా బిక్కుబిక్కుమంటూ గడపవలసిందే. కొండవాగులు ఏ సమయంలో ఏ విధంగా పొంగి ప్రవహిస్తాయో ఎవరికీ తెలియదు.అత్యవసర సమయాల్లో వాగుల ఉధృతిని అంచనా వేయలేక వరదనీటిలో కొట్టుకుపోతుంటారు.

నీరు.. ప్రాణం పోస్తుంది.. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా అదే నీరు ప్రాణం తీస్తుంది.. నీటిప్రవాహం చూస్తుంటే ఎవరికైనా ఉత్సాహం ఉరకలేస్తుంది..సరదాగా ఈతలాడాలనిపిస్తుంది.. ఆ..సరదాయే నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నది.. చాలా కుటుంబాలను శోకసంద్రంలో ముంచుతోంది.. చెరువులు.. కాలువలు, గోదావరి.. సాగరతీరాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. సరదాగా ఈతకు వెళ్తున్న వారిని ఈడ్చుకుపోతున్నాయి.. ఇటీవల కాలంలో గోవావరి పరీవాహక ప్రాంతంలో 20 నుంచి 25 ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.. ఇది అసలే వర్షాకాలం.. గోదావరి నిండుగా ఉంటుంది.. కాల్వల ప్రవాహం వడిగా ఉంటుంది.. వాగులు ఎప్పుడు విరుచుకు పడతాయో తెలీదు.. ఎంతో జాగ్రత్తగా ఉండాలి.. అంతేకాకుండా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి..విగ్రహాల నిమజ్జనం కోసం యువకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు.. ఉరికే ఉత్సాహమే కానీ ప్రమాదాన్ని అంచనా వేయలేరు.. గోదావరి చూసేందుకు ప్రశాంతంగానే ఉంటుంది.. కానీ దిగితేగానీ లోతు తెలియదే.. ఏమాత్రం అదుపుతప్పినా ప్రవాహంలో కలిసిపోతారు..అందుకే బీ కేర్‌ఫుల్...

మృత్యు సాగరం

సాగరస్నానం అంటే మనకు పేరుపాలెమే గుర్తుకువస్తుంది.. ఆదివారం, వీకెండ్ సమయాల్లో చాలామంది యువతీ యువకులు, విద్యార్థులు ఇక్కడకు సేద తీరేందుకు వచ్చి మృత్యువాత పడుతున్నారు. సుమారు 16 కిలోమీటర్ల సాగర తీరం ఉంది. అయితే కేపీ పాలెం, పేరుపాలెం ప్రాంతాలు మాత్రమే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు. సెలవుదినాలతో పాటు కార్తీక మాసంలో లక్షలాదిగా సందర్శకులు తరలి వస్తున్నారు. ముఖ్యంగా కేపీ పాలెం వేళంగిని మాత ఆలయం నుంచి మోడల్‌పద్రు ప్రాంతం వరకు సుమారు 200 మీటర్ల దూరంలోనే సందర్శకులు మృత్యువాతకు గురవుతున్నారు. సరదాగా సముద్ర స్నానానికి దిగిన సందర్శకులు ఆ ప్రాంతంలో అండర్ కరెంట్ ఉండటంతో ఎదురుగా వచ్చే కెరటాలను తప్పించుకోబోయి గల్లంతై మృతి చెందు


పేరుపాలెం సాగరతీరం

తున్నారు. 200 కిలోమీటర్ల ప్రాంతం డేంజర్‌స్పాట్‌గా తెలియజేస్తూ పోలీసులు ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో సముద్రం లోకి దిగిన వ్యక్తిని అకస్మాత్తుగా మట్టి లాగేస్తుండటంతో గల్లంతవుతున్నారు. బోళ్ళపద్రు తీరంలో గల స్నానాలరేవు, కేపీ పాలెం పాండురంగస్వామి ఆలయం వద్ద గల రేవు ప్రాంతాల్లో స్నానాలకు అనువైనదిగా స్థానికులు చెబుతున్నారు.కేపీ పాలెం సాగరతీరంలో స్నానాలు చేసేందుకు వచ్చిన యువకులు ఆకతాయి తనంతో పోటీ పడి సముద్రంలో ఎక్కువ దూరం వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

- మొగల్తూరు

జలగండం



మృత్యుకుహరాలుగా గోదారి తీరాలు

విషాదం నింపుతున్న డేంజర్ కెనాల్స్

అప్రమత్తంగా లేకపోతే గల్లంతే..

పంటు ఎక్కితే ప్రాణాలు గుప్పెట్లో..

గోదావరిలో పడవపై ప్రయాణం ఎంత అహ్లాదమో అంతే ప్రమాదం. నీటికి ఎదురేగుతూ సాగే ప్రయాణం క్షణం...క్షణం భయం భయమే.. అరచేతిలో ప్రాణాలను పట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. పడవలు, పంటుల్లో ప్రమాదం జరిగినపుడు ప్రాణాలను రక్షించుకునేందుకు లైఫ్‌జాకెట్లు, ట్యూబ్‌లు ఉండవు. పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కించడం, అనుభవజ్ఞులైన చోదకులు లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణం. ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారే తప్ప రెగ్యులర్ తనిఖీలు మాత్రం నిర్వహించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లంకప్రాంత ప్రజలు ఇప్పటికీ పడవులపైనే ప్రయాణించాల్సి వస్తుంది. నరసాపురం సబ్‌డివిజన్‌లో అచంట, దొడ్డిపట్ల, నరసాపురం ప్రాంతాల్లో నేటికి చాలాచోట్ల పడవలు, పంటులపై ప్రయాణిస్తున్నారు. దొడ్డిపట్ల రేవు నుంచి నిత్యం వందలాది మంది పడవలపై గోదావరి దాటి తూర్పుగోదావరి జిల్లా వెళ్లుతుంటారు. ఇటు నరసాపురం- సఖినేటిపల్లి రేవుల మధ్య కూడా ప్రతి రోజు పదివేలకు మందిపైనే గోదావరిపై రాకపోకలు సాగిస్తున్నారు. ఇటు బియ్యపుతిప్ప వద్ద ఉన్న రేవు నుంచి అంతర్వేది పడవలపై నిత్యం రాకపోకలు సాగుతున్నాయి. అయితే ఏ రేవుల్లోనూ ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలు పాటించడం లేదు. రేవును దక్కించుకున్న పాటదారులు ప్రయాణికుల భద్రతను పూర్తిగా విస్మరిస్తున్నారు. నిర్ధేశించిన స్థాయి కంటే ఎక్కువ మందిని పడవలపై ఎక్కిస్తున్నారు. నరసాపురం రేవులో వశిష్ఠ దాటాలంటే పంటు ఎక్కాల్సిందే. ఈ పంటుపై ఒకటి రెండు ట్యూబ్‌లు పెడుతున్నారు. లైఫ్ జాకెట్లు జాడ మాత్రం కనిపించడం లేదు. పంటు సామర్థ్యానికి మించి కొన్నిసార్లు ప్రయాణికుల్ని ఎక్కిస్తున్నారు.

ప్రభుత్వం బోటు, పడవ,పంటులకు లైసెన్స్ జారీ చేసేటప్పుడు కొన్ని నిబంధనలను నిర్ధేశిస్తుంది.

దాని ప్రకారం సాయంత్రం 6 గంటల తరువాత నదిలో పడవల రాకపోకలు పూర్తిగా నిషేధం..బోటు, ఇంజన్ సామర్థ్యం బట్టి నిర్ధేశించిన సంఖ్యలో మాత్రమే ప్రయాణికుల్ని ఎక్కించాలి. పడవ చోదకుడు ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల ధ్రువీకరణ సర్టిఫికేట్ కలిగి ఉండాలి పడవలపై లైఫ్ జాకెట్, ట్యూబ్‌లు విధిగా ఉండాలి. నడిపే చోదకుడికి ఖచ్చితంగా ఈత వచ్చి ఉండాలి. కానీ ఇవేమీ రేవుల్లోనూ పాటించడం లేదు.

- నరసాపురం


నరసాపురం వలంధర్‌రేవులో ప్రయాణికులతో పంటు

తొమ్మిదిమందిని బలిగొన్న కొవ్వూరు గోష్పదక్షేత్రం..

కొవ్వూరు : గోదారమ్మ చూడటానికి ప్రశాంతంగా కనిపిస్తుంది. దిగితే గాని దాని లోతు తెలియదు. నదిలో పడితే బయటకు వచ్చే మార్గం కనిపించదు.కొవ్వూరు- రాజమండ్రి వద్ద గోదావరి ఏడాది పొడవునా నిండుగా ఉంటుంది. ఇసుకమేటలు కనిపిస్తున్నాయి కదా అని నది లోపలికి వెళ్లామా అంతే సంగతులు. ఈ ఏడాది ఒక్క కొవ్వూరు పట్టణంలోనే తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. జిల్లావ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలు లెక్కకడితే సుమారు 20 నుంచి 25 ప్రమాదాలు జరిగి ఉండవచ్చునని అధికారులు అంచనా. కొవ్వూరు పట్టణంలో సుమారు పది స్నానఘట్టాలు ఉన్నాయి. అన్ని స్నానఘట్టాలు ప్రమాదకరమే. సందర్శకులు ఎక్కువుగా గోష్పద క్షేత్రానికి వస్తుంటారు.అవగాహన లేకపోవడంతో స్నానఘట్టాల్లో వేసిన ఫెన్సింగ్ దాటి లోపలికి వెళ్లడంతో ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు.

రక్షణ చర్యలు కరువు

గోష్పదక్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులు నది లోతును అంచనా వేయలేక ప్రమాదాలు బారిన పడుతున్నారు. పుష్కరాలను పురస్కరించుకుని 2015లో ఘాట్‌ల నిర్మాణంలో పెన్సింగ్ ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయ లేమి సందర్శకుల పాలిట శాపంగా మారింది. అఖండ గౌతమి గోదావరి పరివాహక ప్రాంతాలు, ఏటిగట్టు గోదావరి హెడ్‌వాటర్స్ వర్క్స్ అధికారులు ఆధీనంలో ఉంది. ఇక్కడ రక్షణ చర్యలు ఏర్పాటు చేయడానికి ఇరిగేషన్ అధికారులే పూర్తిస్థాయిలో బాధ్యతవహించాల్సి ఉంది.నిధుల లేమితో ఎప్పటికపుడు పెదవి విరుస్తున్నారు. ఈ క్షేత్రంలో రెస్క్యూటీమ్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్నో కుటుంబాల్లో విషాదం

కుక్కునూరు: కుక్కునూరు మండలంలో గోదావరి తీర ప్రాంతం 40 కి.మీ పైనే ఉంటుంది.అయితే ప్రతి ఏటా గోదావరిలో నీట మునిగి పదుల సంఖ్యలో మృతి చెందుతూనే ఉన్నారు. ప్రతి ఏటా కనీసం రెండు మూడు సార్లు గోదావరికి వరదలు వస్తాయి.దీంతో గోదావరి ఒడ్డు కోసుకుపోవడంతో పాటు,పలు చోట్ల సుడిగుండాలు ఏర్పడుతుంటాయి.అయితే స్నానాలకు వెళ్లే ప్రజలు గోదావరిలో నీటి లోతును అంచానా వేయలేక సుడిగుండాలలో పడి ఒక్కసారిగా నీటమునిగి మృతి చెందుతున్నారు.కొందరు గోదావరి ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నారు. లోతు లేదుకదా ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలకు గురికాక తప్పదు. దీంతో ఎన్నో కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకుంటున్నాయి.కుక్కునూరుకి చెందిన దాసరి నాగేశ్వరరావు అనే యువకుడు సంక్రాంతి పండుగలలో స్నేహితులతో కలసి గోదావరి స్నానానికి వెళ్లి మృతి చెందాడు. ఇలా ప్రతి ఏడాది ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. సంబంధిత అధికారులు ఇటువంటి వాటిపై ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదు. కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు.

గోదారి మింగేస్తోంది..!


ఎర్రకాలువ వద్ద ప్రమాదకర ప్రాంతం


గతేడాది నలుగురి ప్రాణాలు తీసుకున్న పాపికొండల ప్రాంతం

డేంజర్ స్పాట్‌లు..

జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను అగ్ని మాపక శాఖ గుర్తించింది. ప్రధానంగా ఏలూరు సమీపంలో ముండూరు వద్ద పోలవరం కాలువ, ఏలూరు కాలువలో యండగండి వెళ్లే కాలువ,నల్లజర్ల వద్ద పోలవరం కుడికాలువ, పాలకొల్లు మార్టేరు వద్ద నరసాపురం కాలువ, దేవరపల్లి వద్ద పోలవరం కుడి కాలువ, భీమడోలు వద్ద ఆంజనేయ నగర్ సమీపంలోని పోలవరం కాలువ, ఎం నాగులపల్లి వద్ద పోలవరం కాలువ, భీమడోలు కనకదుర్గమ్మ గుడి సమీపంలో ఏలూరు కాలువ, భీమవరం యనమదుర్రు డ్రెయిన్, కొంగువారిగూడెం వద్ద ఎర్ర కాలువ, తమ్మిలేరు వాగు, ఇలా జాబితా చాలానే ఉంది.

ప్రమాదాలకు నిలయంగా సుందరతీరం

వేలేరుపాడు : సుందరమైన గోదావరి తీరం అడపాదడపా ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. వేలేరుపాడు మండలంలో గోదావరి నది సుమారు 40 కి.మీటర్ల మేర ప్రవహిస్తున్నది.ప్రకృతి సోయగాలకు నిలయమైన పేరంటాళ్ళ పల్లి, పాపికొండల పర్యాటక కేంద్రాలు ఈ మండలంలో నివే. గతేడాది పాపికొండల పర్యటనకు వచ్చిన తెలంగాణలోని అశ్వారావుపేటకు చెందిన 17 మంది కోయిదా గ్రామం సమీపంలో నదిలో దిగి స్నానాలు చేస్తుండగా ఒక్కసారిగా 17 మంది నీటిలో మునిగి కొట్టుకు పోయారు. సమీపంలో చేపలు పట్టుకునే జాలర్లు నాటు పడవల సాయంతో 13 మందిని రక్షించగా నలుగురు మునిగి ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో అధికారులు తాత్కాలికంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది జరిగిన నెలలోపే అదే ప్రాంతంలో కొయిదా సిడబ్యూసిలో ఉద్యోగిగా పనిచేస్తున్న యువకుడు తన స్నేహితునితో కలిసి ఈతకు దిగి నదిలో మునిగి చనిపోయాడు. ఇదే విధంగా రేపాక గొమ్ము, తాక్కూరు గోమ్ము, తిర్లాపురం గ్రామాల సమీపంలోని గోదావరి ప్రాంతంలో కూడా అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు జరగకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలి.




కుక్కునూరు రాజీవ్‌నగర్ గ్రామానికి చెందిన బుయ్యన ద్వారకా కుమార్ అనే ఈ యువకుడు 2015లో జరిగిన గోదావరి పుష్కరాలకు స్నేహితులతో కలసి అమరవరం గోదావరి రేవుకు వెళ్లాడు. లోతు అంచనా తెలియక నీటిలో దిగాడు.. సుడిగుండంలో పడికొట్టుకుపోయాడు.కొడుకు మరణాన్ని తట్టుకోలేక తండ్రి బుయ్యన శ్రీను కూడా ఏడాదిలోనే మనస్తాపంతో మృతి చెందాడు. ఇటువంటి పెను విషాదాలు ఎన్నో కుటుంబాల్లో చోటుచేసుకున్నాయి..

ప్రాణాలు తీస్తున్న సరదా

ప్రమాదాల్లో యువకులు ఎక్కువగా సరదాగా ఈతకు వెళ్లి గల్లం తైన వారే. ఇటీవల తాడేపల్లిగూడెంలోని ఏలూరు కాలువ వద్ద పడాల అయ్యప్ప గుడి సమీ పంలో ఇద్దరు యువకులు గల్లంతై మృతి చెందారు. అందుల్లో ఒకరు ఇంజనీరింగ్ విద్యార్థి కాగా, మరొకరు పదో తరగతి విద్యార్థి. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట ఎర్రకాలువ వద్ద పిక్‌నిక్‌కు వెళ్లిన ఇంజనీరింగ్ విద్యార్థులు గల్లంత య్యారు. నందమూరు వద్ద ఎర్రకాలువ పొంగి మారం పల్లికి చెందిన ఇద్దరు 15 ఏళ్ల యువకులు గల్లంతయ్యారు...

జిల్లాలో 30 ప్రమాదకర ప్రాంతాలు



వి.సుబ్బారావు, అగ్నిమాపక అధికారి, తాడేపల్లిగూడెం

జిల్లాలో సుమారు 30 వరకూ ప్రమాదకర ప్రాంతాలు ఉన్నట్టు అగ్నిమాపకశాఖ గుర్తించింది. ప్రమాదాల భారిన పడిన వారిని రక్షించేందుకు రెస్క్యూ బోట్‌లు కొన్ని కేంద్రాలకే ఉన్నాయి. పూర్తిస్థాయిలో అందించాల్సిన అవసరం ఉంది.

- తాడేపల్లిగూడెం రూరల్


రుస్తుంబాదలో వివిధ పండ్లతో అలంకరణ


నిడమర్రు మండలం వెంకటాపురంలో సూర్యప్రభ వాహనంపై గణేశుని ఊరేగింపు

గణేష్ మహారాజ్‌కీ జై

గణపతి నవరాత్రి వేడుకలు ఊరూ వాడా ఉత్సాహంగా జరుగుతున్నాయి.. వేడుకల్లో భాగంగా వినాయకుల విగ్రహాలతో ఊరేగింపులు నిర్వహించారు.. పిల్లా పెద్దా రంగులు పూసుకుని గణపతి బొప్పా మోరియా అంటూ కేరింతలు కొట్టారు.. మూడవరోజు కావడంతో కొన్ని ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు...


తాడేపల్లిగూడెంలో నిమజ్జనానికి తీసుకువెళుతున్న దృశ్యం


తాడేపల్లిగూడెంలో చిన్నారుల సందడి


వీరవాసరంలో గణనాధుల ఊరేగింపు

చాగల్లులో సాంస్కృతిక సందడి


చాగల్లు : చాగల్లులో శ్రీగణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. చాగల్లు తెలగా సంఘం వారు 62 సంవత్సరాలుగా ఈవేడుకలను నిర్వహిస్తున్నారు. చాగల్లు నెలటూరు వర్తక సంఘం వారు 61 సంవత్సరాలుగా ఉత్సవాలు జరుపుతున్నారు.శనివారం రాత్రి జెమిని ఆర్కెస్ట్రా ఆట పాటలతో శ్రోతలను ఉర్రూతలూగించారు.వర్తక సంఘం వారి కళావేదికపై సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటిక ప్రదర్శించారు. ప్రముఖ రంగస్థల నటులు డీవీ సుబ్బారావు, కే.శివారెడ్డిలు హరిశ్చంద్రులుగా నటనతోను ఆకట్టుకున్నారు.నక్షత్రకుడిగా వైగోపాలరావు, చంద్రమతిగా మోహిని ఆకట్టుకున్నారు.



సత్య హరిశ్చంద్ర నాటికలో ఒక దృశ్యం


విద్యుత్ దీపాలంకరణ

వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన దేవతా మూర్తుల ఆకారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నవరాత్రి వేడుకలు ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంతో పాటుగా వినోదం పంచుతున్నాయి.


ఆర్కెస్ట్రా సందడి






ఆకట్టుకుంటున్న విద్యుద్దీపాలంకరణ

బహిరంగ సభ కరపత్రాల విడుదల

ద్వారకాతిరుమల : సెప్టెంబర్ 3న బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించడానికి తీర్మానంపై ఆదివారం ప్రచురించిన కరపత్రాలను విడుదల చేశారు. స్థానిక యాదవ కల్యాణ మండపంలో ఈ బహిరంగసభ నిర్వహిస్తామన్నారు. సభను విజయవంతం చేయడానికి సంఘాలకు సంబంధించిన అంతా హాజరుకావాలని నాయకులు తెలిపారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న సంఘ నాయకులు

ద్వారకా తిరుమల మండలంలో..

ఆస్పత్రి సమాచారం :
ద్వారకా తిరుమల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్యసేవలు అందిస్తారు. వైద్యాధికారిణి కె.కేథరిన్ ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. ఫోన్ : 9441718768

సంత మార్కెట్‌లు..
ఆదివారం ద్వారకా తిరుమల, బుధవారం జి.కొత్తపల్లి, గురువారం పంగిడిగూడెం, శుక్రవారం తిమ్మాపురం గ్రామాల్లో...

ధ్యాన, యోగా కేంద్రాలు :
దొరసానిపాడు గ్రామశివారులో శ్రీధ్యానమహా క్షేత్రంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ గంటసేపు ధ్యానం చేసుకోవచ్చు.. ఈ ధ్యాన క్షేత్రంలో అమావాస్య, పౌర్ణమినాడు శిక్షణ ఇస్తారు.
ఫోన్: 99484 44455(కొండబాబు, గురువు)

అన్నదానం :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఐదువేల మంది వరకు అన్నప్రసాదం అందజేస్తారు. శని, ఆది పర్వదినాల్లో మరింత ఎక్కువ మందికి అన్నప్రసాదం అందజేస్తారు..

ఫోన్ : 08829 271427

- ద్వారకా తిరుమల

పోలవరం కాల్వలో నిమజ్జనం చేయొద్దు

దేవరపల్లి : పోలవరం కుడి ప్రధాన కాల్వలో వినాయకుడి ప్రతిమలను నిమజ్జనం చేయడానికి అనుమతి లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నిమజ్జనోత్సవాల్లో కమిటీవారు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	అర్జున్ రెడ్డి
రామనాథ్	జయ జానకీ నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	అర్జున్ రెడ్డి

అనంతపల్లి :

అన్నపూర్ణ	అర్జున్ రెడ్డి

వర్గ విభేదాలతో నెరవేరని లక్ష్యం..

వెలుగు సంఘాల ఆధ్వర్యంలో షాపుల ఏర్పాటు - సరైన ప్రచారం లేక మూలన పడుతున్న దుకాణాలు

గోపాలపురం : ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన నిత్యావసరాలు అందించాలనే సదుద్దేశంతో వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్నతరహా వ్యాపార సంస్థలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.. స్థానిక నాయకుల మధ్య ఉన్న వర్గ విభేదాలు చివరకు వ్యాపార సంస్థల పైనా ప్రభావం చూపుతోంది.. సూపర్ బజార్ మాదిరిగా అన్ని రకాల నాణ్యమైన నిత్యాసరాలు హోల్ సేల్ ధరలకే వినియోగదారులకు అందించాలనే లక్ష్యంతో నాలుగు నెలల కిందట స్థానిక వెలుగు కార్యాలయంలో చిన్న తరహా దుకాణం పేరుతో ఏర్పాటు చేశారు. ఆ షాపులో అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పటికీ షాపు ప్రారంభానికి నోచుకోకుండా అమ్మకాలు జరుపుతూనే ఉంది.. స్థానిక నేతల మధ్య తలెత్తిన విభేదాలే షాపు ప్రారంభానికి ఆటంకంగా ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.వస్తువుల విషయానికి వస్తే ఈ షాపులో వినియోగదారులకు అందించే సరుకులు ప్రభుత్వమే నేరుగా కంపెనీల నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల నిత్యావసర సరుకులు లభిస్తాయి. ముఖ్యంగా ఆ షాపులో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వెలుగు కార్యాలయంలో లోపల భాగంలో ఏర్పాటు చేయడంతో షాపు ఉందన్న విషయం సమాజానికి తెలియకుండా పోయింది. దీంతో సిబ్బంది సరుకులను విక్రయిస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ఈ షాపును నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేస్తే వినియోగదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఈ శాఖాధికారులు చొరవ తీసుకుని నిత్యావసరాలు ప్రజలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.


వెలుగు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుకాణం

బీసీ వర్గానికే ఏఎంసీ పదవి!

దేవరపల్లి : గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఈ దఫా బీసీ వర్గానికి కేటాయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.. దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ముమ్మిడి సత్యనారాయణకు ఈ పదవి కేటాయిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం చైర్మన్‌గా పనిచేస్తున్న ముళ్లపూడి వెంకట్రావు పదవీ కాలం పూర్తికానున్న నేపథ్యంలో ముమ్మిడి సత్యనారాయణ పేరును తెరపైకి తీసుకొస్తున్నారు.


సమావేశంలో పాల్గొన్న నాయకులు

'రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం'

ద్వారకాతిరుమల : మార్కెట్ యార్డులో రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్టు ఏఎంసీ చైర్మన్ దూసనపూడి పుల్లయ్యనాయుడు అన్నారు. మార్కెట్ యార్డులో సోమవారం జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలపై సమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, జడ్పీటీసీ లక్ష్మీరమణి, రామన్నగూడెం గ్రామాధ్యక్షుడు గుణ్ణం రవికుమార్, నిమ్మకాయల మార్కెట్ యార్డు సంఘం అధ్యక్షుడు ఈడ్పుగంటి భాస్కరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రాన్ని అందుకుంటున్న సర్దార్

నూర్ బాషా యువజన సంఘ

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సర్దార్

నల్లజర్ల : నూర్ బాషా రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా నల్లజర్లకు చెందిన షేక్ సర్దార్ ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన సమావేశంలో సర్దార్‌కు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, నూర్ బాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్ మీరా నుంచి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ బీసీ-బీలో ఉన్న రిజర్వేషన్‌ను బీసీ-ఈగా మార్చాలని కోరారు.

దేవస్థానానికి రూ. లక్ష విరాళం

ద్వారకాతిరుమల : విమాన గోపుర స్వర్ణమయ పథకం ద్వారా విమాన గోపురాన్ని స్వర్ణమయంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. తాడేపల్లిగూడేనికి చెందిన మేడూరి వెంకట సీతారామ శ్రీగోపిచందన్ శ్రీవారి విమానగోపుర స్వర్ణమయ పథకానికి లక్ష రూపాయలను ఆదివారం విరాళంగా అందజేశారు.దాతలకు సూపరింటెండెంట్ జగ్గారావు బాండును అందజేశారు. దాతలకు శ్రీవారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదం అందజేశారు.

పొంచి ఉన్న ప్రమాదం..



దూబచర్లలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

నల్లజర్ల : విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.. దూబచర్ల గాంధీ కాలనీలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని ప్రజలు సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. చేతికి అందే ఎత్తులో విద్యుత్ వైర్లు ఉండటంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది నడిచే రోడ్డుపై విద్యుత్ వైర్లు వేలాడుతుంటే ప్రజల్లో మరింత భయందోళన కలుగుతోంది. ట్రాక్టర్లు వెళ్లే మార్గం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఎటువంటి ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న సేవాదళ్

జన సేన సేవా దళ్ కార్యక్రమాలు

దేవరపల్లి : పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు జనసేన సేవాదళ్ నియోజకవర్గ చైర్మన్ డి.వి.ఎస్.ఎన్.రెడ్డి పేర్కొన్నారు. సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లగూడెం వికలాంగ సేవాశ్రమంలో పండ్లు,పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. సెప్టెంబర్ 2న పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా 27నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28న యర్నగూడెంలో మొక్కలు నాటే కార్యక్రమం, 29న రామన్నపాలెంలోని అంబేద్కర్ వృద్ధ జనాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, 30న గొల్లగూడెం వృద్ధాశ్రమం వద్ద భోజనాలు, 31న దేవరపల్లి పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల 2న నిర్మలగిరిలో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో పవన్ కల్యాణ్ అభిమానులు శివనాగప్రసాద్, ప్రదీప్, నాని పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

గోపాలపురం : జగన్నాథపురంలో అనుమానాస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందినట్టు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ యు.లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పసుమర్తి సునీత(23) గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త గణపతితో గొడవపడుతోంది.. ఈ కారణంగా మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్రం పురుగు మందు తాగిందని తెలిపారు. వీఆర్వో ఏసుబాబు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సునీతకు ఐదేళ్ల కుమార్తె కూడా ఉంది.

మానవత సంస్థకు విరాళం

నల్లజర్ల : మానవత సంస్థకు ప్రకాశరావుపాలెం గ్రామానికి చెందిన అయినపర్తి నాగమణి, ఆమె సంతానం శ్రీనివాస్, సత్యవతి, లక్ష్మి రూ.12 వేల విరాళం అందించారు. ఆదివారం ప్రకాశరావుపాలెంలో మండల మానవత సభ్యులకు ఈ నగదును అందించారు. ఫ్రీజర్ మరమ్మతుల నిమిత్తం ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని మానవత అధ్యక్షుడు కామిన వెంకట దుర్గప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యద్దనపూడి బ్రహ్మరాజు, పెద్ద బుజ్జి, సుబ్బయ్య మాస్టారు పాల్గొన్నారు.

వేడుకగా వినాయకుడి ఊరేగింపు

ద్వారకా తిరుమల : మండలంలో వినాయక చవితి ఉత్సవాలు మూడ్రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మూడోరోజు తిరుమలంపాలెంలో వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడిని భారీగా ఊరేగించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మాచిరెడ్డి హరిబాబు, మాచిరెడ్డి గాంధీ, పావులూరి నెహ్రూ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నల్లజర్ల మండలంలో : వినాయకుడి నిమజ్జనాన్ని ఆదివారం వేడుకగా నిర్వహించారు. చీపురుగూడెంలో బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో తీన్‌మార్ డప్పులతో ఘనంగా ఊరేగించారు. ఈ వేడుకల్లో కంపన లక్ష్మణరావు, తలంశెట్టి మధవరావు, యూత్ సభ్యులు తలంశెట్టి సురేష్,సోమేశ్వరరావు,చెల్లు రాంబాబు,సుబ్రహ్మణ్యం,తలంశెట్టి శివ ప్రసాద్,బులెట్ శ్రీను,చంటి,చెల్లు వీర వెంకట్రావు పాల్గొన్నారు.అనంతపల్లిలో బాల గణపతిని ఊరేగించి నిమజ్జనం చేశారు. కవులూరు నబీపేట, నల్లజర్ల దూబచర్ల గ్రామాల్లో ఉన్న యువత ఆధ్వర్యంలో వినాయకుడి ప్రతిమలను నిమజ్జనం చేశారు.


తిరుమలంపాలెంలో ఊరేగింపుకు సిద్ధమవుతున్న గణనాథుడు

నేడు మానవత శాంతి ర్యాలీ

జంగారెడ్డిగూడెం టౌన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక వారోత్సవాలు సందర్భంగా ఈనెల 28వ తేదీన శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి టి.మధుకుమార్ తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ర్యాలీ ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమానికి జంగారెడ్డిగూడెం డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, ఎక్సైజ్ సీఐ డి.శ్రీనివాస్, మానవతా జిల్లా అధ్యక్షులు ఎ.రమణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా సభ్యులు, విద్యాసంస్థలు, పట్టణ ప్రజలు పాల్గొనాలని మండల అధ్యక్షులు ఆకుల ధర్మరాజు కోరారు.

చెరువును తలపిస్తున్న రాష్ట్ర రహదారి

అధ్వానంగా జంగారెడ్డిగూడెం - జీలుగుమిల్లి స్టేట్‌హైవే

ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయం

జంగారెడ్డిగూడెం: రోడ్డంతా గోతులమయం. దీనికి తోడు వర్షాలు పడుతుండడంతో గోతుల్లో నీరు చేరి మరింత ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. జంగారెడ్డిగూడెం-జీలుగుమిల్లి రాష్ట్ర రహదారి రోజురోజుకు ప్రమాదభరితంగా మారుతున్నది. రోడ్డంతా గోతుల మయంగా తయారవడంతో నిత్యం ఆ గోతుల్లో పడి పలు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

. వేలాది వాహనాలు

జంగారెడ్డిగూడెం పట్టణం విద్య, వైద్య, వ్యాపార, ఉద్యోగ అవకాశాలకు అనువుగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. ఈ క్రమంలో రోజు వేలాది సంఖ్యలో వాహనాలు పట్టణానికి వస్తుంటాయి. ప్రధానంగా జీలుగుమిల్లి మండలంలోని పలు గ్రామాలు, జంగారెడ్డిగూడెం మండలంలోని తాడువాయి, వేగవరం, జొన్నవారిగూడెం, చిన్నాయిగూడెం, ఎ.పోలవరం, చల్లావారిగూడెం తదితర గ్రామాల నుంచి ఎంతో మంది ప్రజలు నిత్యావసరాల కోసం జంగారెడ్డిగూడెం పట్టణం వస్తుంటారు. దీనితో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు వందలాది మంది విద్యార్థులు వస్తుంటారు. ఈ క్రమంలో రోజు ఉదయం,



జంగారెడ్డిగూడెం-జీలుగుమిల్లి మధ్య రాష్ట్ర రహదారి దుస్థితి

సాయంత్రం ఈ రోడ్డుపై ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో విద్యార్థుల తల్లితండ్రులు ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే వాహనాలు కూడా మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. వీటితో పాటు ఈ రహదారిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు చెందిన భారీ వాహనాలు రోజు సుమారు 5వేల వాహనాలు నడుస్తుంటాయి. కరీంనగర్ నుంచి కాకినాడ వరకు గ్రానైట్ రాళ్ళతో పోర్టుకు వెళ్ళే లారీలు, ఖమ్మం, భద్రాచలం, మణుగూరు, వరంగల్, సత్తుపల్లి, కొత్తగూడెం ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు ఆంధ్రాలో కొవ్వూరు, రాజమండ్రి, ఏలూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్సులు ఈ రహదారిపై వెళ్తుంటాయి. కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించినా, ఎన్నిసార్లు మరమ్మతులు చేయించినా ఈ రహదారి మాత్రం రోజుల వ్యవధిలోనే పాడవడం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంత దారుణంగా రోడ్డు పాడవుతున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం లేకపోవడం పట్ల వారి తీరుపై పలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.





ప్రసంగిస్తున్న యూనియన్ నాయకుడు

ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం టౌన్: పట్టణ, పరిసర ప్రాంత ఎలక్ట్రీషియన్స్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నేత ఎం.రాజు కోరారు. ఆదివారం జరిగిన యూనియన్ సమావేశంలో సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులకు మాత్రమే యూనియన్ సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. వినియోగదారులు- ఎలక్ట్రీషియన్ల మధ్య తలెత్తే వివాదాలు సైతం యూనియన్ ద్వారా పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఆవుల పుల్లారావు, జిల్లా యూనియన్ సభ్యులు మానేపల్లి రామారావు, మోటేపల్లి సురేష్‌కుమార్, కోట శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి ఇంటింటికి టీడీపీ

మండల టీడీపీ అధ్యక్షుడు గోపాలకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న గోపాలకృష్ణ

జంగారెడ్డిగూడెం: కార్యకర్తలంతా ఐక్యతతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు దాకారపు గోపాలకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో సీనియర్ టీడీపీ నాయకుడు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దల్లి కృష్ణారెడ్డి ఇంటి వద్ద మండల టీడీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీ నుంచి మండలంలో జరిగే ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇంకా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయకపోవడంపై కొంత మంది నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి దల్లి కృష్ణారెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్వాయిగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు వేముల శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ఎస్ ఇస్మాయిల్, కెఎల్ఎన్ ఆనంద్‌కుమార్, చిక్కాల ఆంజనేయులు, దూళ్ళిపాల ప్రభాకర్, పోతన బాపిరాజు, కేదాసు అర్జునరావు, గంధం గోపాలకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



నౌడు వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

పారిజాతగిరి మొదటి చైర్మన్ నౌడుకు ఘన సన్మానం

జంగారెడ్డిగూడెం టౌన్: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా దేవస్థానం మొట్టమొదటి చైర్మన్ నౌడు వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ బిక్కిన సత్యనారాయణ మాట్లాడుతూ నౌడు వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమన్నారు. వనం - మనం కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అన్నాప్రగడ వీరరాఘవరావు, యిళ్ళ రామ్మోహనరావు, బోడ వెంకటేశ్వరరావు, తోట రామకృష్ణ, మారిశెట్టి బాలకృష్ణ, అభివృద్ధి కమిటి సభ్యులు ధండు ధనరాజు, రాజాన సత్యనారాయణ, రెడ్డి రంగప్రసాద్, కంది బాలకృష్ణారెడ్డి, బుద్దాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ఉత్సవ వినాయక విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



ఎర్రకాలువ జలాశయంలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

వేడుకగా గణేశ్ నిమజ్జనాలు

తీన్‌మార్ డప్పులతో స్వామివారి ఊరేగింపు

జంగారెడ్డిగూడెం :

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులు వేడుకలను నిర్వహించి ఉత్సవ విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. మండలంలోని లక్కవరం, చక్రదేవరపల్లి, జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు గ్రామాల్లోని ఉత్సవ విగ్రహాలను కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయంలో నిమజ్జనం చేశారు. యువకులు, కమిటీ సభ్యులు, మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని డబ్బువాయిద్యాలు, తీన్‌మార్, మేళతాళాలు, డ్యాన్స్‌లు, రంగుల హోలీలతో వీధుల్లో వినాయకుడిని వాహనాలపై ఊరేగించారు. ఎర్రకాలువ జలాశయంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం 7 గంటలు దాటే వరకు కూడా విగ్రహాలను నిమజ్జనం చేస్తూనే ఉన్నారు. లక్కవరం పోలీస్‌స్టేషన్ సిబ్బంది నిమజ్జన కార్యక్రమం వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బందోబస్తును నిర్వహించారు. భక్తులకు సూచనలు చేశారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం టౌన్ : స్వయం సహాయక సంఘాల రుణాలను వినియోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేయాలని ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ ఏలూరు సుధాకర్ అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని సుమారు 105 గ్రూపులకు రూ.10 లక్షల వరకు చిరు వ్యాపారుల అభివృద్ధి నిమిత్తం రుణాలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సీతారామన్, శ్రీనివాస్, డి. సురేష్ కుమార్, సిబ్బంది, గ్రూపు సభ్యులు హాజరయ్యారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	అనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054



పాలంగిలో వినాయకుడి ఊరేగింపు

ఉండ్రాజవరం : మండలంలోని పాలంగిలో వినాయకుడి ఆలయం వద్ద ఆదివారం ఊరేగింపు నిర్వహించారు. తీన్‌మార్ డప్పులతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. అదేవిధంగా స్థానిక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

12వ రోజుకు చేరిన

కార్మికుల రిలే దీక్షలు

చాగల్లు : స్థానిక జైపూర్ షుగర్ కంపెనీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 12వ రోజుకు చేరాయి. ఫ్యాక్టరీ ఎదుట ఉన్న దీక్షా శిబిరంలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు నీరుకొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గణపతి నవరాత్రి వేడుకలు జరుపుకుంటుంటే ఫ్యాక్టరీ కార్మికులు మాత్రం నిరాహారదీక్షలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు వేతనాలు విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు.

నవరాత్రి వేడుకల్లో నేటి కార్యక్రమాలు

చాగల్లు : శ్రీగణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం తెలగా సంఘం విఘ్నేశ్వర కళావేదికపై రాత్రి 8 గంటలకు మెజీషియన్ జేవీఆర్, గుంటూరు వారిచే మహేంద్రజాలం ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. వర్తక సంఘం కళావేదికపై రాత్రి 8గంటలకు కురుక్షేత్రం పౌరాణిక నాటిక ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

ఉండ్రాజవరం : మండలంలో ఈ నెల 28న ఉదయం 10 గంటలకు సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. పాలంగి ఐడీబీ బ్యాంక్ పరిధిలోని పాలంగి గ్రామానికి చెందిన దరఖాస్తుదారులకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. దరఖాస్తుదారులు హాజరుకావాలన్నారు.

నేడు, రేపు మరుగుదొడ్ల పరిశీలన బృందం పర్యటన

ఉండ్రాజవరం : అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగు దొడ్లను, ప్రభుత్వ ఆర్థిక సాయంతో నిర్మించిన మరుగు దొడ్లను ప్రత్యేక బృందాలు ఈ నెల 28, 29 తేదీల్లో పరిశీలిస్తాయని ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క బృందం వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్లు పరిశీలించి నివేదికలను జిల్లా అధికారులకు అందజేస్తారని ఎంపీడీవో వీరాస్వామి చెప్పారు. అందరూ మరుగు దొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని, బృందానికి స్థానిక అధికారులు సహకరించాలని ఎంపీడీవో సూచించారు.



పెరవలిలో వినాయకుడి విగ్రహం ఊరేగింపు దృశ్యం



తాళ్లపూడిలోని సాయిబాబా ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం



నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుడి విగ్రహం

వేడుకగా వినాయకుడి ఊరేగింపులు

పెరవలి : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో గణపయ్య ప్రతిమల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. తీపర్రు, అజ్జరం, కొత్తపల్లి అగ్రహారం, ముక్కామల గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు.సంగీత వాయిద్యాల నడుమ ఆకర్షణీయమైన బుట్టబొమ్మల నృత్యాలతో ఈ ఊరేగింపులు నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు వినాయకునికి పూజలు నిర్వహించుకున్నారు.

తాళ్లపూడి మండలంలో : గణపతి నవరాత్రి ఉత్సవాలు మండలంలో వైభవంగా జరుగుతున్నాయి. చవితి వేడుకల్లో భాగంగా మూడో రోజు ఆయా పందిళ్లలో ఆదివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తాళ్లపూడి, తాడిపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు, పెద్దేవం, పోచవరం, గజ్జరం, అన్నదేవరపేట, మలకపల్లి, తిరుగుడుమెట్ట, రావూరుపాడు, ప్రక్కిలంక గ్రామాలలో ఆయా కమిటీ నిర్వాహకులు వినాయక ప్రతిమలకు నిత్య పూజలు జరిపారు. తాళ్లపూడి సాయిబాబా ఆలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దనరావు ఆధ్వర్యంలో ఆదివారం మంత్రపుష్పాలతో పూజలు, నిమజ్జనాలు జరిపారు. విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి పురవీధుల్లో కమిటీ సభ్యులు ఘనంగా ఊరేగించారు. చవితివేడకను పునస్కరించుకుని అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం భారీ అన్నసమారాదన ఏర్పాట చేశామని భక్తులంతా అన్నసమారాధనలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఎల్లా కుమారస్వామి తెలిపారు.

చవితి వేడుకల్లో పోలీసుల గస్తీ..

వినాయక చవితి వేడుకల సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఎస్‌ఐ కె.అశోక్ కుమార్ కమిటీలకు సూచించారు. ఈ మేరకు గ్రామాల్లో సిబ్బందితో గస్తీ నిర్వహించారు.



ఖండవల్లిలో ట్రాక్టర్‌పై ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కమిటీ నిర్వాహకులతో చర్చించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ దీపాలంకరణలతో ప్రమాదాలు జరగకుండా ఎలక్ట్రీషియన్‌లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మైకుసిస్టమ్‌లు వినియోగించాలని, సంప్రదాయ పద్ధతిలో వేడుకను జరుపుకోవాలని ఆయన కమిటీ నిర్వాహకులకు తెలిపారు.

పైడిమెట్ట ప్రధాన రోడ్డు అధ్వానం..

పైడిమెట్ట(తాళ్లపూడి) : ఇటీవల కురిసిన వర్షాలకు ఎస్సీ పేటలలో రహదారులు ఛిద్రంగా మారాయి. పైడిమెట్ట ప్రధాన రహదారిలో డ్రెయినేజీలు అధ్వానంగా తయారవడంతో వర్షపునీటితో మురుగు కలిసిపోయి రహదారి పైకి చేరుతోంది.. ఈ రహదారి మీదుగా వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై మురుగు నిలిచిపోవడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు వెళ్తుంటే రోడ్లపై మురుగు ఇళ్లపైకి పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర దుర్గంధంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని వాపోతున్నారు. ఈ రహదారిలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఉన్నాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి డ్రెయినేజీ, సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.



రోడ్డుపైకి చేరిన మురుగు నీరు

స్థలాలు పూడ్చి వదిలేశారు..



ఖాళీగా వదిలేసిన లంకమాలపల్లిలోని ఇందిరమ్మ స్థలాలు

పెరవలి : ఖండవల్లి శివారు లంకమాలపల్లి గ్రామంలో సుమారు ఐదేళ్ల క్రితం ఇందిరమ్మ కాలనీ స్థలాలను లబ్ధిదారులకు కేటాయించారు.. ఇటీవల అధికారులు ఆ స్థలాలను పూడ్చారు. అయితే ఈ స్థలాలను పూడ్చి నెలలు గడుస్తున్నా వాటిని విభజించి ఎవరి స్థలం ఎక్కడుందో చూపలేదు.. ఈ కారణంగా గృహాలు నిర్మించుకునే అవకాశం లేకుండా పోయింది. అధికారులు స్పందించి ఎవరి స్థలం వారికి కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

పెరవలి : నరసాపురం-నిడదవోలు ఆర్‌అండ్‌బీ రహదారి కాపవరం గ్రామం వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. నరసాపురం నుంచి నిడదవోలు వైపు వెళ్తున్న కారు పెరవలి నుంచి పెనుగొండ వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలు కాగా ప్రైవేటు వాహనంలో తణుకు ఏరియా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్టు తెలిపారు. గాయపడినవారిలో ఒక గర్భిణి, ఒక చిన్నారి ఉన్నట్టు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

తాళ్లపూడి : జిల్లా వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సోమవారం సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం.ఎ.అన్సారీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా సంఘం ఆదేశాల మేరకు తాళ్లపూడి సంఘ అధ్యక్షుడు అప్పన రాజా ఆధ్వర్యంలో ప్రక్కిలంక రావిపాటి అన్నవరం కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ టి.రాజశేఖర్ హాజరవుతారని అన్నారు. ఆయనతో పాటు నిడదవోలు సీటీవో, జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు జీవీఆర్ శంకర్, కొవ్వూరు ఆర్డీవో బి.శ్రీనివాస్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ విధానంపై అవగాహన కల్పిస్తారన్నారు. అవకాశాన్ని, ప్రజలు, విద్యార్థులు, వ్యాపారులు, రైస్‌మిల్లర్లు తప్పక వినియోగించుకోవాలన్నారు.

విద్యార్థులకు కోడిగుడ్ల పంపిణీ

కొవ్వూరు : జనసేన అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అభిమానులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కొవ్వూరు నియోజకవర్గం జనసేన ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరిస్సా హోంలో విద్యార్థులకు ఆదివారం కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అభిమానులు మాట్లాడుతూ తమ అభిమాన హీరో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులు పాటు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అభిమాన సంఘ నాయకులు తెలిపారు. మదర్ థెరిస్సా హోమ్‌లోని విద్యార్థులకు కోడిగుడ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండలానికి చెందిన జనసేన అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు కోడిగుడ్లను పంపిణీ చేస్తున్న అభిమానులు





కొవ్వూరు రైల్వే సమాచారం..

రైలు నంబర్ -	బండి పేరు -	సమయం
●విజయవాడ వైపు...		
57230	మచిలీపట్టణం-నరసాపురం (పా)	00.14
57272	రాయగడ - విజయవాడ(పా)	01.38
17449	పూరీ -తిరుపతి (ఎక్స్)	03.38
17481	బిలాస్‌పూర్-తిరుపతి (ఎక్స్)	03-38
67262	రాజమండ్రి - విజయవాడ (పా)	04-02
77242	రాజమండ్రి - భీమవరం(పా)	04-43
57232	కాకినాడ పోర్ట్- విజయవాడ (పా)	06-27
57322	రాజమండ్రి - నరసాపురం(పా)	08-16
57258	కాకినాడ పోర్ట్ -తిరుపతి(పా)	09-32
17240	సింహాద్రి(ఎక్స్)విశాఖ-గుంటూరు	10-52
77238	రాజమండ్రి-భీమవరం(పా)	12-33
57226	విశాఖపట్టణం-విజయవాడ(పా)	13-56
13351	బొకారో ధన్‌బాద్-అలెప్పీ (ఎక్స్)	13-29
17644	సర్కార్ కాకినాడ ఫోర్-చెన్నై ఎగ్మోర్	16-01
17488	తిరుమల విశాఖపట్టణం - తిరుపతి(ఎక్స్)	17.32
67299	రాజమండ్రి -విజయవాడ(పా)	17-32
12737	గౌతమి (ఎక్స్) కాకినాడ పోర్ట్ - సికింద‌రాబాద్	21.52
విశాఖపట్టణం వైపు...		
5727	విజయవాడ - రాయగడ (పా)	00-17
57229	మచిలీపట్టణం-నరసాపురం (పా)	2.05
12738	గౌతమి సికిందరాబాద్ -కాకినాడ పోర్టు	5.10
17487	తిరుమల (ఎక్స్) తిరుపతి-విశాఖ	5.32
17643	సర్కార్ చెన్నై ఎగ్మోర్ - కాకినాడ పోర్ట్	7.09
67300	విజయవాడ-రాజమండ్రి(పా)	8.21
77237	భీమవరం - రాజమండ్రి(పా)	9.26
13352	బొకారో అలెప్పీ-ధన్‌బాద్-టాటానగర్	9.42
57225	విజయవాడ-విశాఖ(పా)	11.50
17239	సింహాద్రి(ఎక్స్) గుంటూరు -విశాఖపట్టణం	12.47
57321	భీమవరం - రాజమండ్రి(పా)	16.28
57257	తిరుపతి - కాకినాడ పోర్టు	17.42
57231	విజయవాడ - కాకినాడ పోర్టు (పా)	20.08
67261	విజయవాడ - రాజమండ్రి (పా)	21.28
77241	భీమవరం - రాజమండ్రి(పా)	22.49
17480	తిరుపతి -పూరీ (ఎక్స్)	23.26
17482	తిరుపతి -బిలాస్‌పూర్ (ఎక్స్)	23.26

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	అర్జున్ రెడ్డి
వెంకట్రామా	ఆనందో బ్రహ్మ

చల్లంగ చూడయ్య గణపయ్య!

కొవ్వూరు టౌన్ : వినాయక చవితిని పురస్కరించుకుని కొవ్వూరు పట్టణ, మండలంలో ఏర్పాటు చేసిన చవితి పందిర్లలో ఆదివారం మూడవ రోజు గణనాథుడు విశేష పూజలందుకున్నారు. స్థానిక బాబూజీ నగర్ రాజ్‌భవన్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని పశివేదలలో తాడిచెరువులో వినాయకుడిని అభయాంజనేయస్వామి రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా గోష్పాద క్షేత్రానికి చేరుకుని గోదావరిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపు కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరపనేని చలపతి, కార్యదర్శి కంఠమని రామకిషోర్, కంఠమణి సుబ్బారావు, పరిమి నర్శింహరావు, ముత్యాల రామకృష్ణ, గిరిజా సత్యకుమారి, మహిళలు అపార్ట్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.



గణపతిని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం



12వ వార్డులో సరస్వతి పూజ

పట్టణంలోని 12వ వార్డులో ఏర్పాటు చేసిన నవరాత్రి గణపతి గణపతి వేడుకల్లో భాగంగా సరస్వతి పూజ నిర్వహించారు. నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చిన్నారులచే సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు పాల్గొని గణపతికి పూజలు నిర్వహించారు.

చోడేశ్వరుడికి లక్ష బిల్వార్చన

కొవ్వూరు టౌన్ : పాతూరు పార్వతీ సమేత ఉమా చోడేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. పట్టణానికి చెందిన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పమ్మి రవిబాబు, కల్యాణి దంపతులు ఆదివారం చోడేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవరకొండ సాయి ప్రసాద్, కేతవరపు భాను పర్యవేక్షణలో ఉదయం నుంచి గణపతి పూజ, స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, పార్వతీదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం దేవతా మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి నీరాజన మంత్ర పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమంలో దర్భా అప్పల నర్శింహమూర్తి, వారణాశి వీరభద్రరావు, వైవీఎస్ కామేశ్వరరావు,పి.సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.



ఉమా చోడేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

నేడు ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు టౌన్ : సోపానం పథకం రుణాల పంపిణీలో భాగంగా విజయబ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న 63 మంది అభ్యర్థులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తమ ఆధార్, రేషన్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

మండల పరిషత్ పరిధిలో..మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 9గంటల నుంచి బ్యాంక్ ఆఫ్ ఇండియా దొమ్మేరు, నందమూరు, పెనకనమెట్ట గ్రామాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఎ.రాము తెలిపారు.



పూర్వ విద్యార్థి సమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొవ్వూరు టౌన్ : ఆంధ్ర గీర్వాణ విద్యా పీఠంలో పూర్వ విద్యార్థి సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఆంధ్ర గీర్వాణ విద్యా పీఠంలో సంస్కృత కళాశాలలో విద్యార్థి గణపతి నవరాత్రిని పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గతంలో కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఈ సమావేశానికి హాజరై విద్యార్థి గణపతిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం తమ స్నేహితులతో గత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా దోర్భల ప్రభాకరశర్మ మాట్లాడుతూ ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం స్థాపించిన నాటి నుంచి మొదటి ఆదివారం పూర్వ విద్యార్థి సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మేళనానికి కళాశాల పూర్వ విద్యార్థులు హైజరై వారు రచించిన గ్రంథాలను ఆవిష్కరించడంతోపాటు కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు అనిపిండి చక్రధరరావు, తుట్టగుంట బైరవమూర్తి, గాడేపల్లి కృష్ణమూర్తి, కంభంపాటి రామకృష్ణ బ్రదర్స్, ఆర్.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.



కాకినాడ ఎన్నికల ప్రచారంలో డప్పు కొడుతున్న మంత్రి జవహర్

టీడీపీ పాలనలోనే మాదిగలకు గుర్తింపు

కొవ్వూరు : టీడీపీ ప్రభుత్వ పాలనలో మాదిగలకు తగిన గుర్తింపు వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. కాకినాడ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మాదిగ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ వైసీపీలో దళితులకు గుర్తింపు లేకుండా చేసిన జగన్ వారి సంక్షేమానికి పాటు పడతామని చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే దళితులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రధానంగా మాదిగల్లో చర్మకారులు, డప్పు కళాకారులకు పింఛన్‌లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంత్రి వెంట మండలానికి చెందిన పసలపూడి బోసి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం..

పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు కాకినాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని 47వ వార్డులో బీజేపీ నాయకులు పరిమి రాధ, మాజీ పట్టణ అధ్యక్షుడు పిల్లలమర్రి మురళీకృష్ణ, పిక్కి నాగేంద్ర తదితరులు టీడీపీ, బీజేపీ నాయకులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించి ఓట్లను అభ్యర్థించారు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేసి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతు అందించాలన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కొవ్వూరు : రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు అనారోగ్యంతో బాధపడకూడదని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహకారం అందజేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ అన్నారు. ఆదివారం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కులను నలుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతీ పేద వాడికి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ వైద్యసేవా పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. దానిలో వైద్యం అందని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహకారం అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ బూరుగుపల్లి వీరరాఘవులు, పొట్రు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కె.ఎస్.జవహర్

ఆంధ్రజ్యోతి
నిడదవోలు టౌన్
4
సోమవారం 28 ఆగస్టు 2017
| నిడదవోలు | నిడదవోలు టౌన్ | నిడదవోలు రూరల్ |





ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారు

కోటసత్తెమ్మకు ప్రత్యేక పూజలు

నిడదవోలు : తిమ్మరాజుపాలెంలో ఉన్న కోట సత్తెమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై,ధూపహారతి, నిత్యార్చన, లలితా పారా యణం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక, ఉచిత దర్శనం, క్షీర, మహా నివేదన చేశారు. అమ్మవారికి ఆదివారం ఒక్కరోజు రూ.74వేలు ఆదాయం వచ్చిందని, తొమ్మిది అంతస్తుల రాజగోపుర నిర్మాణానికి భక్తులు విరాళాలు అందజేయవచ్చని ఆలయ ఈవో పాతూరి లోకేశ్వరి తెలిపారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

నిడదవోలు : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో సోమవారం వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, సమయానికి హాజరు కావాలని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.

సమిశ్రగూడెంలో ఇంటర్వ్యూలు..

నిడదవోలు రూరల్ : స్వయం ఉపాధి సోపానం రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కోరుమామిడి అధికారులచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మండల ప్రజాపరిషత్ అధికారి అబ్బిరి ఆంజనేయులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన పత్రాలతో హాజరుకావాలని ఆంజనేయులు తెలిపారు.

పొలాలు బీళ్లు..

కాల్వల్లోకి రాని నీళ్లు - రైతుల్లో నెలకొన్న ఆందోళన

అధికారులు చర్యలు చేపట్టాలని రైతుల వేడుకోలు

కోరుమామిడి (నిడదవోలు రూరల్) : బీడు పొలాలను సస్యశ్యామలం చేసేందుకు కోట్లు వెచ్చించి తవ్విన కాల్వల్లో నీరు పారక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు మండలంలో డెల్టా, మెట్ట ప్రాంతాల్లో రైతులు పంటలను సాగుచేస్తుంటారు. అత్యధిక రైతులు డెల్టా ప్రధాన కాల్వ ద్వారా వచ్చే సాగునీరును ఉపయోగించి పంటలు పండిస్తుండగా కోరుమామిడి, తాడిమళ్ల, కాటకోటేశ్వరం, అమ్మేపల్లి తదితర మెట్ట ప్రాంతాల్లో బోరు వ్యవసాయం చేస్తుంటారు. సాగు ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ నివారణకుగాను 2005 లో తాడిపూడి ఎత్తిపోతల పథకం ప్రారంభించారు.తాడిపూడి కాల్వకు అనుబంధంగా పలు ఉప కాల్వలు నిర్మించారు. నిర్మాణ లోపంతో పాటు కాల్వల్లో పూడిక పనులు నిర్వహించడంలేదు. దాంతో సాగు నీరందక పొలాలు బీళ్లుగా మారుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.



తాడిపూడి కాల్వ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కోరుమామిడి రైతులు



పూడుకుపోయిన కాల్వ

బోర్లు వేయడానికి అనుమతి లేదు.. కాల్వ నీరు రాదు..

తాడిపూడి కాల్వ పరివాహక ప్రాంతాల్లో బోరు వేయకూడదనే నిబంధనలు ఉండడంతో కాల్వల నుంచి నీరు ర, బోరు వేయక రెంటికీచెడ్డ రేవడిలా మారిందంటూ రైతులు వాపోతున్నారు. కాల్వ చెంతనే ఉన్నా నీరందక బీరువాడిన పొలాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాడిపూడి కాల్వ నుంచి ఉపకాల్వ ద్వారా కోరుమామిడి నుంచి ఆవ చెరువు వరకు సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరందించాల్సి ఉంది. అయితే మేదిపల్లి వద్ద గట్లు ఎత్తుగా ఉండడంతో నీరు రావటంలేదు. కాల్వ వంపులు తిరిగి ఉండడంతో ప్రవాహవేగం తగ్గి శివారు పొలాలకు నీరందడం లేదు. దాంతో పాటు పరివాహక ప్రాంత రైతులు స్థానిక పొలాల్లోని చెత్తను కాల్వలోనే వేయడం, అధికారులు పూడిక తీత పనులు నిర్వహించకపోవడంతో సాగు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. అమ్మేపల్లిలోని రేవళ్ల వద్ద స్థానిక రైతులు గట్లు తొలగించడంతో సాగునీరందడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తాడిపూడి ఎత్తిపోతల పథకం ఎం8 కాల్వ ద్వారా సాగునీరందించి బీడు పొలాలను సస్యశ్యామలంగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

సాగునీరు ఇవ్వరు.. బోరు వేయనివ్వరు



ఉండవల్లి రాధాకృష్ణ, రైతు

ఎం-8 కాల్వ నిర్మాణంలో పలు లోపాలతో శివారు పొలాలకు నీరందక పొలాలు బీడువారిపోతున్నాయి. ఎండుతున్న పొలాలను రక్షించుకునేందుకు మోటారు వేసుకోవాలన్నా నిబంధనలు అడ్డంకిగా మారాయి. సాగునీరందక రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారు. అధికారులు స్పందించి శివారు ప్రాంతాలకు నీరందించాలి.

పూడిక తీయరు.. రైతుల గోడు వినరు



మద్దాల వెంకట్రావు, రైతు

కాల్వ చెత్త, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. పూడిక పనులు చేయకపోవడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది. ఎగువ ప్రాంతాలకు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పంటపొలాలకు నీరందించాలి.



ప్రశంసా పత్రం అందజేస్తున్న రవికుమార్

'యోగాతో సంపూర్ణ ఆరోగ్యం'

నిడదవోలు : యోగా నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్తపల్లి రవికుమార్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల ఆవరణలో గాంధీనగర్ వాకర్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని క్లబ్ అధ్యక్షుడు ఉప్పులూరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో వాకర్స్ క్లబ్ సభ్యుడు అముజాల శ్రీనివాస్ ప్రథమ బహుమతి సాధించడంతో రవికుమార్ మెడల్‌ను అందజేసి ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. వాకర్స్‌క్లబ్‌లు ఆరోగ్య పరిరక్షణతో పాటుగా సామాజిక సేవా కార్యాక్రమాల్లో తమ వంతు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాదెళ్ల శ్రీనివాసరావు, కోశాధికారి శివరామకృష్ణ, జిల్లా కార్యదర్శి ఎస్.కృష్ణమూర్తి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నిడదవోలు : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గుండె వ్యాధుల పరీక్షా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కిమ్స్ హాస్పిటల్స్ చీఫ్ కార్డియాలజిస్ట్,ప్రముఖ సర్జన్ ఎన్.ఎస్.రామరాజు అన్నారు. ఆదివారం నిడదవోలులోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధుల పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హాజరైన రామరాజు మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్య సేవలను లయన్స్ క్లబ్ ఉచితంగా అందుబాటులోకి తీసుకొస్తోందని, వీటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు.కార్యక్ర మంలో అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మున్నా, ట్రెజరర్ గారపాటి ప్రసాద్, కొత్తపల్లి రవికుమార్, కేవి ఆచార్యులు, బి.గోపాలకృష్ణ పాల్గొన్నారు.



రోడ్లపై వదిలేసిన చెట్ల కొమ్మలు

రోడ్లపైనే చెట్ల కొమ్మలు..

నిడదవోలు : ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారులు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. నిడదవోలులో ప్రధాన రహదారుల్లో విద్యుత్ వైర్లకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను శనివారం విద్యుత్ శాఖాధికారులు తొలగించారు. ఆ చెట్ల కొమ్మలను ఎక్కడికక్కడ వేయడంతో మెయిన్‌రోడ్డు అంతా అపరిశుభ్రంగా మారింది. శని, ఆదివారం మెయిన్ రోడ్డుపై చెట్ల కొమ్మలను అలాగే వదిలేశారు.. అధికారులు స్పందించి చెట్ల కొమ్మలను తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.



నినాదాలు చేస్తున్న ఐఎఫ్‌టీయూ సంఘ నాయకులు

సమస్యలపై కార్మికులు పోరాడాలి

సంఘ నాయకుల పిలుపు

నిడదవోలు : కార్మిక శాఖ అధికారులు కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అనుబంధ సంస్థ వెల్డింగ్, ఐరన్ డిజైనింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షుడు తీపర్తి వీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రీష్మకుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు నెలల తరబడి సభ్యత్వ గుర్తింపు కార్డులు, వివిధ పరిహారాలు మంజూరు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానే సత్యనారాయణ, బసవ సత్యనారాయణ, గాలి గనిరాజు, సూర్య ప్రకాష్, కాసా సత్యప్రసాద్, రత్నాజీ, పట్టాభి త్రిమూర్తులు, కండవల్లి రాము పాల్గొన్నారు.

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక



స్టూడెంట్ వాయిస్



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

కూనపరెడ్డి చంద్రశేఖర్, ఎంసీఏ విద్యార్థి, నరసాపురం

ఉన్నత చదువులు చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. అయితే చాలా మందికి వీటి గురించి అవగాహన లేదు. అమెరికా చదువులకు వెళ్లాలంటే ఆర్థిక సాయం చేస్తున్నారు. పోటీ పరీక్షలు రాసే వారి కోసం స్టడీ సెంటర్లు నిర్వహిస్తున్నారు. అయితే ఇవి ఎక్కడ ఉన్నాయి... రుణాలు ఎవరికి వర్తిస్తాయి, ఎలా పొందాలి అనే విషయాలపై చాలా మందికి తెలియదు. కావున కళాశాలల్లోనే వీటిపై అవగాహన కల్పించాలి. అప్పుడే విద్యార్థులు లబ్ధి పొందగలరు.

● నరసాపురం రూరల్

బీచ్‌లో పర్యాటకుల సందడి

మొగల్తూరు: ఉదయం నుంచి ఆకాశం మబ్బులతో నిండి, చిరుజల్లులు పడుతున్నా ఆదివారం పర్యాటకులు పేరుపాలెం బీచ్‌కు తరలివచ్చారు. కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు వరుసగా సెలవు దినాలు కావడంతో యువత పెద్ద ఎత్తున బీచ్‌కు తరలివచ్చారు. వాతావరణం అనుకూలంగా లేకున్నా, అమావాస్య కారణంగా సముద్రం పోటు ప్రభావంతో అలలు ఎగసి పడుతున్నా సముద్ర స్నానం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. సముద్ర స్నానం అనంతరం తీరంలో ఆలయాలను సందర్శించుకున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి



తొమ్మిదో వార్డులో సరఫరా అయిన బురదనీరు

బురదనీరే తాగునీరు..!

నందమూరి కాలనీలో తాగునీటి వెతలు

గత కొన్ని రోజులుగా కలుషిత నీటి సరఫరా

పైపులైన్ల లీకేజీయే కారణం?

నరసాపురం టౌన్: పట్టణంలోని నందమూరికాలనీలో మళ్లీ తాగునీటి సమస్య తలెత్తింది. కొద్ది రోజుల క్రితం నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ట్యాంకర్లతో పంపిణీ చేశారు. చివరికి సమస్య పరిష్కారం అయినప్పటికీ అది మూడునాళ్ళ ముచ్చటిగానే మిగిలింది. ప్రస్తుతం ఈ ప్రాంతానికి సరఫరా అవుతున్న నీరు పూర్తిగా కలుషితంగా మారింది. మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసే నీరు మురికిగా వస్తోంది. దీంతో ఈ నీటిని తాగలేక ప్రజలు మంచినీటి టిన్నులను కొనుగోలు చేసుకుంటున్నారు. కొందరు వాటర్ వర్క్స్ దగ్గర నుంచి సైకిళ్లు, మోటార్ సైకిళ్లపై తెచ్చుకుంటున్నారు. కొత్తగా వేసిన పైప్‌లైన్లు లీకేజీలకు గురి అవ్వడం వల్లే మురుగునీరు వస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

లీకేజీలను అరికట్టాలి : పెమ్మాడి శ్రీదేవి, 9వ వార్డు కౌన్సిలర్



గత కొన్ని రోజులు వార్డులో మురికినీరు సరఫరా అవుతోంది. కొత్తగా వేసిన పైప్‌లైన్లు అక్కడక్కడ లీకేజీలు అవ్వడం వల్లే ఈ సమస్య తలెత్తింది. వీటిని అరికట్టాలి. అప్పటి వరకు వార్డుకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాలి.

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



డాక్టర్ మురళిని సన్మానిస్తున్న పీఎంపీలు, ఆర్ఎంపీలు

నరసాపురం: దీర్ఘకాలిక వ్యాధులు, వ్యాక్సిన్, అంటు రోగాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పీఎంపీలు, ఆర్ఎంపీలు కృషి చేయాలని పట్టణ ఐఎంఏ మాజీ అధ్యక్షుడు బళ్ళ మురళీ పిలుపునిచ్చారు. ఆదివారం వైఎన్ కళాశాల ఆడిటోరియంలో పీఎంపీ, ఆర్ఎంపీల అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ నాటు వైద్యంపై ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టేందుకు ప్రయత్నించాలన్నారు. సంఘం మండల అధ్యక్షుడు కనకం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

సంఘం అధ్వర్యంలో డాక్టర్ మురళీని సన్మానించారు. పీఎంపీ సంఘ నాయకులు సుగుణరావు, నాగేశ్వరరావు, సుబ్బరాజు, జ్యోతి, సువార్త, చంద్రిక, హరినాథరావు, సతీష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కంచాలపై శబ్దం చేస్తూ కాపు నాయకుల నిరసన

కాపు నాయకుల నిరసన

నరసాపురం టౌన్: కాపు ఉద్యమ నేత ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో కాపు సంఘం అధ్వర్యంలో కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. కొద్దిసేపు రాస్తారోకో చేశారు. అనంతరం మానవహారం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘ నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సురేష్, పట్టణ అధ్యక్షులు తమ్మిశెట్టి బాబ్జీ మాట్లాడుతూ ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని మాత్రమే ముద్రగడ డిమాండ్ చేస్తున్నారన్నారు. దీన్ని కమిషన్ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. తక్షణం కాపుల్ని బీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సంఘం నాయకులు కోటిపల్లి బ్రహ్మానందం, బళ్ళ వెంకటేశ్వరరావు, కారిచర్ల ఈశ్వర్‌రావు, గుగ్గిలపు మురళీ, తోట శ్రీధర్, తోట తాతాజీ, మేడిద రాము, అధికారి ఏసు, కోటిపల్లి దొరయ్య తదితరులు పాల్గొన్నారు.



వనుములమ్మ ఆలయం వద్ద శివపార్వతులతో వినాయకుడు



పొన్నపల్లిలో మంచుకొండలపై దేవతామూర్తుల సెట్టింగ్

జైజై గణేశా..

మూడో రోజు గణనాథునికి ప్రత్యేక పూజలు

నరసాపురం టౌన్: చవితి వేడుకలు మూడో రోజు ఆదివారం కూడా ఘనంగా నిర్వహించారు. సెలవు దినం కావడంతో ఎక్కువ మంది భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పందిళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని చోట్ల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. విద్యార్థులతో సరస్వతి పూజలు చేయించారు. పట్టణంలోని రుస్తుంబాద వినాయకుడ్ని కమిటీ సభ్యులు పండ్లతో అలంకరించారు. ఇటు పొన్నపల్లిలో మండపం వద్ద ప్రత్యేక సెట్టింగ్ వేశారు. ఇందులో హిమలయ పర్వతాలపై దేవతా మూర్తులు కొలువైనట్లుప్రదర్శించారు. ఇదే మండపం వద్ద వేంకటేశ్వరస్వామి ప్రతిమను ఏర్పాటు చేసి సెట్టింగ్ వేశారు. దీనికి ఏడు ద్వారాలను ఏర్పాటు చేశారు. ఇక టేలర్‌పేటలోని రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద సరస్వతి పూజా నిర్వహించారు. విద్యార్థులతో పూజలు చేయించారు. టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్‌లో వనువులమ్మ ఆలయం వద్ద శివ పార్వతుల నడుమ గణనాథుని విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అలరించిన నృత్యాలు...

ఉత్సవాల్లో భాగంగా పాతబజార్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆదిపరాశక్తి నృత్యనికేతన్‌కు విద్యార్థుల శాస్త్రీయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కమిటీ తరుపున విద్యార్థుల్ని ఛైర్‌పర్సన్ రత్నమాల, టైలర్‌హైస్కూల్ కరస్పాండెంట్ పోతుల జగన్లు అభినందించి షీల్డులు అందించారు. నాట్యాచారిణి అనంతలక్ష్మిని సన్మానించారు.



సరస్వతీ పూజ చేస్తున్న విద్యార్థులు



షీల్డులు అందిస్తున్న ఛైర్‌పర్సన్ రత్నమాల



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న పవన్ అభిమానులు

పవన్ కల్యాణ్ అభిమానుల సేవా కార్యక్రమాలు

నరసాపురం టౌన్: జనసేన అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు వారం రోజుల ముందు నుంచే ప్రారంభించారు. ఆదివారం పట్టణంలోని అంధుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సీతారాంపురం సొసైటీ డైరెక్టర్ పులపర్తి ప్రతాప్ విచ్చేశారు. కార్యక్రమంలో అభిమానులు కొండేటి నాగశ్రీను, కూనపరెడ్డి రామకృష్ణ, చెన్నంశెట్టి నాగు, నల్లి ప్రసాద్, సలీమ్, అడ్డల రమేష్, కర్ర సూర్యతేజ, ముత్యం, పోలిశెట్టి సాంబ, యూ రాంబాబులు పాల్గొన్నారు.

స్టూడెంట్ వాయిస్



క్రమశిక్షణతో చదవాలి

బి. మానస, విద్యార్థిని, పాలకొల్లు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవడం ద్వారా మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు. జ్ఞానంతో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తు బంగారుబాటగా తీర్చిదిద్దుకోవచ్చు. తరగతి గదుల్లో బోధన అంశాలను ఇంటి వద్ద కూడా మననం చేసుకోవాలి. తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలి. తోటి విద్యార్థుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి. పోటీతత్వాన్ని పెంచుకుని చదవాలి. అంతేగాని ఈర్ష్య, అసూయలు పనికిరావు.

● పాలకొల్లు అర్బన్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	లై
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక



ఏవీఎస్ఎన్ కాలనీ లక్ష్మి గణపతి ఆలయంలో భక్తుల పూజలు



4వ వార్డు ఉత్సవాల్లో గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

గణనాథులకు ప్రత్యేక పూజలు.. హోమాలు

పాలకొల్లు అర్బన్: పట్టణంలో పలు ప్రాంతాల్లో గణపతి ఉత్సవాల పందిళ్ళలో మూడో రోజు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఏవీఎస్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పండితులు కలగ శివ నేతృత్వంలో భక్తులు స్వామివారికి అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించారు. అదే విధంగా 4వ వార్డు త్యాగరాజు భవనం వద్ద వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం పండితులు ఈరంకి కాశీ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. డైలీ మార్కెట్, బంగారు వారి చెరువు వద్ద, బ్రాడీపేట, హౌసింగ్ బోర్డు కాలనీ, రెల్లి వీధి, మావుళ్ళమ్మపేట, బ్రహ్మానందరెడ్డి కాలనీ, శాంతి నగర్, రాజీవ్‌నగర్, సుబ్బారాయుడు గుడి వీధి, బస్టాండ్, బంగారు షాపుల వద్ద, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాత్రిపూట పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



నూతనంగా ఎన్నికయిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులతో అధ్యక్షుడు కొప్పు సత్యనారాయణ

ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం

పాలకొల్లు అర్బన్: స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నూతన పాలకవర్గ సమావేశం ఆదివారం సంస్థ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షుడు కొప్పు సత్యనారాయణ అధ్యక్షత వహించి ఛాంబర్ కార్యవర్గాన్ని సభకు పరిచయం చేశారు. ఛాంబర్ గౌరవాధ్యక్షునిగా రైస్ మిల్లర్ వేగేశ్న రంగరాజు, అధ్యక్షునిగా కొప్పు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దేవరపు లక్ష్మీనారాయణ, కోశాధికారిగా నెలకుర్తి వెంకట సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా రేపూరి సూర్యనారాయణ, మెంటా వీర రాఘవులు, వట్టం గణేశ్వరరావు, భోగవిల్లి నాగభూషణం, కలిదిండి సూర్యనారాయణ రాజు, శీరం ఆనంద కృష్ణలు, కార్యదర్శులుగా రేపాక ప్రవీణ్‌భాను, కొరగింజల రవిశంకర్, బీవీవీ సత్యనారాయణ, బాలి ఏడుకొండలు, తెలనాకుల సురేష్‌బాబు, జల్లూరి రామలింగేశ్వరరావు (రాము), సహాయ కార్యదర్శులుగా పిల్లా సత్యనారాయణ, కంచర్ల రాంబాబు, కె జయప్రకాశ్‌నారాయణ, టివి సుబ్బారావు, ఎంఆర్‌వి ప్రసాద్, కొమ్ముల మురళీకృష్ణలను అధ్యక్షుడు కొప్పు సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు వివరాలను ఎన్నికల అధికారి కెవిఆర్ నరసింహారావు అందించారు.



జేవీవీ యువ విభాగం సభ్యులతో జన విజ్ఞాన వేదిక సభ్యులు

ప్రగతికి అడ్డొచ్చే ప్రతి అంశాన్ని...
ప్రతిఘటించాలి

పాలకొల్లు అర్బన్: మానవ ప్రగతికి అడ్డువచ్చే ప్రతి అంశాన్ని ప్రతిఘటించాలని జేవీవీ డివిజన్ కమిటీ గౌరవాధ్యక్షుడు పీజీకే గోఖలే సూచించారు. స్థానిక బీఆర్ఎంవీఎం హైస్కూల్లో ఆదివారం జనవిజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేవీవీ యువ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోఖలే యువ విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిత్తశుద్ధితో పని చేయాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి జె. రామలక్ష్మణరావు మాట్లాడుతూ యువతకు భవిష్యత్ మార్గనిర్దేశనం చేయడానికి, స్టడీ సర్కిల్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.

జేవీవీ యూత్ కమిటీ డివిజన్ అధ్యక్షునిగా ఎస్. పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జీఎస్ దుర్గా ప్రసాద్, కోశాధికారిగా యర్రా అన్వేష్, కార్యవర్గ సభ్యులుగా వి. యక్షిత్, బి. సందీప్, బి. ధర్మతేజ , సిహెచ్. దుర్గారావు, కె. వంశీకృష్ణ, ఎం. ఫణీంద్ర, కె. మహేశ్‌బాబు, కె. దుర్గా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు డివిజన్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్ ప్రకటించారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు కేవీ రాయపరాజు, వై అజయ్‌కుమార్, వి. శ్యామ్ సుందర రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి

విద్యాదానం మహోన్నతం
మునిసిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి


పాలకొల్లు: విద్యా చైతన్య సమాఖ్య సేవలు నిరుపమానమని మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి అన్నారు. స్థానిక బాలికల హైస్కూల్‌లో ఆదివారం విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు 3 నెలలు పాటు ఉచిత శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చైర్మన్ వల్లభు ప్రారంభించి మాట్లాడారు. విద్యాచైతన్య సమాఖ్య సేవలు స్ఫూర్తి దాయకమని సమాఖ్య సభ్యులైన ఉపాధ్యాయులు 8వ తరగతి చదివే ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు ఉపకార వేతన పరీక్షకు ఉచితంగా శిక్షణను ఇవ్వడం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సమాఖ్య కార్యదర్శి పోలిశెట్టి శ్రీశ్రీ మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా తమ సంస్థ ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందజేస్తుందని ఇప్పటి వరకు 185 మంది విద్యార్థులు ఉపకార వేతనానికి ఎంపకయ్యారని తెలిపారు. ప్రతిభా పురస్కారానికి ఎంపికైన ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం రూ. 24వేలు పారితోషకంగా అందిస్తుందని తెలిపారు. శిక్షణ అందిస్తున్న సంస్థ సభ్యులైన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆయన సభకు పరిచయం చేశారు. కార్యక్రమానికి సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

మదర్ సేవలు ఆదర్శం
వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్

పాలకొల్లు అర్బన్: మదర్ థెరిస్సా సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ పేదలకు, నిస్సహాయులకు తమవంతు సేవలందించాలని స్థానిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ అన్నారు. థెరిస్సా జయంతి సందర్భంగా ఆదివారం వాకర్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారిలో 13 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించారు. ఇంకా శ్రీరామ్‌పేటలోని 10 మంది వృద్ధులకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పీర్‌సాహెబ్, కోశాధికారి పీ ఉమాశంకరరావు, సభ్యులు పాల్గొన్నారు.



గుంపర్రులో పారుదల లేకుండా నిల్వ ఉన్న డ్రైనేజీ నీరు

కునుకు కరువు..
నిలిచిన మురుగుతో పెరుగుతున్న దోమలు

యలమంచిలి: మురుగునీటి పారుదల వ్యవస్థ లేక దోమలు విజృంభించి రాత్రిళ్ళు నిద్రలేకుండా చేస్తున్నాయని గుంపర్రు గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. వీధి వీధినా కుక్కలు, పందులతోపాటు దోమలు కూడా పెరిగి రోగాలకు కారకాలుగా మారుతున్నాయని వాపోతున్నారు. ఆరోగ్య సిబ్బంది వారంలో ఒక రోజు డ్రైడే నిర్వహించి మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఒక వేళ మురుగునీరు నిల్వ ఉంటే ఆ నీటిపై బ్లీచింగ్ చల్లించాలని పంచాయతీ సిబ్బందికి వైద్య సిబ్బంది తగు సూచనలు ఇచ్చేవారని కానీ ఆ కార్యక్రమం కనుమరుగైందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి సర్వే చేయడం వంటివి విస్మరించడంతో జ్వరాల బారిన పడతామేమో అని పలువురు వాపోతున్నారు. డ్రైనేజీలు నిర్మించి మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలని, బ్లీచింగ్ చల్లించాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైన్లు నిర్మించాలి

డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడానికి తగు నిధులు మంజూరు చేయాలి. మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలి. బ్లీచింగ్ చల్లించాలి, దోమల నివారణకు మలాథీయన్ స్ప్రే చేయాలి.

-జడ్డు బదరీ, గ్రామస్తుడు, గుంపర్రు

తాగునీరు ఇప్పించరూ...



ఇందిరమ్మ స్థలంలో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న దృశ్యం

కోనాయికోడు డ్రెయిన్ బాధితుల వేడుకోలు
విద్యుత్ సౌకర్యం లేదని ఆవేదన

మొగల్తూరు: ఇందిరమ్మ కాలనీలో పాకలు ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్న తమకు మంచినీటి సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. తాము మూడు దశాబ్దాలుగా మొగల్తూరు పంచాయతీ పరిధి కోనాయికోడు డ్రెయిన్‌పై నివాసం ఉంటున్నామని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో భాగంగా తమకు నాగదేవత ఆలయం వద్ద సేకరించిన స్థలంలో పట్టాలిచ్చారన్నారు. అయితే మొన్నటి వరకూ ఈ స్థలం చదునుగా లేకపోవడంతో డ్రెయిన్ గట్టునే నివాసం ఉన్నామని ఇటీవల డ్రెయిన్ ప్రక్షాళనలో భాగంగా తమ నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశించడంతో తాము ఉన్నపళంగా లే అవుట్‌లో కేటాయించిన స్థలాల్లో పాకలు వేసుకుని జీవిస్తున్నామన్నారు. విద్యుత్, మంచి నీరు వంటి కనీస సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంచాయతీ యంత్రాంగం స్పందించి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తే నివాసాలు ఏర్పాటు చేసుకున్న పది మంది కుటుంబాల వెతలు తీరతాయన్నారు. ప్రభుత్వం పక్కా గృహలు మంజూరు చేసి, విద్యుత్, డ్రైనేజీ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

కశ్యప పథకం గడువు పొడగింపు

పాలకొల్లు అర్బన్: బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కశ్యప పథకాన్ని సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడగించినట్టు కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య తనకు ఉత్తర్వులు అందించినట్టు పాలకొల్లు నియోజకవర్గ కో ఆర్డినేటర్ నిట్టల శైలజ తెలిపారు. ఆమె ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ ముందుగా ఈ పథకం ఆగస్టు 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని అయితే బ్రాహ్మణ కుటుంబాల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా వివిధ కారణాలతో భర్తలకు దూరంగా ఉంటున్న ఒంటరి మహిళలకు నెలకు రూ. 1000లు, వృద్ధాశ్రమంలో ఉంటూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ పొందుతున్న వారికి మరో రూ. 2 వేలు కలిపి కశ్యప పథకంలో అందజేయడం జరుగుతుందని ఇందుకోసం అర్హులైన వారు ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని శైలజ వివరించారు. ఇతర వివరాలకు నిట్టల శైలజ, బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఫోన్: 96763 58685లలో సంప్రదించాలని తెలిపారు.



గుడాల శ్రీరామ్మూర్తి (ఫైల్ ఫొటో)

సీపీఎం నాయకుడు...
గుడాల శ్రీరామ్మూర్తి హఠాన్మరణం

మొగల్తూరు: వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా, సీపీఎం నాయకుడిగా పేదల పక్షాన పోరాడిన గుడాల శ్రీరామ్మూర్తి (72) ఆదివారం సాయంత్రం హఠాత్తుగా మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. చిన్నతనం నుంచి కమ్యూనిస్ట్ భావాలు కలిగిన శ్రీరామ్మూర్తి అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. మొగల్తూరు సహకార సంఘానికి డైరెక్టరు గాను, పంచాయతీ వార్డు సభ్యునిగాను సేవలందించారు. ఈయన మృతి పట్ల ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, కొత్తపల్లి సుబ్బారాయుడు, సర్పంచ్ కలిదిండి స్వర్ణకుమారిబాయి, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, సీపీఎం నాయకులు కవురు పెద్దిరాజు, కొత్త విజయ్‌కుమార్, పొదిల కృష్ణమూర్తి, యడ్ల చిట్టిబాబు తదితరులు సంతాపం తెలిపారు.

నేడు 'మీ కోసం'కు అధికారులు హాజరవ్వాలి
ఎంపీడీవో ఆనందకుమార్

యలమంచిలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఆర్‌సీ ఆనందకుమార్ తెలిపారు. మీ కోసం కార్యక్రమంలో మండల ప్రజలు వారివారి సమస్యలను వినతుల రూపంలో సమర్పించుకుంటే ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



నిమజ్జనానికి తరలివెలుతున్న పేటపల్లం వినాయకుడు



నిమజ్జనోత్సవాల్లో బాలల కేరింతలు



వేలంలో లడ్డును రూ.20 వేలకు దక్కించుకున్న భక్తులు

ఘనంగా నిమజ్జనోత్సవాలు

మొగల్తూరు: వినాయక చవితి సందర్భంగా పలు కూడళ్ళలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను మూడవ రోజు కావడంతో ఆదివారం నిమజ్జనం చేశారు. స్థానిక పేటపల్లం, రాజ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద, కుక్కలవారితోట, పోతులవారిమెరక, సత్రవపాలెం, కోట, పడమటిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను విచిత్ర వేషధారణలు, యువకుల కేరింతలు, డ్యాన్స్‌లు, రంగులు చల్లుకుంటూ, బాణాసంచా కాలుస్తూ, బాజా భజంత్రీలతో గణనాథుని ఊరేగించి నిమజ్జనం చేశారు. స్థానిక పడమటిపాలెంలో చవితి పందిరలో ఏర్పాటు చేసిన లడ్డును అదే గ్రామానికి చెందిన గురుజు మాణిక్యాలరావు, శ్రీనివాస్‌లు రూ. 20 వేలకు దక్కించుకున్నారు.



ఎమ్మెల్యే మాధవనాయుడుతో చర్చిస్తున్న టీడీపీ నాయకులు

కాకినాడ ప్రచారంలో
తీర ప్రాంత టీడీపీ నేతలు

నరసాపురం టౌన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి నరసాపురం నియోజకవర్గం నుంచి టీడీపీ నేతల పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వారం రోజుల నుంచి ఎమ్మెల్యే మాధవనాయుడు 22, 23 డివిజన్లలో ప్రచారం చేస్తున్న విషయం విదితమే. ఆయనకు మద్దతుగా అదివారం తీర ప్రాంత టీడీపీ నాయకులంతా కాకినాడ చేరుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేతో సమావేశమై వార్డుల్లో పర్యటించారు. వీరిలో మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అకన సుబ్రమణ్యం, వీసీ పొన్నాల నాగబాబు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, మండెల కృష్ణంస్వామి నాయుడు, జక్కం శ్రీమన్నారాయణ, అంద్రాజు చల్లారావు, అంద్రాజు రామన్న తదితరులు ఉన్నారు.

నేడు ఆక్వా రైతులకు శిక్షణ

నరసాపురం రూరల్: మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలో సోమవారం ఆక్వా రైతులకు సాగుపై అవగాహన కల్పిస్తున్న ట్టు ఏడీఈ డాక్టర్ రమణ తెలిపారు. మూడు రోజుల పాటు ఎన్‌ఎఫ్‌డిబి అధ్వ ర్యంలో ఈ శిక్షణ తరగతులు ఉంటాయ న్నారు. తీర ప్రాంత అక్వా రైతులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

చురుగ్గా టూరిజం రెస్టారెంట్ పనులు

నరసాపురం టౌన్: లలితాంబ రేవులో ఏపీ టూరిజం అధ్వర్యంలో నిర్మిస్తున్న రెస్టా రెంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. సుమారు రూ. 40 లక్షలతో దీన్ని నిర్మిస్తున్నారు. ఈ రెస్టారెంట్ వద్ద ఒక బోటును కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదన టూరిజం శాఖ పరిశీలనలో ఉంది.



లలితాంబ రేవులో నిర్మిస్తున్న రెస్టారెంట్



ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

సెప్టెంబరు 17న 'మిలియన్ మార్చ్'ను
విజయవంతం చేయాలి

మొగల్తూరు: రాజధాని అమరావతిలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఎంపీసీపీఎస్ సేవా సంఘం జిల్లా కార్యదర్శి కరక సత్యనారాయణ కోరారు. ఆదివారం మొగల్తూరు యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని, పదవీ విరమణ అనంతరం రద్దుచేసిన పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ మిలియన్ మార్చ్‌ను జరపనున్నామని, ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ఉద్యోగులు తరలివచ్చి తమకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అలీ, డి. శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు కె బ్రహ్మయ్య, జి. స్వరూప్‌దత్, క్రాంతి సత్యనారాయణ, దేవదాసు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బండి ముత్యాలమ్మ ఆలయం కిటకిట

మొగల్తూరు: తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. జిల్లాలోని భక్తులతోపాటు సరిహద్దు జిల్లాలయిన కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుబడులైన ధూపహారం, కుంభ హారాలను అమ్మవారికి నివేదించారు. భక్తులకు కావల్సిన సదుపాయాలను ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ దాసరి అమ్మాజీ బాబి, ఈవో మోర్త మురళీ వీరభద్రరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు.

నిర్వాసితుల సమస్యలపై ధర్నా

బుట్టాయగూడెం : నిర్వాసిత కౌలు రైతుల సమస్యలపై సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నా, ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అఖిల భారత గిరిజన కౌలు రైతుల సంఘం నాయకులు కారం వాసు, మడకం చలపతిరావు పిలుపునిచ్చారు. బుట్టాయగూడెంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ముంపు మండలాలకు చెందిన గిరిజన నిర్వాసితులకు బుట్టాయగూడెం మండలంలో భూములు ఇచ్చారని, వాటికి సరిహద్దులు చూపలేదని అన్నారు. నిర్వాసితుల భూములను దళారులు తమ చేతుల్లో పెట్టుకుని కౌలు విషయంలో మోసం చేస్తున్నారని, రెవెన్యూ అధికా రులు స్పందించి సమస్యను పరి ష్కారించాలని డిమాండ్ చేశారు. కౌలు, సరిహద్దులు తదితర సమస్యల పరిష్కారానికై ధర్నా, ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు.

స్టూడెంట్ వాయిస్



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

జక్కుల భరత్, విద్యార్థి

"విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా అనేక పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకుల కొరత ఉంది. సబ్జెక్టు టీచర్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేవు. ఉన్న గదులు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా వసతి గృహాల సమస్యలపై దృష్టి సారించాలి."

● బుట్టాయగూడెం


రమణక్కపేట వద్ద రోడ్డుపై ఏర్పడ్డ గోతులు


దర్భగూడెం వద్ద వర్షం నీటితో నిండిన గోతులు

ఆదమరిస్తే అంతే సంగతి

- అధ్వానంగా జీలుగుమిల్లి - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి
- గోతుల్లో పడి గాయాలపాలవుతున్న ప్రయాణికులు

జీలుగుమిల్లి : వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో దారులు ఛిద్రంగా మారటం మామూలే. కానీ జీలుగుమిల్లి నుంచి జంగారెడ్డిగూడెం వరకు ఉన్న ప్రధాన రహదారిలో వెళ్లాలంటే కాస్త ఆలోచించి ప్రయాణం సాగించాల్సిందేనని ప్రజలు వాపోతున్నారు. ఆ దారిలో ప్రయాణించాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. నెల రోజుల క్రితం ఓ మాదిరి గోతులతో కన్పించిన రహదారి ఇటీవల కురిసిన వర్షాలతో అధ్వానంగా తయారయింది. జంగారెడ్డిగూడెం వాణిజ్య కేంద్రం కావటంతో ప్రతీ ఒక్కరూ ఏదో ఒక పని మీద ఈ గోతుల్ని దాటుకుని రావాల్సిందే. మరికొందరైతే ఏం పాపం చేసేమో ఈ దారిలో గోతుల్ని దాటాలంటే సప్త సముద్రాల్ని దాటినట్లే ఉందని వాపోతున్నారు. గోతుల్లో నుంచి బయట పడి సురక్షితంగా ప్రయాణికులు గమ్యస్థానాన్ని చేరే మార్గాన్ని సంబంధిత అధికారులు, పాలకులు చూపాలని, రోడ్డుపై గోతుల్ని పూడ్చి ప్రయాణికుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


గోతుల్లో వెళ్లడానికి అవస్థలు పడుతున్న ఆర్టీసీ బస్సు

పేకాట శిబిరంపై దాడి

టి.నర్సాపురం : పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ కె.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సింగరాయపాలెం గ్రామంలో జలగంపూడి వెంకట్రావుకు చెందిన తోటలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5600 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్.ఐ తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

టి.నర్సాపురం : నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.వరలక్ష్మి ఎంపికైంది. టి.నర్సాపురంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు కె.రఘునాథరెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన కె.వరలక్ష్మి 9.2 గ్రేడ్ పాయింట్లు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని తెలిపారు. విద్యార్థిని కె.వరలక్ష్మిని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు, మండల విద్యాశాఖాధికారి టి.రామ్మూర్తి, వైస్ ఎంపీపీ అద్దంకి జగ్గారావు, సర్పంచ్ జోసుబోయిన సోంబాబు, ఎస్ఎంసీ ఛైర్మన్ బళ్ళా వెంకన్నబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాకినాడలో టీడీపీదే విజయం

కొయ్యలగూడెం : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం మని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. రెండు రోజులుగా కాకినాడలో ప్రచారం చేస్తున్నామని ఆమె తెలిపారు. అన్ని వార్డులను టీడీపీ కైవసం చేసుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.


టి.నర్సాపురంలో ట్రాక్టర్‌పై ఊరేగుతున్న గణనాథుడు

లంబోధరునికి ప్రత్యేక పూజలు

బుట్టాయగూడెం : గణేష్ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజైన ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. సెలవు రోజు కావడంతో చిన్నలు, పెద్దలు పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కొత్తపేట నాలుగు కూడలి సెంటర్, పాత విజయబ్యాంకు సందు, కృష్ణాపురం తదితర చోట్ల ఉత్సవ కమిటీవారు ఏర్పాటు చేసిన విగ్రహాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తులు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. మూడో రోజు ప్రత్యేక పూజలు అనంతరం మేళతాళాలతో స్వామి వారిని ఊరేగించి పెద్ద విగ్రహాలను బయనేరులోను, చిన్న విగ్రహాలను పంటకాలువల్లోను, చెరువుల్లోను నిమజ్జనం చేశారు. స్వామివారిని వివిధ పార్టీలకు చెందిన నాయకులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

టి.నర్సాపురంలో...

టి.నర్సాపురం : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పత్యేక పూజలు నిర్వహించారు. టి.నర్సాపురం, గుర్వాయిగూడెం, ఏపీగుంట గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. టి.నర్సాపురం, తిరుమలదేవిపేట, వీరభద్రవరంలో వినాయక విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. పలుచోట్ల నిర్వహించిన అన్న సమారాధనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కొయ్యలగూడెంలో గరిక పూజల్లో పాల్గొన్న భక్తులు

పోలవరంలో..

పోలవరం : గణపతి నవరాత్రులను మూడో రోజు కూడా ఘనంగా నిర్వహించారు. ఏజెన్సీ, మైదానాలతో పాటు దళిత వాడల్లో కూడా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం గమనార్హం. పలుచోట్ల ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.

జీలుగుమిల్లిలో....

జీలుగుమిల్లి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు గ్రామాల్లో గణేశ్ నిమజ్జనలు జరిగాయి. తాటియాకులగూడెం పంచాయతీ ఉదయ్‌భాస్కర్‌కాలనీ, మద్య బర్రింకలపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల్ని తీన్‌మార్ డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనలు చేశారు. కార్యక్రమంలో నారం వీరభద్రస్వామి, కుంజా భీముడు, కారం జగదాంబ, పేరాబత్తుల రాంపండు, పేరాబత్తుల వీరరాఘవులు, బాలు పాల్గొన్నారు.

గణనాధునికి గరిక పూజలు

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చవితి ఉత్సవాల్లో ఆదివారం గరిక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో గరికలు తెచ్చి స్వామి వారిని పూజించి తమ కోరికలు నెరవేర్చాలని కోరుకున్నారు. గణనాధునికి గరికలంటే ఇష్టమని, అందుకే గరిక పూజలు చేస్తున్నామని భక్తులు తెలపారు.


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

పేద ప్రజలను ఆదుకోవాలి

కొయ్యలగూడెం : పేద ప్రజలను ఆదుకోవాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా విగ్రహం వద్ద ఆదివారం పేద వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ప్రతీ రోజూ ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. జనసేన నాయకులు, పవన్ అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేకల సత్యతేజ, నాని, శివాజీ, గణేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల పేర్లు నమోదులో అవకతవకలు

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే రెండో విడత గ్రామాల్లోని నిర్వాసితుల పేర్ల నమోదులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మైదాన ప్రాంతాల్లో ఉన్న వారి పేర్లు రాజకీయ పలుకుబడితో ఏజెన్సీ గ్రామాల్లో కూడా నమోదు చేయించుకున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీడూరు, కొండ్రుకోట, చల్లవరం తదితర గ్రామాల్లో పలువురు గిరిజనేతరులు తమ పలు కుబడిని ఉపయోగించి పేర్లు నమోదు చేయించుకున్నారని వారు తెలిపారు. సంవ త్సరం క్రితం గ్రామంలో లేని వారు ప్రస్తుతం ఇక్కడే ఉంటున్నామని రేషన్ కార్డు పొందారని, రెవెన్యూ అధికారులు కావాలనే కొంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారని, నిజమైన నిర్వాసితుల పేర్లు మాత్రం అధికారులు తప్పించారని గిరిజనులు ఆరోపించారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అనర్హుల పేర్లు తొలగించి అర్హుల పేర్లు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.



స్టూడెంట్ వాయిస్



విద్యా వ్యవస్థ మారాలి

జుత్తిగ వెంకట్, విద్యార్థి, కంతేరు

ఉపాధి కల్పించే విధంగా వృత్తి విద్యా కోర్సులు ఉండాలి. నవ్యాంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపన పెరిగితే యువతకు ఉపాధి లభిస్తుంది. డిగ్రీలు, ఇంజనీరింగ్ చేసిన వేలాది మంది యువత నిరుద్యోగులుగా ఉంటున్నారు. ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహకాలు ఇవ్వాలి. పరిశ్రమలు అవసరాలకు తగిన వృత్తి విద్యా కోర్సులను ఎప్పటికప్పుడు ఆధునీకరించి ప్రారంభించాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తేనే నిరుద్యోగిత తగ్గుతోంది.

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 19వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 28న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 20,21 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 28న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 20,21 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 28న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	అర్జున్ రెడ్డి
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	విఐపీ -2
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	అర్జున్ రెడ్డి

అత్తిలి :

వెంకట్రామ	వివేకం
కనకదుర్గ	జయ జానకి నాయక

సాయంత్రం అయిందంటే చాలు కడుపు నఖ నఖలాడుతోంది.. ఆ సమయానికి ఏదో ఒకటి కడుపులో పడేయాలని చూస్తాం.. వేడివేడిగా.. ఫాస్ట్ ఫాస్ట్‌గా వండి వడ్డించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కనిపిస్తోంది.. వెంటనే ఆగి కడుపులో పడేస్తాం.. అది తింటే ఆరోగ్యమేనా అంటే.. అనారోగ్యమని తెలిసినా.. ఏం చేస్తాం అలవాటైపోయింది.. తింటున్నారు.. అంతే ఫాస్ట్‌గా రోగాల భారిన పడుతున్నారు. దీనిలో భాగంగానే ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై స్పందించి పట్టణంలో అధికారులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై దాడులు చేశారు.. ఆ సెంటర్‌లో విక్రయించే పదార్థాలు చూసి అవాక్కయ్యారు.. వెంటనే సీజ్ చేశారు.. మరి తణుకులో ఆ ఒక్క సెంటరేనా.. ఏ సెంటర్ చూసినా ఇంతే.. ఆ సెంటర్లపై కూడా అధికారులు దాడులు చేస్తే ప్రజారోగ్యం కాపాడినవారవుతారు..



ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో హాట్..హాట్‌గా.. తనిఖీలు చేస్తున్న మునిసిపల్ అధికారులు (ఫైల్)

తింటే.. ఆసుపత్రికే!

అక్కడ తింటే అనారోగ్యమే - పట్టణంలో విచ్చలవిడిగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు - నాణ్యతకు చెల్లుచీటీ - రోగాల భారిన పడుతున్న ప్రజలు

తణుకు : బాగా వేగినట్టు కనిపించే జాయింట్లు.. న్యూడుల్స్ నూనెలో వేసి అటూ ఇటూ వేగిస్తుంటే వచ్చే వాసన.. విజిటబుల్ ఫ్రైడ్ రైస్ నుంచి చికెన్ ఫ్రైడ్ రైస్ వరకూ.. అతి తక్కువ ధరలు.. ఫుల్ కావాలంటే ఫుల్.. ఆఫ్ కావాలంటే ఆఫ్.. అన్నింటి కంటే మించి వేడివేడిగా లభించే ఫాస్ట్ ఫుడ్.. ఇంతకంటే ఏం కావాలి.. నోరారా ఆరగిస్తున్నారు.. రోగాలు కొనితెచ్చు కుంటున్నారు. బయటకు అందంగా కనిపించేలా అలంకరించి ప్రజలకు అమ్మేస్తున్నారు. దీంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. పట్టణంలో సుమారుగా ఇటువంటి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు 30 వరకూ ఉంటాయని సమాచారం. అక్కడ విక్రయించే పదార్థాలు నాణ్యతగా ఉంటాయా అంటే అదీ లేదు.. ఇటీవల అధికారులు దాడులు చేశారు.. ఒక షాపు సీజ్ చేశారు..

ఆరోగ్యంపై ప్రభావం..

పట్టణంలో ఫాస్ట్ ఫుడ్ కల్చర్ ఎక్కువైపోయింది. కనీసం ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు లేకపోవడం..ఆదాయం మెరుగ్గా ఉండడంతో ఎక్కడబడితే అక్కడ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నాశిరకం నూనెలు వాడడంతో పాటు వివిధ రకాల రంగులు వినియోగిస్తు న్నారు. అలాంటి వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలు తింటే జీర్ణకోశ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే ఆ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాడే కలర్స్ , న్యూడుల్స్ ఆరోగ్యానికి హాని చేస్తాయి.

నాణ్యతకు.. ఉండదు చోటు..

పట్టణంలో వీధి వీధికో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఉంది. ఇలా సుమారు 30 సెంటర్లు వరకూ ఉన్నాయి. సాయంత్రం అయిందంటే చాలు అన్ని సెంటర్లు కిటకిటలాడుతూనే ఉంటాయి. అక్కడ పదార్థాలు నాణ్యతగా ఉంటాయా అంటే అవకాశమే లేదు. ఎందుకంటే ఏ సెంటర్‌లో చూసినా ఎరుపు రంగు వేసిన జాయింట్లు తారసపడుతూనే ఉంటాయి. అవి తింటే ఆరోగ్యమా అంటే కానే కాదు.. అయినా కొనుగోలు దారులను ఆకర్షించడానికి వ్యాపారులు రకరకాల ఎత్తులు వేస్తున్నారు. అధికారులు ఇకనైనా సెంటర్లపై దాడులు చేసి నాణ్యతగా ఉండేలా చూడాల్సి ఉంది.

సెంటర్లపై తనిఖీలు చేస్తాం : డి.సాంబశివరావు, కమిషనర్



నాణ్యతా ప్రమాణాల్లేకుండా నడుపుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై తనిఖీలు చేస్తాం. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఖచ్చితంగా అనుమతులు పొంది ఉండాలి. అలా కాకుండా ఉంటే చర్యలు చేపడతాం. మునిసిపాలిటీ పరిధిలో ఫుడ్ ఇనస్పెక్టర్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఉన్న సిబ్బందితోనే తనిఖీలు చేస్తాం.



థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

తణుకు: మదర్ థెరిస్సా సేవ ఆదర్శనీయమని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు నాగేశ్వరరావు అన్నారు. థెరిస్సా జయంతిని పురస్కరించుకుని ఆదివారం సజ్జాపురంలోని శివాలయం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సంఘాధ్యక్షుడు డోల సింహాద్రినాయుడు, జిల్లా అధ్యక్షుడు బొడ్డు విక్టర్‌బాబు,డి.రాంబాబు, గౌరవాధ్యక్షుడు అజ్జరపు రామారావు,మెరుపే వెంకట రమణ,కృష్ణ, కె.సాంబయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరికీ దేవుడే : గంగాధర్

తణుకు : అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి అంబేద్కర్ అని ప్రముఖ హేతువాది మంగెన గంగాధర్ అన్నారు.స్థానిక అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ రచయితల సంఘం జిల్లా శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అపర దేశభక్తుడని,స్త్రీ హక్కుల కోసం మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు.అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే దేవుడు కాదని.. అందరికీ దేవుడేనన్నారు. సమావేశంలో కోట దేవదాసు, నేతల ప్రతాప్‌కుమార్, నీలం మాల్యాద్రి, రాజన్, ఉన్నమట్ల రాజు, పి.మాణిక్యాలరావు, వెన్నపు సుధాకర్, మురాల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంగెన గంగాధర్



వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

32 మందికి ఉచిత వైద్య పరీక్షలు

తణుకు : వృద్ధులకు నిరంతరం వైద్య పరీక్షలు చేయించాలని డాక్టర్ వేగేశ్న సత్యనారాయణ రాజు సూచించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాఖ, ఇండియన్ పబ్లిక్ స్కూలు సంయుక్తంగా ఆదివారం పట్టణ, పైడిపర్రు, మండపాక ప్రాంతాల్లో వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు.32 మందికి వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ హుస్సేన్ అహ్మద్, గడిగట్ల కేశేశ్వరరావు, పోతాబత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా చవితి వేడుకలు

తణుకు : పట్టణంలో చవితి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవ నిర్వాహకులు 9 రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో పట్టణంలో 3వ రోజూ ఏ మండపం నుంచి గణనాథులు కదలలేదు. అన్ని మండపాలు యథావిధిగా సాగుతున్నాయి. సాయంత్రం సమయంలో మండపాలకు అధిక సంఖ్యలో భక్తజనం హాజరై పూజలు చేస్తున్నారు. పట్టణంలో సిద్ధి వినాయకుడి ఆలయానికి భక్తులు తరలివస్తున్నారు. చవితి ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



నేటి నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

అత్తిలి: జాతీయ గాలికుంటువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా 24వ విడత వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని సోమవారం నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు మండలంలో నిర్వహించనున్నట్టు మండల పశువైద్యాధికారి కె. శంకర భావనారాయణ తెలిపారు. పశువైద్యసిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రతీ గ్రామంలో పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని తెలిపారు.28వ తేదీన పాలి, ఈడూరు, 29న గుమ్మంపాడు, పాలూరు, 30న ఉరదాళ్ళపాలెం, కెఎస్ గట్టు, 31 మంచిలి,బల్లిపాడు, 1న కంచుమర్రు, ఉనికిలి, 4వ తేదీన స్కిన్నెరపురం, తిరుపతిపురం, 5న ఆరవల్లి, దంతిపల్లి, 6న ఎల్ఎన్‌పురం, వరిగేడు, 7న అత్తిలి గ్రామాల్లో టీకాలు వేస్తామన్నారు.రైతులు సద్వినియోగించుకోవాలన్నారు.

ఆలయ దర్శిని

❖ **వినాయకుడి ఆలయం :** గణపతి నవరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో నిత్య పూజలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా కొచ్చెర్లకోట వారి వీధిలో 21 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు.

❖ **కపర్ధీశ్వర స్వామి ఆలయం :** మునిసిపల్ కార్యాలయం పక్కన ఉంది. ప్రతీ సోమవారం శివపార్వతులకు అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **కేశవస్వామి దేవస్థానం :** శ్రీ మహాలక్ష్మి సమేత కేశవ స్వామికి నిత్యపూజలు జరుగుతాయి.

❖ **సిద్ధేశ్వర స్వామి ఆలయం :** సంత మార్కెట్ సమీపంలో శివాలయం. ప్రతీ సోమవారం అభిషేకాలు, పూజలు చేస్తారు.

❖ **వెంకటేశ్వర స్వామి ఆలయం :** ప్రతీ శనివారం ప్రత్యేక పూజలు , నిత్యం నిత్య పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం :** ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామికి తమలపాకు, గంగసింధూర పూజలు, భజనలు జరుగుతాయి.

❖ **సూర్యదేవాలయం :** ప్రతీ ఆదివారం స్వామికి అభిషేకాలు ప్రతీ నిత్యం పూజలు జరుగుతాయి.

❖ **సాయిబాబా ఆలయం :** ప్రతీ గురు వారం ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం భజనలు,నిత్యపూజలు జరుగుతాయి

❖ **కన్యకా పరమేశ్వరి ఆలయం :** ప్రతీ శుక్రవారం ప్రత్యేక పూజలు , ప్రతీ నిత్యం కుంకుమ పూజలు జరుగుతాయి.

❖ **శ్రీరామసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం :** శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మ ణ్య స్వామి ఆలయంలో ప్రతీ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.

❖ **ముత్యాలమ్మ ఆలయం :** నిత్య పూజలు జరుగుతాయి.ప్రతీ శుక్రవారం కుంకుమపూజలు చేస్తారు.

❖ **నటరాజ స్వామి ఆలయం :** ప్రతీ సోమవారం శివుడికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యపూజలు జరుగుతాయి.

నడవాలంటేనే..నరకం!



అత్తిలి : ఈ రహదారిపై గ్రామ ప్రజలు నడవాలంటే నరకం చూడాల్సిందే. అయినా కనీసం రోడ్డు గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చినుకు పడిందంటే చాలు అత్తిలి మండలం ఆరవల్లిలో చెరువు గట్టు రహదారి రాళ్లు పైకి లేచి మోకాళ్ల లోతు నీరు నిలిచిపోతోంది. పెద్ద పెద్ద గోతులతో నిండి పోయి ఉంటుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరవల్లిలో చాలా మంది ప్రజలకు ఈ రోడ్డే ఆధారం. అయితే రహదారి సక్రమంగా లేకపోవడంతో వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఈ రహదారి వేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు అనేకసార్లు విన్నవించారు. అయినా హామీలతోనే సరిపెడుతున్నారు... తప్ప అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.



తూర్పువిప్పర్రులో భారీ గణనాథుడి విగ్రహం ఊరేగింపు



దువ్వ కడింవీధిలో గణేశుడు



పేకేరులో ఆటోలో తరలిపోతున్న గణపయ్య

ఉంటామయ్యా.. ఉండ్రాలయ్యా!

ఇరగవరం : జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలతో యువత హోరెత్తించారు.చవితి ఉత్సవాల మూ డవ రోజైన ఆదివారం చాలా ప్రాంతాల్లో వినాయక నిమజ్జ నాలు నిర్వహించారు. తణుకు మండలం దువ్వ, తేతలి, ఇరగ వరం మండలంలోని తూర్పువిప్పర్రు, కాకిలేరు, పేకేరు, అత్తిలి మండలంలోని ఆరవల్లి, అత్తిలి తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మం డల గ్రామాల్లో సందడి కనిపించింది. డప్పుల మోత.. బాణ సంచా కాల్పుల మధ్య గణేశుడిని అంగరంగ వైభవంగా తర లించారు. ఊరేగింపుగా వస్తున్న గణనాథుడికి భక్తులు ఎదు రేగి కానుకలు సమర్పించారు. బ్యాండ్ వాయిద్యాలతో కోలాట నృత్య ప్రదర్శనలతో బుట్టబొమ్మల ప్రదర్శనతో ఊరేగింపు సాగింది.దీనిలో భాగంగా యువత ఉత్సాహంగా గంతు లేస్తూ .. ఆడుతూ.. పాడుతూ గణేశ్ నిమజ్జనాలు చేశారు.ఈ సంద ర్భంగా తణుకులో గోస్తనీ కాలువ, ఇరగవరంలో నరసాపురం -నిడదవోలు కాలువ వద్దకు ఊరేగింపుగా చేరుకుని నిమజ్జనాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





దువ్వలో సీతారామలక్ష్మణులు, పార్వతీ పరమేశ్వరుల వేషధారణ



తూర్పువిప్పర్రులో గణపతి విగ్రహం ఊరేగింపులో శక్తివేషాలు

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

ఇరగవరం : మదర్ థెరిస్సాను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ ఆకేటి నర్శింహరావు అన్నారు. ఇరగవరం మండలం తూర్పువిప్పర్రులో మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకేటి పెద్దకాపు, గిద్దా అర్జునరావు, ఊబా ఆనందరాజు,సాకా రామాంజనేయులు, కుమార్, రాజుబాబు, పెచ్చెట్టి జేమ్స్, టి.ఎలియాజర్ ఎనార్డ్,టి. పౌలురాజు, బి. యెహోషువా, గంజి అమూల్యరావు, అంబటి ఈశ్వర్ పాల్గొన్నారు.



నిలువ.. నీడ కరవు

కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి 'బడికొస్తా' పథకంలో భాగంగా ప్రభుత్వం లక్షలాది సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేసింది. అయితే వాటి సంరక్షణకు అవసరమైన షెడ్లపై మాత్రం చిన్నచూపు చూస్తోంది. దీంతో విద్యార్థుల సైకిళ్లు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ మరమ్మతులకు గురవుతున్నాయి. అయినా అధికార యంత్రాంగం చూస్తూనే ఉంటున్నారు. సైకిల్ షెడ్ల నిర్మాణంపై దృష్టి సారించడంలేదు. అత్తిలి మండలం ఆరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న పరిస్థితే ఇందుకు నిదర్శనం. ఈ పాఠశాలకు చాలా మంది విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకూ సైకిళ్లు ఎండలో ఉండడంతో పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు - అత్తిలి

కవర్ల వాడకంపై..అధికారులు కదిలారు

'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

తణుకు : ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వ్యాపారులపై అధికారులు దాడులు చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం ప్రచురితమైన "నిషేధమన్నా.. వాడేస్తున్నారు"! అనే కథనంపై స్పందించారు. ఈ మేరకు ఆదివారం సెలవు రోజైనా కమిషనర్, మునిసిపల్ సిబ్బంది మార్కెట్, పలు వ్యాపార సంస్థలపై దాడులు చేశారు. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. హోల్ సేల్‌షాపుల్లో సుమారు ఆరు షాపులు వరకు తనిఖీలు చేసి రూ. 20 వేలు విలువైన ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. రూ. 7 వేల జరిమానా విధించారు. అదే విధంగా ఆదివారం మార్కెట్‌లోనూ తనిఖీలు చేశారు. అధికా రులు దాడులు చేస్తున్నారనే సమాచారం అందడంతో వ్యాపారులు అప్రమత్తమయ్యారు. ప్లాస్టిక్ కవర్లు ఉంచుకున్న వ్యాపారులకు వార్నింగ్ ఇచ్చి వదిలేశారు. ప్లాస్టిక్ కవర్లు పట్టుకుని కనిపించిన వినియోగదారులకు అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యాపారులకు అనేక అవకాశాలు ఇచ్చాం. ఇకపై లఎవరైనా కవర్లు వినియోగిస్తూ కనిపిస్తే పర్యావరణ చట్టం కింద కేసులు నమోదు చేస్తాం. ఈ తనిఖీలలో శానిటరీ ఇనస్పెక్టర్ పి.ఉమా మహేశ్వరి, శానిటీ మేస్త్రీలు పాల్గొన్నారు.



ఆదివారం మార్కెట్‌లో దాడులు చేస్తున్న కమిషనర్ సాంబశివరావు, సిబ్బంది



స్టూడెంట్ వాయిస్



ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ నడవాలి

కె.భరత్, డిగ్రీ విద్యార్థి, తాడేపల్లిగూడెం

విద్యా వ్యవస్థ రోజు రోజుకు అమ్ముడుపోతోంది. కొనుక్కునే స్థోమత ఉన్నవారే చదువుకోగలుగుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు పెద్ద చదువులు చదివించాలంటేనే భయపడిపోతున్నారు. ప్రస్తుతం కనీసం ఎల్‌కేజీ చదివించాలన్నా కార్పొరేట్ స్కూల్స్ దోచుకుంటున్నాయి. విద్యా వ్యవస్థను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి. నోట్ల రద్దు, జీఎస్‌టీ వీటన్నింటి కంటే ముందు కేంద్రం విద్యా వ్యవస్థపై సమూల మార్పులు తెస్తేనే రాబోయే తరం విద్యా కుసుమాలు విరాజిల్లుతాయి.

● తాడేపల్లిగూడెం రూరల్



ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్కలు నాటుతున్న డీఎం కుమార్ తదితరులు

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

తాడేపల్లిగూడెం టౌన్ : స్వచ్ఛ్ సేవాసంస్థ ఉన్నతాశయంతో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పీఎల్‌వీ కుమార్ అన్నారు. స్వచ్ఛ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కుమార్ ప్రారంభించారు. స్వచ్ఛ్ సేవాసంస్థ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, వార్డు కౌన్సిలర్ కోట రాంబాబు, నేషన ల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎస్వీ కృష్ణారెడ్డి, కేవీ రామారెడ్డి, దస్తగిరి, ఏలూరి ఆంజనేయులు, రూపా ప్రకాష్ పాల్గొన్నారు.

స్వచ్ఛ్ పక్వాడ్ విజయవంతం చేయాలి

ప్రయాణికులు ఆహ్లాదకర వాతావరణంలో ప్రయాణించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు రైల్వేశాఖ స్వచ్ఛ్ పక్వాడ్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు అన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వేశాఖ చేపట్టిన స్వచ్ఛ్ పక్వాడ్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే సిబ్బంది పరిసరాల పరిశుభ్రత నిర్వహించడంతో పాటు, మొక్కలు నాటారు. స్టేషన్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక యాప్‌తో చోరీలకు చెక్ : సీఐ



అవగాహన సదస్సులో సూచనలు ఇస్తున్న సీఐ మూర్తి

తాడేపల్లిగూడెం అర్బన్ : నేరాల నిరోధానికి పోలీస్‌శాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్ మూర్తి తెలిపారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ పౌరుల ఆస్తుల భద్రతకు నేరాల నిరోధానికి లాక్‌డ్ మోనటరింగ్ సిస్టమ్స్ విధానం అమలు చేస్తున్నామన్నారు. పౌరుగూరు వెళ్లిన సందర్భంలో గతంలో దొంగతనాలు జరిగేవన్నారు. ప్రస్తుతం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ వల్ల దొంగతనాలకు చెక్ పెట్టవచ్చని సీఐ భరోసా ఇచ్చారు. ఇంటి యజమాని ఊరు వెళ్లే సమయంలో పోలీస్‌లకు సమాచారం ఇస్తే ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఇంట్లోకి దొంగలు చొరబడితే వెంటనే ఆ సమాచారం పోలీస్‌లకు వస్తుందన్నారు. పట్టణానికి పది సెట్ల పరికరాలు వచ్చాయన్నారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ విధానాన్ని పట్టణ ఎస్‌ఐ ఆంజనేయులు వివరించారు. అనంతరం మహిళలతో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి ఎలా ఫిర్యాదు చేయాలన్న అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కేంద్రం నిర్వాహకుడు దూసనపూడి సోమసుందర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం వల్ల ఎంతో పరిజ్ఞానం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, పడాల శ్రీనివాస్, సభ్యులు రెడ్డి మురళీకృష్ణ. చల్లా శ్రీనివాస్, దువ్వా శ్రీనివాస్, పోలిరాతి ఆదినారాయణ, అక్కం భాస్కరరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఓవీరాజు, ప్రథమ్‌కంప్యూటర్ శిక్షకుడు పి.కిరణ్ బాబు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

'ఉపాధి' బకాయిలు విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : ఉపాధి హామీ కూలీలకు అక్షరాస్యత ముఖ్యం కాదని, కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కారదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం అధ్యక్షుడు గొర్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మూడు నెలలుగా పనిచేసిన కూలీల బకాయిలు రూ.30 కోట్ల ఉన్నాయని వీటిని తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వనసంరక్షణ సమితిలకు వాటాగా చెల్లించాల్సిన నిధులు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కండెల్లి సోమరాజు, ఎం.ఆంజనేయులు, సీహెచ్ సత్యనారాయణ, బి.జార్జి, బళ్ల చినభద్రం, తామా ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చవితి వేడుకలు

మూడోరోజు మండపాల వద్ద పూజలు



20వ వార్డులో అశ్వారూఢుడైన గణపతి

తాడేపల్లిగూడెం టౌన్ : వరసిద్ధి వినాయకుని చవితి వేడుకలు పట్టణంలో ఏర్పాటుచేసిన వివిధ మండపాల వద్ద మూడోరోజైన ఆదివారం ఘనంగా కొనసాగాయి. 20వ వార్డు సీతారామపేటలో అశ్వారూఢుడైన గణపతికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ కరణం అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కొండయ్యచెరువువద్ద కౌన్సిలర్ మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఆరు కుటుంబాలకు చెందిన వ్యక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక బీవీఆర్ కళాకేంద్రంలో బుద్దాల వెంకటరామారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీకర్స్ కాలనీలోని ఖుర్జానీ వీధిలో, సవితృపేటలోని వినాయకుని ఆలయం వద్ద, నవ్వారుపేట ప్రాంతంలో బేబీసరోజని ఇంటివద్ద నిలబెట్టిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరితోటలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు నివాసం వద్ద ఏర్పాటు చేసిన పందిరి వద్ద, యాలి వరలక్ష్మి మునిసిపల్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి పందిరిలోను చవితి పూజా కార్యక్రమాలను ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 17వ వార్డు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బొడ్డు సాయిబాబా నివాసం వద్ద ఏర్పాటు చేసిన చవితి పందిరిలో, 7వ వార్డు నాలుగో వార్డు వీకర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రాంగణం వద్ద చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఎస్ చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన పందిరివద్ద నిర్వాహకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయగా 20 మందికి పైగా రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



వీకర్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

ఊరేగింపుగా వినాయక నిమజ్జనాలు

వినాయకచవితిని పురస్కరించుకుని మూడు రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుల నిమజ్జనోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పట్టణానికి చెందిన 7వ వార్డు, 22వ వార్డు, 26వ వార్డులతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో నిలబెట్టిన గణేష్ మహరాజ్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.



ఏరియా ఆస్పత్రిలోని రోగులకు పౌష్టికాహారం అందిస్తున్న జనసేన సేవాదళ్ సభ్యులు

● ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

తాడేపల్లిగూడెం టౌన్ : పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని గూడెం నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు జనసేన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని జనసేన సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ మారిశెట్టి పవన్‌బాలాజీ పిలుపునిచ్చారు. పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలను పట్టణంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడెం, పెంటపాడు మండలాల్లోని ముదునూరు, ఆకుతీగపాడు, గూడెం మండలం కడియద్ద తదితర ప్రాంతాల్లోని వందమంది గర్భిణులకు పౌష్టికాహారం, బ్రెడ్స్, గుడ్లు అందించారు. ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గట్టిం మాణిక్యాలరావు, పాతూరు యూత్ నల్లగంచు రాంబాబు, నీలం సురేష్, సేవాదళ్ కార్యకర్తలు కణికంఠకుమార్, సురేష్, మారుతి, రాము, దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి

దళారుల ప్రమేయం లేకుండా రుణాలు ఇవ్వాలి

ఏపీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి

తాడేపల్లిగూడెం అర్బన్ : దళారుల ప్రమేయం లేకుండా గీతకార్మికులకు రుణాలు ఇవ్వాలని ఏపీ కల్లు గీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహామూర్తి అన్నారు. అపరాల జట్టు సంఘ కార్యాలయంలో ఆదివారం తాడేపల్లిగూడెం సర్కిల్ గీత కార్మికుల సమావేశం దాసరి నాగభూషణం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసింహామూర్తి మాటాడుతూ 2014 ఎన్నికల్లో వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి నేటికి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. త్వరలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గీతకార్మికుల సొసైటీకి రూ.30 లక్షల చొప్పున రుణాలు ఇస్తామని, అందులో రూ.15లక్షల సబ్సిడీ ఇస్తామని ప్రకటించారన్నారు. గీత కార్మికులకు ప్రకటించిన పథకాలు నేరుగా అమలయ్యేలా చూడాలన్నారు. గీతకార్మికుల పేరుతో కొంతమంది ప్రజాప్రతినిధులు, వారి అనుకూల వర్గాలు రుణాలు పక్కదారి పట్టించే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు గీత కార్మికులను ఓటు బ్యాంక్‌గా వాడుకున్నారని ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ గీతకార్మికుడికి రూ.2లక్షల చొప్పున రుణాలు చేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి సూరిబాబు, డివిజన్ సహాయ కార్యదర్శి ఎన్.సూర్యచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు తెలుగు సాహితీ సమాఖ్య కార్యక్రమం

తాడేపల్లిగూడెం టౌన్ : తెలుగు సాహితీ సమాఖ్య 586వ కార్యక్రమం స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్టు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి ఉదయబాబు, కోపెల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పొన్నపల్లి రామారావు వక్తగా 'మాతృభాషా సాహిత్య వైభవం' అనే అంశంపై ప్రసంగిస్తారన్నారు. అనంతరం కవి సమ్మేళనం ఉంటుందన్నారు.

బాలల వికాసానికి నీతి శతకాలు దోహదం

తాడేపల్లిగూడెం అర్బన్ : బాలల వికాసానికి నీతి శతకాలు ఎంతో దోహదం చేస్తాయని ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పులగం బుచ్చిరెడ్డి సూచించారు. ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితిలో 150 మంది విద్యార్థులకు వేమన, సుమతి, దాశరథి శతకం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఆకుల నవీన్‌బాబా అధ్యక్షత వహించారు. ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కే అనిల్‌కుమార్, జిల్లా డిప్యూటీ గవర్నర్ కేవీ కృష్ణారావు, సభ్యులు కే నరసింహార్తి, మాజీ అధ్యక్షుడు రాగిరెడ్డి నాగవరప్రసాద్, ప్రవా శ్రీనివాస్, ప్రసాద్ దంపతులు, ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ సభ్యులు, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● హలో..హలో..

తాడేపల్లిగూడెం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో - రామాంజనేయశర్మ	9493742457
తహసీల్దార్-పాశం నాగమణి	9491041447
ఎంఈవో : హనుమ	9515159442
హౌసింగ్ ఏఈ:	
కె.రాంబాబు	7093930626
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ :	
కె.రాజన్	9100121230
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ :	
ఎన్ పార్వతి	9100946362
పీఆర్ డీఈ :శ్రీనివాసరావు	9989382861
ఏవో : కె.వేణుగోపాలకృష్ణ	8886612962
హెచ్‌వో :సుధీర్‌కుమార్	8374449137
ఏపీఎం : రత్నకుమారి	9949778268
ఎస్సై : వి.చంద్రశేఖర్	9440796612
ఇరిగేషన్ ఏఈ:	
వెంకటేశ్వరరావు	9701375829
ఐసీడీఎస్ సూపర్ వైజర్:	
దుర్గాభవాని	9912565666
ఐసీడీఎస్ సూపర్‌వైజర్ :	
అమ్మాజీ	9908684236

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	అన్నాబెల్లీ
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	ఆనందో బ్రహ్మ
వెంకట్రామా	అర్జున్‌రెడ్డి
శ్రీపద్మజ	నక్షత్రం

వైభవంగా చవితి ఉత్సవాలు



కడియద్దలో చిన్నారులతో నిర్వహిస్తున్న కుంకుమ పూజలు

తాడేపల్లిగూడెం రూరల్ : గణనాథుడి చవితి ఉత్సవాలు మండలంలో వైభవంగా సాగుతున్నాయి. మండలంలోని చాలా గ్రామాల్లో విద్యుత్తు దీపాలు, ప్రత్యేక అలంకరణలో మందిరాలు ఏర్పాటు చేశారు. కడియద్ద శ్రీ లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులతో సరస్వతి పూజలు నిర్వహించారు. సుమారు వెయ్యి మంది చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని స్వామివారిని భక్తి శ్రద్ధలతో పూజించారు. మాధవరంలోని ఎన్టీఆర్ సెంటర్ వద్ద ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అడ్డగర్ల ప్రసాద్, యండపల్లి ప్రసాద్, కస్సే పండు, కందుల నరసింహం, హనుమాన్ యూత్ తదితరులు పర్యవేక్షించారు. నవాబుపాలెం బాలగణపతి చవితి పందిట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి మద్దుకూరి ధనరాజు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జగన్నాథపురంలో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా గణపతికి కరుటూరి వెంకటరామారావు, రామలక్ష్మి దంపతులు, సందీప్ పూజలు నిర్వహించారు. కృష్ణాపురం ఆంజనేయ ఆలయం వద్ద, కొత్తూరు గణనాథుడి ఆలయంలో, ఎల్ అగ్రహారంలో ఏర్పాటు చేసిన గణనాథుడి ఉత్సవ పందిట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి యూత్ సభ్యులు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రమేష్, తదితరులు పర్యవేక్షించారు. జగన్నాథపురంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో మల్లికార్జునరావు అర్చకత్వంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ చిట్టూరి ఇంద్రయ్య ఆధ్వర్యం వహించారు.

20 కేజీల లడ్డూ వితరణ

పెంటపాడు : మండలంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. ఆదివారం మూడవ రోజు కావడంతో పలు చోట్ల వినాయకుని నిమజ్జనాలు జరిగాయి.



జగన్నాథపురంలో గణపతికి పూజలు చేస్తున్న దంపతులు



పెంటపాడు వినాయకుడికి లడ్డూను తీసుకెళ్తున్న నల్లమిల్లి వీరరాఘవరెడ్డి

పెంటపాడు కాలేజ్ సెంటర్ వద్ద రెడ్డి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాన్ని రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు నల్లమిల్లి వీరరాఘవరెడ్డి 20 కేజీల లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నల్లమిల్లి విజయానందరెడ్డి(ఆంజి), రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు. రావిపాడు సెంటర్‌లోని వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 3 వేల మంది పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో షైలవరపు విమోచనరావు, బెల్లపుకొండ రవి, సజ్జా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

మహిళలకు పోటీలు

తాడేపల్లిగూడెం రూరల్ : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన చవితి పందిరిలో మహిళలు ఆదివారం ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. కార్యదర్శి రాయపాటి వీరబ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 1-10 సంవత్సరాలు, 10-20 సంవత్సరాలు, 20-50 సంవత్సరాల వయస్సు విభాగాల్లో మహిళలకు మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, ఖోఖో, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమాలను నాగేంద్రకుమార్, శ్యామల, సుశీల, సత్యమాణిక్యాంబ, జయలక్ష్మి, సరోజినీదేవి, ప్రశాంతి, సాయిశ్వరి, జ్యోతి, రమ్య, శ్రీధర్, సతీష్ తదితరులు పర్యవేక్షించారు.



● స్వర్ణమయ పథకానికి రూ.లక్ష విరాళం

తాడేపల్లిగూడెంకు చెందిన మేడూరి వెంకట సీతారామ శ్రీగోపీచందన్ ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ విమానగోపుర స్వర్ణమయ పథకానికి లక్ష రూపాయలను ఆదివారం విరాళంగా అందజేశారు. దాతలకు సూపరింటెండెంట్ జగ్గారావు బాండును అందజేశారు. స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు.

\- ద్వారకాతిరుమల



క్షతగాత్రులను 108లో ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

పెంటపాడు : మౌంజిపాడు రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పడమరవిప్పర్రుకు చెందిన డి.బుల్లిరాజు, నాగార్జున బైక్‌పై తాడేపల్లి గూడెం నుంచి జట్లపాలెం, మౌంజిపాడు మీదుగా పడమరవిప్పర్రు వెళ్తూ మౌంజిపాడు రహదారిలో ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వీరిద్దరిని 108లో తాడేపల్లిగూడెం మదర్‌వన్నీని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తాడేపల్లిగూడెం టౌన్ : పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో చవితి వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన పందిళ్ల వద్ద సాయంత్రం వేళలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. బీవీఆర్ కళాకేంద్రంలో ఆదివారం రాత్రి కళాకేంద్రం వద్ద మచిలీపట్నానికి చెందిన మడమల రాంబాబు భాగవతార్ నిర్వహించిన భక్త తులసీదాస్ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో ప్రజలు వీక్షించారు. స్థానిక 14వ వార్డు లక్ష్మీనరసింహ సత్సంగ భజన సమాజం ఆధ్వర్యంలో జయభారత్ మోటార్ వర్క్స్ నిర్వహిస్తున్న చవితి వేడుకలలో భజన కార్యక్రమం అలరించింది.



భజన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

● పారిశుధ్యం మెరుగుపై సర్వే

తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామంలో పారిశుధ్య పరిస్థితులపై గ్రామస్థులు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే పారిశుధ్యం మెరుగవుతుందని సర్వే బృంద నాయకుడు, పెంటపాడు ఎంపీడీవో జీవీకే మల్లికార్జునరావు పేర్కొన్నారు. పట్టింపాలెం, జగ్గన్నపేట, కొమ్ముగూడెం తదితర గ్రామాల్లో అంగన్‌వాడీలు, పాఠశాలలు, వ్యక్తిగత మరుగు దొడ్లను పరిశీలించి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి టి.రవిచంద్ర, సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ పాతూరి

● పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

పెంటపాడు : పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. మౌంజిపాడు పంచాయతీ కార్యాలయంలో వద్ద ఆదివారం పిల్లలకు వేస్తున్న ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు నెక్కలపూడి శ్రీరామమూర్తి, హెల్త్ అసిస్టెంట్ జయరాజు, దానమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



స్టూడెంట్ వాయిస్



పరిశ్రమల స్థాపనతోనే యువతకు ఉపాధి అవకాశాలు

పంజా రామకల్కి,
ఎంసీఏ విద్యార్థి, కాళ్ళ

ఇటీవల చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరిగింది. విద్యార్థులకు భరోసా అందించే విధంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ ప్రస్తుతం ఉద్యోగావకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. ఎంసీఏ చదువుకునే విద్యార్థులంతా ఉద్యోగాలు లేక చదువుకి సంబంధం లేని ఉద్యోగాలను చేస్తున్నారు. ఎంసీఏ విద్యార్థులకు కంపెనీల్లో హెచ్ఆర్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ల్లో ఉద్యోగాలు ఏర్పాటు చేయడంతో పాటు శిక్షణ తరగతులు కల్పిస్తే విద్యార్థులు అన్నింట్లో ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో మంచి ఉన్నత స్థానాల్లో ఉండే అవకాశం ఉంటుంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ కంపెనీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించి ఆదుకోవాలి.

● కాళ్ళ

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	అర్జున్ రెడ్డి
వెంకటలక్ష్మి	ఆనందోబ్రహ్మ
సంగీత	వి.ఐ.పి
శ్రీవెంకట గంగారత్నం	ఫిదా

ఇసుక జల్లింపునకూ ఇక యంత్రాలే



కాళ్ళలో ఇసుక జల్లింపు యంత్రం పని చేస్తున్న చిత్రం

కాళ్ళ : ఏ పని చేయాలన్నా మనుషులు కొరత.. ఆ కొరత భర్తీ చేసేందుకు అవస్థలు. అలాంటి సమయంలో యాంత్రిక పనిముట్లు అందుబాటులోకి రావడం ఇప్పుడు కొన్ని పనుల్లో కొంత ఊరటగా మారింది. భవనాలు, గృహాలు నిర్మాణానికి ప్రధానంగా ఉపయోగించే ఇసుకను సాధారణంగా మనుషులు జల్లెడ పట్టి నిర్మాణానికి వాడతారు. అయితే ఆ పనులకు కూడా ఇపుడు యంత్రం అందుబాటులోకి రానే వచ్చేసింది. దీనితో ఇసుక జల్లింపులో ఇక మనుషుల సహకారం పెద్ద అవసరం లేదు. విద్యుత్‌తో పని చేసే ఈ పరికరం ఆ ఇసుకలో ఉన్న రాళ్ళను పక్కకు వేయడం, మంచి ఇసుకను ఒక ప్రదేశంలో వేయడం చేస్తుంది. అది కూడా తక్కువ సమయంలో ఎక్కువ ఇసుకను ఈ పనిముట్టుతో జల్లించుకోవచ్చు. ఈ యంత్రం అందుబాటులోకి రావడం వల్ల ప్రస్తుతం గృహాలు, భవనాలు నిర్మించుకునే వారికి ఊరట లభించినట్లేనని పలువురు అంటున్నారు.. ఇదే ఇసుక జల్లించడానికి కూలీలు అందుబాటులో లేకపోవడం, అవస్థలు పడటం పరిపాటిగా మారింది. ఇప్పుడు అది కొంత వరకు తీరే అవకాశం ఈ యంత్రం ద్వారా ఉంది. యంత్రం రూ.38వేలు ఖరీదు చేస్తుంది. దీన్ని కర్ణాటక రాష్ట్రం మైసూర్ నుంచి కాళ్ళ మండలం తీసుకువచ్చినట్లు దాన్ని ఉపయోగించే తాపీ పని చేసే కార్మికులు తెలిపారు.



కాకినాడలో చర్చిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు

ఎమ్మెల్యే శివ విస్తృత ప్రచారం

పాలకోడేరు : కాకినాడలోని మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఆదివారం ఎమ్మెల్యే శివరామరాజు ఎన్నికల ప్రచారాన్ని 12, 13వార్డుల్లో హోరెత్తించారు. ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తూ దానిలో భాగంగానే ఆ రెండు వార్డుల్లో ఉన్న చర్చిలకు వెళ్ళి 12, 13 కార్పొరేషన్‌ల్లో పోటీ చేస్తున్న ఇద్దరు టీడీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందన్నారు. ఎంతో అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేస్తూ, అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఉన్న 12, 13 కార్పొరేషన్ అభ్యర్థులు తుమ్మల సునీత, బాలాజీలను గెలిపించాలని కోరారు. ఉండి ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు తదితరులు ఎమ్మెల్యే శివతో పాటు పాల్గొన్నారు.



కాళ్ళ ఎస్ఐ రాజ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాళ్ళ మండల విశ్వబ్రాహ్మణ సంఘం

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పై అనుచిత వ్యాఖ్యలు దారుణం

కాళ్ళ : వీరబ్రహ్మేంద్రస్వామివారిపై, వారి వారసుల పై అభూత కల్పనలతో చరిత్ర తెలుసుకోకుండా, వాస్తవాలను వక్రీకరించి ఓ వార్తా ఛానల్‌లో ప్రసారాలు చేయడం అన్యాయమంటూ కాళ్ళ మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఎస్ఐ ఎం. రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కాలజ్ఞానాన్ని రచించి మంచి, చెడులను ముందుగానే గుర్తించి భవిష్యత్ చెప్పిన వీరబ్రహ్మేంద్రస్వామిని ఏకవచనంతో సంబోధించడం భావ్యంగా లేదన్నారు. బ్రహ్మంగారి భక్తుల మనోభావాలు కించపరిచే విధంగా... ఇలాంటి ప్రచారం చేయడం ఎంతమాత్రం సరికాదని, వారి పై చర్యలు తీసుకోవాలని కాళ్ళ మండల విశ్వబ్రాహ్మణ సంఘం కోరింది.



పెన్నాడలో వినాయకుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

మొదలైన గణేశ్ నిమజ్జనాలు

పాలకోడేరు : వినాయక నిమజ్జనాలను పలు గ్రామాల్లో ఆదివారం మేళతాళాలు, భాజాభజంత్రీలు, ప్రత్యేక పూజల నడుమ వినాయకుడిని కాలువల్లో ఘనంగా నిమజ్జనం చేశారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మూడవ రోజైన ఆదివారం వినాయక ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామాల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా తీన్‌మార్ డ్రమ్ములతో, బుట్టబొమ్మలతో, కోయ నృత్యాలతో రంగులు చల్లుకుంటూ జైబోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ యువకులు చిందేశారు. గ్రామాల్లో ఊరేగిస్తూ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గొల్లలకోడేరు రజకుల పేట, పెన్నాడలోని రజకులపేటకు చెందిన యువకులు వినాయకులను ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా నిమజ్జనం చేశారు.



వేంపాడులో బ్రాందీషాపునకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మహిళలు, స్థానికులు

మద్యం షాపు తొలగించాలంటూ ధర్నా

కాళ్ళ : వేంపాడు గ్రామంలో జనావాసాల మధ్య, రహదారికి ఆనుకుని మద్యం షాపు ఏర్పాటు చేయడం చాలా ఇబ్బందికరంగా మారిందని వేంపాడు గ్రామ మహిళలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ వేంపాడు గ్రామ మహిళలు, స్థానికులు ఆదివారం నాడు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మద్యం షాపు తొలగించేందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని గత ఆదివారం కోరారని తెలిపారు. అయితే వారు ఆ ప్రయత్నాలు చేయకపోవడంతోనే ఆందోళన చేస్తున్నామన్నారు. మద్యం షాపును తొలగించాలంటూ మీ కోసంలో ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇళ్ళకు చేర్చి మద్యం షాపు ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనికి తోడు ఈ మద్యం షాపు మీదుగా చినఅమిరం-భీమవరం వెళ్ళేమార్గం ఉండటంతో మహిళలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం షాపు ఏర్పాటు చేసేటప్పుడు అడ్డుకున్నా అధికారులు, మద్యం వ్యాపారులు స్పందించలేదని, వెంటనే మద్యం షాపును మార్చాలని వారు కోరారు.

ఘనంగా ఆలయంలో ఉత్సవాలు



స్వామికి అన్నాభిషేకం చిత్రం

కాళ్ళ : జక్కరంలో విజయగణపతి ఆలయంలో ఆదివారం నాడు స్వామి వారికి మహన్యాసపూర్వక అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆదుర్తి అక్కిరాజుశర్మ, దాతలు ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక అన్నాభిషేకం నిర్వహించారు. స్వామివారిని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు. 28వ తేదీ సోమవారం నాడు విజయగణపతి స్వామివారికి అభిషేకాలతో పాటు లక్ష గరికపూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

పవన్‌కల్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న అభిమానులు

కాళ్ళ : జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు కాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలు జరపాలని జనసేన పార్టీ సేవాదళ్ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సేవ చేయడానికి జనసేన పార్టీ ఆవిర్భవించిందని జనసేన పార్టీ సేవాదళ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

గరగపర్రు దళితుల సమస్య పై నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు

పాలకోడేరు : గరగపర్రు దళితుల సమస్యల పరిష్కారానికై సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు గరగపర్రు ఉద్యమ పోరాట కమిటీ సభ్యులు తెలిపారు. గరగపర్రు దళితపేటలో నిర్వహించిన గరగపర్రు ఉద్యమపోరాట కమిటీ సమావేశంలో ఎరిచర్ల రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకుడు గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ వెలికి గురైన దళితపేటలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం అధికారికంగా నెలకొల్పుతామని చెప్పినా అధికారులు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. వెలికి గురైన అన్ని కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం ఇంకా కొన్ని కుటుంబాల వారికి పరిహారం ఇవ్వకుండా సాకులు చెబుతోందన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కారుమంచి క్రాంతిబాబు, విప్పర్తి ప్రసాద్, దత్తాల మార్క్, ఆనందరావు, సోలోమోను, సౌభాగ్యం, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరిలో కలుపు నివారించుకోవాలి

ఆకివీడురూరల్ : వరి సాగులో కలుపు మొక్కల వలన పంటకు చీడ పీడలు ఆశించి, అందించిన ఎరువు వరికి అందకుండా నష్ట పరిచి రైతుకు దిగుబడి తగ్గేలా చేస్తుందని ఏవో నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. వరిలో వచ్చే వివిధ రకాల కలుపు మొక్కలు చీడ పీడలకు ఆశ్రయమిచ్చి వాటి వ్యాప్తికి కారణమవుతాయన్నారు. దీని వలన పంట దిగుబడి తగ్గి, సస్య రక్షణ చర్యలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. కలుపు మొక్కలలో గడ్డిజాతి మొక్కలు ఊద, ఉప్పుగడ్డి, నక్షత్రగడ్డి, తుంగజాతి మొక్కలు తుంగ వంటివి ఎక్కువగా ఉంటాయని రైతులు సకాలంలో కలుపు నివారణకు చర్యలు తీసుకుని సస్యరక్షణ చేపట్టాలన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు



నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు

		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00		
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

పెండింగ్ పనులకు మోక్షమెప్పుడు..?

- స్పీడ్ బ్రేకర్లు వేశారు... రహదారి మరచారు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


కోలమూరు వద్ద రహదారిపై నిర్మించిన స్పీడ్ బ్రేకర్లు

ఉండి: స్పీడ్ బ్రేకర్లు వేశారు కాని....రహదారి అభివృద్ధి పనులను మాత్రం వదిలేశారు. కోలమూరు నుంచి ఉప్పులూరు వెళ్ళే ఆర్అండ్‌బీ రహదారికి నిధులు మంజూరుకావడంతో వేసవిలో పనులను చేపట్టారు. పంటకాలువ రివిట్‌మెంట్‌పనులు, రహదారి అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది. అయితే ఇటీవలి వర్షాల కారణంగా ఆయా అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదు. అలాగే ఉప్పులూరు శివారున చేపట్టిన రివిట్‌మెంట్‌మెంట్ పనులు ఇంకా పూర్తికాకపోవడంతో ఆప్రాంతంలో రహదారి ప్రమాదకరంగా తయారైంది.


ఉప్పులూరు శివారున పూర్తికాని రివిట్‌మెంట్ పనులు

అలాగే కోలమూరు వద్ద మాత్రం రహదారికి స్పీడ్‌బ్రేకర్లు వేసి చేతులు దులుపుకున్నారు. వీటితోపాటు రహదారి అభివృద్ధిపనులను చేపట్టాలని త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.


ఆకివీడులో గణేశుడి ఊరేగింపులో భక్తులు


ఉండిలో వినాయకుడికి మహిళల పూజలు

ఘనంగా గణనాథుల ఊరేగింపులు-నిమజ్జనాలు

ఆకివీడు: వినాయకచవితి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడి ప్రతిమలను ఆదివారం కొన్ని కమిటీ సంఘాలు ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనాలు చేశారు. వాడవాడలా ఏర్పాటుచేసిన వినాయకులకు ఈ మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. మరికొన్ని చోట్ల నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు.

ఉండిలో వైభవంగా ఉత్సవాలు

ఉండి: ఉండి పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ఉండి సంతమార్కెట్‌లో వున్న వినాయకచవితి మహోత్సవాలను పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామివారిని ట్రాక్టర్‌పై ఊరేగింపు జరిపారు. గ్రామంలోని పలు వీధులగుండా ఊరేగించి కాలువలో నిమజ్జనం చేసారు.

ఉండి నిమ్మనపేటలో సిద్ధి వినాయకస్వామివారిని ఘనంగా ఊరేగింపు జరిపారు. మూడు రోజులుగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఆదివారం యువత ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధులు తిరుగుతూ సందడి చేశారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

ఆకివీడు : జనహిత బాధ్యతతో రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని జనసేన సేవాదళ్ నియోజకవర్గ ప్రతినిధి జిమ్ అనిల్ అన్నారు. పవన్‌కల్యాణ్ జన్మదినవేడుక వారోత్సవాలు ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకూ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ-జానకమ్మ హాస్పిటల్‌లో వ్యాధిగ్రస్తులకు రొట్టె-పండ్లు అందజేశారు. అనిల్ మాట్లాడుతూ అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా దేశంలో అనేక ప్రాణాలు నిలబెడుతున్నారన్నారు. పేదవర్గాల సంక్షేమమే ధ్యేయంగా, అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. యువత తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదన్నారు. యువత ఆయన అశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో హనుమ, గవరలక్ష్మి, నరేష్, కె.శివకృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీను, మణికంఠ, గోవిందరావు, సత్యనారాయణ, గణేష్, శివ, ఇమ్రాన్, జగదీష్, సునీల్ తదితరులు ఉన్నారు.


ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న చిత్రం

శ్రీలక్ష్మీగణపతికి మహిళల ప్రత్యేక పూజలు

ఉండి: ఉండి కోండ్రోతుపేటలో శ్రీలక్ష్మీగణపతి స్వామివారికి మహిళలు ప్రత్యేక పూజలు జరిపారు. ఆదివారం స్వామివారి ఉత్సవాల వద్దకు పెద్ద సంఖ్యలో విచ్చేసి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు చేశారు. స్థానిక కోండ్రోతు పేటకు చెందిన యువత ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.


అజయ్‌గౌడ్‌ను టీడీపీ తరపున సత్కరిస్తున్న నేతలు

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

ఆకివీడు : యువత సేవాతత్వంతో ముందుకు రావడం శుభపరిణామమని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవర ప్రసాద్ అన్నారు. తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు చేబ్రోల్ అజయ్‌గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక గంగానమ్మవీధిలోని తన నివాసం దగ్గర వంద మంది పేదలకు దుప్పట్లు-భోజనం అందజేశారు. ప్రసాద్, గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ యువత ఇటువంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సంక్షేమానికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు కట్టా రవి, నాగ, జన్ను గోపి, చేబ్రోలు సుబ్బారావు, పెద్దిరాజు, శ్రీను, కిమిడి నాగరాజు, అజయ్‌గౌడ్ కుటుంబ సభ్యులున్నారు.


కోళ్ళ పర్రు గ్రామం చిత్ర పటం వివరాలు

ఆక్రమణ చెరలో ప్రభుత్వ భూమి

కోళ్ళపర్రు (ఆకివీడురూరల్) : ప్రభుత్వ భూమి ఆక్రమణ చెరలో ఇరుక్కుని భూస్వాములు అనుభవిస్తున్న వైనమిది. ఆకివీడు మండలం లోని కోళ్ళపర్రు గ్రామంలో ఎకరా.318.57 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు భూమి ఉంది. రికార్డులలో అయితే ఉంది గాని ప్రభుత్వ ఆధీనంలో మాత్రం లేదు. ఈ భూమి అంతా ఒకే చోట లేదు. గ్రామంలోని నలుమూలలా ఉంది. దీనిని కొంతమంది ఆక్రమించుకుని అనుభవిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఈ భూమిని అనుభవిస్తూ లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వానికి ఈ భూమిని నుంచి పైసా ఆదాయం రావడం లేదు. ఈ భూమిలో ఆక్రమణదారులు రొయ్యలు, చేపల సాగు చేస్తున్నారు. నిరుపేదలు అనేకమంది ఉన్నారని వారికి ఈ భూమిని ఇస్తే లబ్ధి పొందుతారని గతంలో అనేక మంది అధికారులకు విన్నవించుకున్నారని అయినా ఫలితం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ భూమిని పేదలకు పంపిణీ చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

మద్యం షాపులపై ఉద్యమానికి మూడు గ్రామాలు సన్నద్ధం

ఆకివీడు రూరల్ : మద్యం షాపులపై ఉద్యమించడానికి మూడు గ్రామాల ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన నూతన విధానం ప్రకారం జాతీయ రహదారుల వద్ద మద్యం షాపుల పెట్టకూడదన్న నిబంధనతో లైసెన్సు పొందిన వారు ఆకివీడు పంచాయితీ పరిధిలోని ఆకివీడు-ఏలూరు పాడు రహదారిలోని అయి భీమవరం, చెరుకుమిల్లి, గ్రామాల మీదుగా వెళ్ళే రహదారిని ఆనుకుని ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి సమీపంలోనే పక్క పక్కనే 3 మద్యం షాపులు వెలిశాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి షాపులు కట్టే వరకు ఆ ప్రాంతమంతా జనసందోహంగా మారిపోతున్నది. ఒకవైపు మద్యం షాపులు మరొకవైపు మద్యంలోకి తినడానికి అమ్మే తినుబండారాల షాపులు, మద్యలో కొనుగోలు దారులు వాహనాలు, రహదారిపై మద్యం ప్రియుల చిందులు, దీంతో దిగువ ప్రాంతాలకు వెళ్ళే వారి పరిస్థితి దారుణంగా మారింది. సాయంత్రం అయితే ఆ రహదారి గుండా వెళ్ళాలంటే భయపడిపోతున్నామని వాపోతున్నారు. మహిళల పరిస్థితి అయితే చెప్పనలవి కాదు. మద్యం మత్తులో ఉన్న వారు ఏం చేస్తారో అన్న భయంతో జీవిస్తున్నామని ఆందోళన చెందుతున్నారు. ఆయా షాపుల వద్ద పాస్టిక్ గ్లాసులు, ఇతర చెత్త రహదారి ప్రక్కన, వెంకయ్య వయ్యేరు కాలువ గట్టుపైన వేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఆటోలలో ఖాళీ లేకపోయినా బలవంతంగా ఆటో ఎక్కడం, లేదా వ్రేలాడడం, కుదరదంటే ఆటో వాళ్ళతో గొడవ పడుతున్నారని చెబుతున్నారు. ఈ తతంగమంతా సమీపం లోని ఎక్సైజు శాఖాధికారులకు కనబడుతున్నా పట్టించుకోవడం లేదని, ఈ షాపులు తొలగించకపోతే తామంతా ఉద్యమిస్తామని స్థానికులు చెపుతున్నారు.

రుణమాఫీ నిధులు విడుదల చేయాలి

ఉంగుటూరు: రైతు రుణమాఫీకి తక్షణమే నిధులు విడుదలచేయాలని ఏపీకౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన కౌలు రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో మూడో విడత రుణమాఫీకి రూ.3600కోట్లు కేటాయించామని చెప్పి ఇంతవరకు నిధులు విడుదలచేయలేదన్నారు. ప్రస్తుతం సార్వాపంట పెట్టుబడుల సమయం కాబట్టి మూడో విడత రుణమాఫీకి నిధులు విడుదలచేస్తే రైతులకు వడ్డీభారం తగ్గుతుందని ఆయన అన్నారు. అలాగే కౌలురైతులకు అర్హులైన ప్రతీఒక్కరికి రుణాలు అందించాలని ఆయన కోరారు.

స్టూడెంట్ వాయిస్



యువత లక్ష్యాల్ని మరవకూడదు

గుడాల నాగరాజు, ఎంటెక్ విద్యార్థి

యువత లక్ష్యాలను మరిచి పెడ మార్గంలో పయనిస్తున్నారు. ఇటువంటి వారిని తొలిదశలోనే తల్లిదండ్రులు మంచి మార్గం వైపు పయనించేలా చర్యలు తీసుకోవాలి. చెడువ్యసనాలకు బానిసలవుతున్న విద్యార్థుల్లో మార్పు తీసుకువచ్చేందుకు కాలేజీల్లో మానసికవేత్తలతో కౌన్సెలింగ్ ఇవ్వాలి. విద్యార్థులపై అధ్యాపకులకే బాధ్యత వదలకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించాలి. అప్పుడే వారి జీవితం మంచి మార్గం వైపు పయనిస్తుంది.

● గణపవరం

పాపోలు ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మంత్రి జవహర్

నిడమర్రు: పాపోలు వీరాస్వామి, అప్పారావు బ్రదర్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్ జవహర్ అన్నారు. ఆదివారం అడవికొలను నెం. 2 ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాపోలు వీరాస్వామి అప్పారావు బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు-2017 కార్యక్రమం సంస్థ కన్వీనర్ చించినాడ సత్యకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో తొలుత మంత్రి జవహర్‌ను ఫౌండేషన్‌సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి జవహర్ చేతులు మీదగా తహసీల్దార్ ఎన్.సుందరరాజు, తాళ్ళపూడి ఎంపీడీవో జ్యోతిర్మయి, సీడీపీవో కె.పద్మావతులకు సేవా రత్న అవార్డులు అందించారు. కళారత్న అవార్డును ప్రముఖ గాయకులు ఎస్.కోటేశ్వరరావుకు బహుకరించారు. గురుదేవోభవ అవార్డులు ఉపాధ్యాయులు జి.జయరామ్, సుబ్బరాజు, రవికుమార్, శీతాల సత్యనారాయణ, అడబాల అప్పారావు, మహ్మద్‌గాలిబ్, షేక్‌గులాబీలకు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాపోలు సూర్యప్రభావతి, పాపోలు అభినవ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి చించినాడ సత్యకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు గ్రామ శివారులో మంత్రి జవహర్‌ను గ్రామపెద్దలు నిమ్మల మాణిక్యాలరావు, నిమ్మలబుజ్జి, జడ్పీటీసీ దివాకరరావు స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకువెళ్ళారు.



మంత్రి చేతులు మీదగా అవార్డులు అందుకున్న దృశ్యం



భీమడోలులో స్వామివారిని ఊరేగిస్తున్న చిన్నారులు



దొంతవరంలో వేలంపాటలో లడ్డును దక్కించుకున్న సూరిబాబు

వేడుకగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

నిడమర్రు: మండలంలో గణపతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మూడోరోజు కావడంతో పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఊరేగించి నిమజ్జనం చేశారు. ముఖ్యంగా వెంకటాపురం ప్రాంతంలోని ఉత్సవకమిటీ ఏర్పాటుచేసిన సూర్యప్రభ వాహనంపై వినాయకుడి ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది. భువనపల్లి జగ్గయ్యచెరువు వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ఊరేగింపులో దేవుళ్ళ వేషధారణలు అలరించాయి. పలు గ్రామాల్లో వినాయకుడి ఆలయాల వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

భీమడోలు: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు మూడోరోజుకు చేరుకున్నాయి. మండపాలు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మూడోరోజున పలు గ్రామాల్లో స్వామివారి నిమజ్జన కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. భీమడోలు, గుండుగొలను, పూళ్ళ, తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీలు స్వామివారికి ఊరేగింపులు నిర్వహించి ఏలూరు గోదావరి కాలువలో నిమజ్జనాలు నిర్వహించారు. ఈ మేరకు భీమడోలులో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా భీమడోలు గణపతి సెంటర్‌లో నిత్యపూజలు, భవజన కార్యక్రమాలతోపాటు రాత్రి సమయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వామివారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకుంటున్నారు.

ఐదవసారి లడ్డూ దక్కించుకున్న సూరిబాబు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం దొంతవరం గ్రామంలో జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి లడ్డూకు వేలం నిర్వహించారు. వరుసగా 5వ సంవత్సరం గ్రామానికి చెందిన కంభంపాటి సూరిబాబు రూ.71వేలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కనుమూరి విజయ్‌ప్రకాష్, అడపా సత్యనారాయణ, కంభంపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కనకదుర్గమ్మ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

దుర్గమ్మ వారాల పండుగ

భీమడోలు: భీమడోలు, గుండుగొలను గ్రామాల్లో శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి వారాల పండుగ ఉత్సాహంగా నిర్వహించా. భీమడోలు గ్రామంలోని రావి చెట్టు ప్రాంతంలో పలువురు నాయకులు వారాలపండుగను ప్రారంభించారు. వినాయకచవితి పర్వదినం వెళ్ళిన మొదటి ఆదివారం ఈ పండుగను నిర్వహించుకోవడం ఈ ప్రాంతంలో ఆనవాయితీ. ఈ మేరకు భీమడోలు, గుండుగొలను పలు ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మేళతాళాలు, విచిత్రవేషధారణలు, డప్పువాయిద్యాలతో కనకదుర్గమ్మ అమ్మవారిని వీధివీధినా ఊరేగించి భక్తిని చాటుకున్నారు.

కాకినాడలో ఎమ్మెల్యే గన్ని ఎన్నికల ప్రచారం

భీమడోలు : కాకినాడ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యేకు అప్పగించిన 31, 32 వార్డుల్లో ప్రచారం నిర్వహించగా, ఎమ్మెల్యేతోపాటు మంత్రులు జవహర్, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పీతల సుజాత, కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎమ్మెల్యేలు వి.అనిత, బడేటి బుజ్జి, తదితరులు వార్డులలో ఇంటింటికి తిరిగి టీడీపీకి ఓట్లు వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.

30లోగా మానవత సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

గణపవరం: మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీలోగా పూర్తిచేయాలని మానవతా కేంద్ర కమిటీ డైరెక్టర్ సాగిరాజు జానకిరామరాజు సూచించారు. ఆదివారం గణపవరం మానవతా కార్యాలయంలో అధ్యక్షులు గంటా అన్నవరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల చైర్మన్ గాజుల మురళీ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో మెగా మెడికల్‌క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వినాయక్, నిడమర్రు ఆంజనేయులు, సిహెచ్ నాగేశ్వరరావు, వీర్రాజు, దండు బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

గణపవరం: జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సెప్టెంబర్ 2న జన్మదినోత్సవం సందర్భంగా జనసేన సేవాదళం వారోత్సవాల కార్యక్రమాలు ఆదివారం గణపవరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో గర్భిణీలకు, రోగులకు, వికలాంగులకు గుడ్లు, పాలు, పౌష్టికాహారాన్ని జనసేన కార్యకర్తలు అందించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మ
కుమారి	అర్జున్

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక



ఆర్‌వియస్‌రాజును సత్కరిస్తున్న దృశ్యం

కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం స్ఫూర్తిదాయకం

గణపవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశిష్ట వ్యక్తులను సన్మానించి సత్కరించే బాటలో కన్యకాపరమేశ్వరీ వర్తక సంఘం పయనించడం పలు సంఘాలకు స్ఫూర్తిదాయకమని మండలపరిషత్ ఉపాధ్యక్షులు సరిపల్లె శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం గణపవరంలోని కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం భవనం వజ్రోత్సవ వేడుకల ముగింపుసభకు శ్రీనివాసరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘ చైర్మన్‌ఆర్‌వియస్‌రాజు దంపతులను, సంఘ ఉపాధ్యక్షులు వంకాయల రామారావు, కార్యదర్శి ఎన్.రాంపండు, విద్యాజ్యోతి కరస్పాండెంట్ నాగేశ్వరరావులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు.



పూళ్ళ పంచాయతీ గోడపై సూచనలు రాసి గ్రామస్థులకు వివరిస్తున్న విద్యార్థులు

వరిలో కాండం తొలిచే పురుగు నివారించాలి

భీమడోలు : వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు సూచించారు. పూళ్ళ, పరిసర గ్రామాల్లో వరిసాగును పరిశీలించిన విద్యార్థులు కాండం తొలిచే పురుగు ఆశించడాన్ని గుర్తించారు. దీని నివారణకు రైతులకు కొన్ని సూచనలు చేశారు. అలాగే వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జనార్ధన్, శ్రీహరినాయుడు, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాలు, పండ్లు పంపిణీ

భీమడోలు : జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలను అభిమానులు భీమడోలులో ఘనంగా ప్రారంభించారు. ఆదివారం ఈ మేరకు అభిమానులు పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.



అనాథలకు పౌష్టికాహారం అందిస్తున్న దృశ్యం

అనాథలకు లయన్స్ పౌష్టికాహారం పంపిణీ

గణపవరం: సమాజంలో నిరాధరణకు గురైన పిల్లలను ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ ముందంజలో ఉంటుందని లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ అన్నారు. సరిపల్లె లయన్స్‌క్లబ్ భవనంలో ఆదివారం అనాథ పిల్లలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పండ్లు, పాలును అందించారు. అనారోగ్యం ఉన్నపిల్లలు గురించి తెలియజేస్తే ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్‌అధ్యక్షులు కిలారి రవిబాబు, లయన్స్‌జోన్‌చైర్మన్ వెల్లంకి నరేష్‌కుమార్, క్లబ్‌సెక్రటరీ పచ్చిపులుసు నాగేశ్వరరావు, కోశాధికారి కాకర్ల వినాయక్, సభ్యులు నడింపల్లి రామకృష్ణ, నారాయణ శ్రీను, మహ్మద్‌గఫూర్, రావూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బంగారు అభరణాలతో ఉడాయింపు

పోడూరు : బంగారు అభరణాలు మెరుపు పెడతామని మాయమాటలు చెప్పి వస్తువులు తీసుకుని ఉడాయించిన సంఘటన మండల కేంద్రమైన పోడూరులో శనివారం జరిగింది. పోడూరు ఎస్‌ఐ కె.రామకృష్ణ ఆదివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోడూరులో అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఉన్న కూనపరాజు వరలక్ష్మి ఇంటికి ఇద్దరు వ్యక్తులు వచ్చి బంగారు అభరణాలు మెరుపు పెడతామని అడుగగా తమకు అవసరం లేదని ఆమె చెప్పింది. వారు ఆమెకు మాయమాటలు చెప్పాగా రెండు బంగారు గాజులు, గొలుసు తీసి వారికి ఇచ్చింది. వారు చెంబులో వస్తువులు నానబెడుతుండగా వరలక్ష్మి ఇంటి లోపలికి వెళ్లింది. తిరిగి బయటకు వచ్చేసరికి వస్తువులు తీసుకుని ఉడాయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్టూడెంట్ వాయిస్



కేలండర్ విధానాన్ని అమలు చేయాలి

ఉందుర్తి నిహారిక, విద్యార్థి, పెనుగొండ

నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు సంబంధించి కేలండర్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. ఇప్పటి వరకు ఆ విధానం అమలు కాలేదు. ప్రభుత్వం చెప్పిన మాదిరి చెప్పిన సమయానికి ఉద్యోగ ప్రకటనలు ఉంటే ఉద్యోగాల భర్తీకి అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో ఉద్యోగం సాధించవచ్చుననే భరోసా యువతకు వస్తుంది. అదే విధంగా ఉపాధి కల్పించే విధంగా వృత్తి విద్యాకోర్సులు ఉండాలి. నవ్యాంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపన పెరిగితే యువతకు ఉపాధి లభిస్తుంది.

● పెనుగొండ

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

సినిమా గైడ్

ఆచంట :

కళ్యాణ చక్రవర్తి	లై

వల్లూరు :

విజయకృష్ణ	జయ జానకి నాయక

పెనుగొండ :

వినర్వా	డీజే

కాపులను బీసీల్లో చేర్చాలి

● కాపు నాయకుల డిమాండ్

● ముద్రగడకు మద్దతుగా బైక్ ర్యాలీ



పెనుగొండలో కాగడాలతో ర్యాలీ చేస్తున్న కాపులు

ఆచంట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రకు మద్దతుగా మండలంలోని పెనుమంచిలి, వేమవరం గ్రామాలకు చెందిన కాపు నేతలు 100 బైక్‌లపై ర్యాలీగా కిర్లంపూడి తరలివెళ్లారు. ర్యాలీని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్ని మిల్లి వెంకట్రాయుడు, తాడేపల్లిగూడెం కాపు సంఘం అధ్యక్షుడు మాకా శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నిమల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో కాపులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం నెర వేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అబద్ధపు వాగ్ధానాలతో కాపులతో టీడీపీ ఓట్లు వేయించుకుని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కాపులను అన్ని విధాల మోసం చూస్తోందని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు ఉద్యమాలు చేపడుతూనే ఉంటామని ఆయన హెచ్చరించారు. ఆచంట నుంచి కిర్లంపూడి వెళ్తున్న కాపు నేతలను రాజానగరం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గంట సేపు రాజానగరం పోలీసు స్టేషన్ వద్ద కాపు నేతలు నిరసన వ్యక్తం చేశారు. కాపు నేతలపై రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి సొంత పూచికత్తులపై విడుదల చేశారు. అక్కడ నుంచి వారంతా కిర్లంపూడి తరలివెళ్లారు.

కాగడాల ప్రదర్శన

పెనుగొండ: కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెలు గుదేశం ప్రభుత్వం వాటి కోసం మాట్లాడితే కాపులను అరెస్టు చేయిస్తోందని కాపు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ చేస్తున్న పాదయాత్రను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్రగడను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై స్పందించిన పెనుగొండకు చెందిన కాపు నాయకులు ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంబాలవారి వీధి, జవ్వాది వారి వీధి, గుర్రాలవారి వీధి మీదుగా గాంధీ బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు వెంటనే ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా
బైక్ ర్యాలీగా వెళ్తున్న కాపు నాయకులు

'గ్రామాల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి'

పోడూరు : గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న పీఎంపీ, ఆర్ఎంపీలు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని పోడూరు మండల ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం అధ్యక్షుడు, వద్దిపర్రు, రావిపాడు, అప్పన్న చెర్వు గ్రామాల ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు(వాసు) కోరారు. పెనుమదం పీఎంపీ, ఆర్ఎంపీల అసోసియేషన్ భవనంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు అందిస్తున్న వైద్య సేవలను ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్ఎంపీ, పీఎంపీలకు పారా మెడికల్ శిక్షణ ఇచ్చి పారా మెడికల్ అసిస్టెంట్లుగా గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వడం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు దానిని అమలు చేయడం అభినందనీయమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి కామినేని శ్రీనివాసరావు, వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు పీఎంపీ, ఆర్ఎంపీల సంఘం చైర్మన్ శీలం శ్రీనివాసరావు(వాసు), సంఘ ఉపాధ్యక్షుడు వీబీ సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు జీవీ సత్యనారాయణ, కోశాధికారి ఎస్.సుబ్రహ్మణ్యం, పీఎంపీలు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి అసోసియేషన్ కోశాధికారి ఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, సంఘ భవనం అభివృద్ధి తదితర వాటిపై చేసిన తీర్మానాలను సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న
పీఎంపీల అసోసియేషన్ చైర్మన్ శీలం శ్రీనివాసరావు(వాసు)



పెనుమంత్రలో గుర్రపు బగ్గీపై ఊరేగుతున్న వినాయకుడు



పోడూరులో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

'పిల్లలకు అత్యంత ఇష్టమైన పండుగ వినాయకచవితి'

మార్టేరు (పెనుమంత్ర): మార్టేరులో శివరావుపేటలోని సుబ్రహ్మణేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వినాయకునికి, సరస్వతీదేవికి 50 మంది విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినాయకచవితి విద్యార్థులకు అత్యంత ఇష్టమైన పండుగన్నారు. సుబ్రహ్మణేశ్వర యూత్ కమిటీ విద్యార్థుల మేలు కోరుతూ వారిచే సరస్వతీదేవికి, వినా యకునికి ప్రత్యేక పూజలు చేయించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోడూరు : పెనుమదం అనసూరివారి వీధిలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలతో, వివిధ రకాల బాణాసంచా కాంతులుతో, భక్త జనసందోహం మధ్య వినాయకుడిని ఊరేగించారు. బాలలు నిర్వ హించిన తీన్‌మార్ డప్పులు, వాయిద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వినాయకుడి శోభా యాత్ర నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బాలలు పాల్గొన్నారు. అలాగే పెనుమదం పట్టాభిరామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామం శివారు విజయాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేటి సమాచారం..

● నేడు మీకోసం

ఆచంట: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలి పారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజలు వినతుల రూపంలో మీకోసంలో అందజేయాలని ఎంపీడీవో కోరారు.

30న మండల పరిషత్ సమావేశం

ఆచంట: మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 30 బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపీపీ మేకా పద్మకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు.సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న
వైసీపీ సమన్వయకర్త కవురు శ్రీనివాస్

అవినీతిమయంగా ఉపాధి హామీ పథకం

మార్టేరు (పెనుమంత్ర) : ఉపాధి హామీ పథకం అమలులో అవినీతికి పాల్పడుతూ ప్రజాధనాన్ని దర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆచంట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మార్టేరులో పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ నిరుపేదకు పని కల్పించి వారికి జీవన భృతి ఇవ్వటానికి కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంలో ఉపాధి కూలీల మస్తరు వేసేటప్పుడు ఉపాధి హామీ సిబ్బంది కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. ఆచంట మండలం కొడమంచిలి గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఎవరికి తెలియకుండా అర్హత లేనివారికి ఇవ్వటానికి అధికారులు ప్రయత్నించడం శోచనీయమని విమర్శించారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును అర్హత కలిగినవారికి ఇవ్వాలని ఆయన అన్నారు. ఆచంట మండల పరిషత్ ప్రతిపక్ష నాయకుడు సుంకర సీతారామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అవినీతికి అడ్డాగా మారిందని ఆరోపించారు.



వేలంలో రూ.62,480 ఆదాయం

భీమవరంటౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలను ఆదివారం వేలం పాట నిర్వహించగా రూ.62,480లు ఆదాయం వచ్చిందని దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఈ వేలం పాటను భీమేశ్వరస్వామి దేవస్థానం ఈవో చాగంటి సురేష్‌నాయుడు పర్యవేక్షించగా దేవస్థానం తరుపున ధర్మకర్తలు దేవరపల్లి వెంకటేశ్వరరావు, అడ్డగర్ల ప్రభాకరగాంధీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

భీమవరంటౌన్ : మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం ఉప ఆలయమైన అశ్వత్థ గణపతి ఆలయం వద్ద నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో నూలి ఢమరుకేష్‌చే కీ బోర్డు సోలో కచేరీ నిర్వహించారు. పి.శాంతకుమారి, ఎన్.ప్రేమలత కర్ణాటక గాత్ర కచేరీ చేశారు.



కచేరీ నిర్వహిస్తున్న దృశ్యం



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్‌ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్‌ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్‌ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్‌ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్‌ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

మార్కెట్ యార్డు ఎక్కడ..!

- భీమవరం కూరగాయల హోల్‌సేల్ మార్కెట్ యార్డుకు స్థల సమస్య
- ఏఎంసీలో కేటాయించిన షెడ్డు సరిపోదంటూ వ్యాపారుల ఆవేదన
- పాత రైస్‌మిల్లు ఆవరణలో తాత్కాలిక హోల్‌సేల్ వేలం యార్డు
- శాశ్వత స్థలం చూపించాలని వినతి



రైస్‌మిల్లు ఆవరణలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ యార్డు

భీమవరం అర్బన్ : భీమవరానికి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ స్థలం లేక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వారానికి రెండు రోజుల పాటు మార్కెట్ ఉండటంతో వేలం వేసే ప్రయత్నాలకు పూర్తి ప్రతిబంధకంగా మారిందని కూరగాయల వ్యాపారులు వాపోతున్నారు. భీమవరం పట్టణంలో బుధవారం మార్కెట్ మునిసిపల్ స్థలంలో కొన్నేళ్ళుగా కూరగాయల హోల్‌సేల్ వ్యాపారస్తులు ఈ వ్యాపారం నిర్వహించుకునేవారు. ఈ స్థలం మునిసిపల్ స్థలం కావడంతో అమృత్ పథకంలో నిర్మించే వాటర్ ట్యాంకు నిమిత్తం అక్కడి నుంచి వ్యాపారస్తులను ఖాళీ చేయించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాపారులకు కుముదవల్లి రోడ్డులోని మార్కెట్ యార్డులో స్థలాన్ని కేటాయిస్తూ మునిసిపల్ అధికారులు ఆదేశించారు. ఇందుకు ఏఎంసీ సిద్ధ పడటంతో ఆవరణలోని షెడ్డు నెంబర్ 7లో మార్కెట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మునిసిపల్ అధికారులు చూపించిన స్థలం బాగా చిన్నది కావడంతో లారీల ద్వారా దింపుకునే సరుకుకు అధికారులు చూపించిన స్థలం వీరికి సరిపోవడం లేదని, సరైన సదుపాయాలు కూడా అధికారులు కల్పించలేదని అందువల్లే మార్కెట్ యార్డులోకి వెళ్ళలేకపోయామని వ్యాపారస్తులు అంటున్నారు. ఆస్థలం వ్యాపారం చేసుకోవడానికి అనుకూలంగా లేదంటున్నారు.

పాత రైస్‌మిల్లు భవనంలో తాత్కాలిక వేలం యార్డు

ఏఎంసీ ఆవరణలో సరిపడినంత స్థలం లేకపోవడం, పైగా అది దూరం కావడంతో వ్యాపారులందరూ ప్రస్తుతానికి 6వ వార్డులోని జీ అండ్ వీ కెనాల్ వంతెన దిగువన పాత రైస్‌మిల్లు స్థలంలో తాత్కాలికంగా నిర్వహించుకుంటున్నారు. కాని అక్కడ స్థలంలో సరైన విద్యుత్ సదుపాయం గాని, షెడ్లు గాని ఏమి లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు హోల్‌సేల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఇక్కడి నుంచే పట్టణంలోని కూరగాయల దుకాణాలకు కూరగాయలను తీసుకువెళ్ళి వ్యాపారం నిర్వహిస్తున్నారు.

అనుకూలమైన స్థలం కోసం ఎదురుచూపు

పట్టణవాసులకు కావలసిన కూరగాయలను సరఫరా చేయడానికి రాష్ట్ర నలుమూలల నుంచి లారీల ద్వారా వచ్చే సరుకును నిల్వ చేసుకునేందుకు, వచ్చిన లారీలు లోడ్‌ను దించుకునేందుకు, లారీల పార్కింగ్‌కు, దిగుమతి చేసుకున్న లోడును అక్కడి నుంచి కూరగాయలను తీసుకువెళ్ళడానికి విశాలమైన స్థలం కోసం వారు ఎదురుచూస్తున్నారు.

హ్యాపీ సండేతో మానసికోల్లాసం



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న కమిషనర్

మునిసిపల్ కమిషనర్ నాగనరసింహారావు

భీమవరంటౌన్ : ఆహ్లాద వాతావరణంలో 39వ వార్డు దుర్గాపురంలోని బీవీరాజు స్కూల్‌లో ఆదివారం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు మాట్లాడుతూ వారం రోజులు ఎన్నో ఒత్తిళ్ళు, చదువులతో ఉన్న విద్యార్థులకు, ప్రజలకు మానసికోల్లాసం కలిగించేందుకు వారాంతరం ఆదివారం చక్కటి వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల నిర్వహించగా ఆ ప్రాంత ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయితో పాటు మహిళలు, మునిసిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



అష్టావధానం చేస్తున్న మాడుగుల నాగఫణిశర్మ

అలరించిన 'మాడుగుల' అష్టావధానం

భీమవరంటౌన్ : గునుపూడిలోని వినాయకచవితి సందర్భంగా గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన అష్టావధానం కార్యక్రమంలో మాడుగుల నాగఫణిశర్మ పాల్గొని అష్టావధానం చేశారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ అష్టావధానం ఆద్యంతం రసరమ్యంగా సాగింది. ప్రతీ విషయాన్ని అర్థవంతంగా వివరిస్తూ మధ్యమధ్యలో పృఛ్ఛకుడు వేసే అసందర్భ మాటలకు నేటి కాలానుగుణంగా సమాధానాలు చెబుతూ రంజింప చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.

సోమేశ్వరస్వామికి 'మాడుగుల' పూజలు

సహస్ర అవధాని మాడుగుల ఫణిశర్మ ఆదివారం పంచారామక్షేత్రమైన గునుపూడిలోని సోమేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గునుపూడిలోని బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో అష్టవధానం నిర్వహించేందుకు వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా సోమేశ్వరస్వామిని దర్శించుకోగా ఆలయ అర్చకులు కందుకూరి సోంబాబు, చెరుకూరి రామకృష్ణ నాగఫణిశర్మ కుటుంబసభ్యుల పేరిట పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతీ అమ్మవారిని, అన్నపూర్ణదేవిని దర్శించుకున్నారు. దేవస్థానం తరపున చైర్మన్ వేగేశ్న రంగరాజు, ఈవో కె.కేశవకుమార్ దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శాకాంబరుడిగా గణనాథుడు



భీమవరంటౌన్ : గునుపూడి విద్యాగణపతి ఆలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం 16వ వార్డు కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, వాణికుమారి దంపతుల సౌజన్యంతో 21రకాల కూరగాయలతో శాకాంబర వినాయకుడిగా అలంకరించారు. ఉమాసోమేశ్వర గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు బ్రహ్మాజోశ్యుల ప్రసాద్ మాట్లాడుతూ దాతల సహకారంతో విశేష అలంకారాలు చేస్తున్నామని, అందులో భాగంగా నందమూరి ఆంజనేయులు దంపతుల సౌజన్యంతో శాకాంబరుడిగా వినాయకుని అలంకరించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కాశిభొట్ల మణికంఠ, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణ

భగవద్గీత పారాయణ శిక్షణ తరగతులు

భీమవరం టౌన్ : నేటి తరానికి భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందని ధర్మరక్షావేదిక జిల్లా అధ్యక్షుడు తోరం సూర్యనారాయణ అన్నారు. సుంకర బ్రహ్మయ్య కల్యాణ మండపంలో కోపా సౌజన్యంతో భగవద్గీత పారాయణ శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. శిక్షణను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకుడు ఒబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, సోమేశ్వర భగవద్గీత పారాయణ గురువు యామిజాల ఉమామహేశ్వరశర్మ, యర్రంశెట్టి హరనాథ్, ఆరేటి సత్యనారాయణ, దారపురెడ్డి శేషయ్య, కంబాల రామారావు, జెఎస్ రామారావు, గంటా కృష్ణహరి, రావూరి అనంత, మురళీకృష్ణ, గంధం శ్రీదేవి, మహిళలు ఉన్నారు.



నిమజ్జనోత్సవానికి తరలివెళుతున్న వినాయకుడు.

ఉండ్రాలయ్యా.. ఉంటామయ్యా!

భీమవరంటౌన్ : చవితి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు వినాయక నిమజ్జనోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వామికి ఉద్వాసన పూజలు చేసి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఉంచి వివిధ రకాల వాయిద్యాలతో గణపతి బప్పా మోరియా అంటూ భారీగా ఊరేగించారు. పట్టణంలోని రెల్లి కాలనీ, చిన రంగనిపాలెం,మారుతీనగర్, గునుపూడి, టూటౌన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి విగ్రహాలను ఊరేగింపుగా తెచ్చి జీఅండ్‌వి కెనాల్‌లో నిమజ్జనాలు చేశారు.పట్టణంలోని 7వ వార్డు మారుతీనగర్ కాలనీలో మహిళలు భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులు పోరాటానికి సిద్ధంగా ఉండాలి : గంటా సుందరకుమార్

భీమవరం అర్బన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలంతా మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధంగా ఉండాలని, రాజ్యాధికారాన్ని అందిపుచ్చుకోవడానికి ఐక్యతతో ముందుకు సాగాలని దళిత యాక్షన్ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం 11వ వార్డులో యాపిల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్, సభ్యులు మురళీకుమార్, అంబేద్కర్, సూర్యారావు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ వాయిస్



న్యాయవిద్యపై దృష్టి పెట్టాలి

కముజు దుర్గాభవానీ, లా విద్యార్థిని,
డీఎన్ఆర్ లా కళాశాల

“ప్రతీఒక్కరూ న్యాయ విద్యపై ఆసక్తి కనబరిస్తే ఆ విద్యలో ఎంతో నైపుణ్యం ఉంటుంది. న్యాయవృత్తి చేసే వారికి ప్రస్తుతం సమాజంలో ఎంతో పేరుంది. చట్టాలపై అవగాహన పెంచుకుని న్యాయవిద్య అనంతరం న్యాయవృత్తిలోకి వెళ్ళి ప్రజలకు న్యాయం చేయాలి. ప్రస్తుతం ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసేందుకు న్యాయవృత్తి చేసేవారు పెరిగితే బాగుంటుంది. గతం కంటే న్యాయవృత్తి చేసే వారి సంఖ్య తగ్గుతున్నది. దాని వల్ల సమాజంలో న్యాయవాదులు కరువయ్యే అవకాశం ఉంది. అందువల్ల ప్రతీఒక్కరూ చట్టాలపై అవగాహన తెలుసుకుని న్యాయవిద్యపై దృష్టి పెట్టాలి.”

● భీమవరం క్రైం

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	జయజానకీ నాయక



నిమజ్జనంలో యువకులు.. పూజలు చేస్తున్న మహిళలు



నిమజ్జనాలకు తరలుతున్న గణనాథులు

గణనాథులు తరలె నిమజ్జనానికి..

వీరవాసరం : వినాయకచవితి సందర్భంగా వాడల్లో ప్రతిష్ఠించిన గణనాథులను నిమజ్జనానికి తరలించారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా 9 రోజుల్లో వినాయకులను నిమజ్జనం చేయడం ఆనవాయితీ. మూడవ రోజైన ఆదివారం పలు ప్రాంతాల్లోని గణనాథులను నిమజ్జనానికి తరలించారు. తీన్‌మార్ డప్పులు, డప్పువాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, యువకుల కేరింతల మధ్య గణపతి బప్పా మోరియా అంటూ పంట కాలువలకు తరలివెళ్ళారు. మండల కేంద్రంలో సహకార సంఘం వద్ద, మార్కెట్ ఏరియా, కోటసత్తెమ్మ గుడి ప్రాంతంలోని వినాయక విగ్రహాలను గ్రామోత్సవంగా తీసుకువెళ్ళి పశ్చిమకాలువలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామోత్సవంలో పులిహోర ప్రసాదాన్ని ఆయా గణపతి ఉత్సవ కమిటీలు పంచాయి.

బేతపూడిలో...

భీమవరం రూరల్ : వినాయకచవితి వేడుకల్లో ఆదివారం గణేష్ నిమజ్జనాలు వైభవంగా సాగాయి. చవితి వేడుకలు మూడవ రోజు కావడంతో బేతపూడి, తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ముందుగా వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఊరేగింపుగా విగ్రహాన్ని పురవీధుల గుండా సాగించారు. ఊరేగింపుగా వచ్చిన వినాయక విగ్రహాలకు మహిళలు హారతులు, పళ్ళు సమర్పించారు. ఊరేగింపులో మేళతాళాలతో యువత డ్యాన్స్‌లు వేస్తూ గ్రామ శివారులో ఉన్న పంటకాలువల్లో వినాయక విగ్రహ నిమజ్జనం చేశారు. ఐదవ రోజు, 9వ రోజు వినాయక విగ్రహ నిమజ్జనాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ వేడుకల కమిటీ సభ్యులు తెలిపారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న కోటిపల్లి బాబు.. పాల్గొన్న వైసీపీ నాయకులు

అభివృద్ధిని అడ్డుకోవడం లేదు

అవినీతి అధికారిని ప్రశ్నిస్తున్నాం : వైసీపీ

వీరవాసరం : వీరవాసరం మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్నారని, అధికారులపై దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారని భీమవరం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం తీర్మానించడం సమంజసం కాదని వీరవాసరం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వీరవాసరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అభివృద్ధికి తామేమి ఆటంకం కాదని, అభివృద్ధి చేస్తున్నామంటూ ప్రభుత్వ పథకాల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులను నిలదీస్తున్నామని, అయితే టీడీపీ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటున్నామని విమర్శించడం సరైంది కాదన్నారు. రెండేళ్ళుగా ఈ అధికారిపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నా ఇంతవరకు ఏ చర్యలు లేవని, అవినీతిని సమర్థిస్తూ అధికారికి మద్దతు పలుకుతున్నారని, ఆ సంఘటన వదిలి తమను విమర్శించడం సామెత చెప్పిన చందంగా ఉందని విమర్శించారు. సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ కోటిపల్లి బాబు, వీరవాసరం కమిటీ అధ్యక్షుడు నూకల కనకరావు, మద్దాల అప్పారావు, మద్దాల సత్యనారాయణమూర్తి, గుండా చిన్న, కొమ్మన సత్యనారాయణ, రమేష్, గోపీరాజు తదితరులు ఉన్నారు.

ముద్రగడ అరెస్ట్ అన్యాయం

వీరవాసరం : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు కల్పించడమే కాక ముద్రగడను అరెస్ట్ చేయడం అన్యాయమని వీరవాసరం మండల కాపునాడు నాయకులు విమర్శించారు. ఆదివారం వారు మాట్లాడుతూ 32 రోజులుగా గృహనిర్బంధంలో ఉంచి పాదయాత్రకు అనుమతి ఇచ్చినట్టుగానే ఇచ్చి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. మండల కాపుసంఘం అధ్యక్ష,కార్యదర్శులు మద్దాల సత్యనారాయణ యిర్రింకి సుబ్రహ్మణ్యం,వీరవాసరం కాపు సంఘం అధ్యక్షుడు గుండా సూర్యనారాయణ, అప్పారావు,కూనపురెడ్డి జయరాజు నిరసన వ్యక్తం చేశారు.



టౌన్ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛనీరు నిర్వహిస్తున్న రైల్వే అధికారులు

ప్రతీ నీటిబొట్టూ విలువైనదే

టౌన్ స్టేషన్ సూపరింటెండెంట్ దేవకుమార్

భీమవరంక్రైం : భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ఎంతో విజయవంతమైందని, అలాగే ప్రతీ ఏడాది రైల్వేశాఖలో స్వచ్ఛభారత్‌పై ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నామని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ దేవకుమార్ అన్నారు. స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా టౌన్ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛనీరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలు నీటిని వృధా చేస్తున్నారని, ప్రతీ నీటిబొట్టు ఎంతో విలువైనదన్నారు. నీటి వాడకంపై ప్రయాణికులందరికీ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మల్లిఖార్జున్, రవికిశోర్, శ్రీనివాసరావు,ప్రసాదరావు, సురేష్‌బాబు,విల్సన్, లైసెన్స్ పోర్టర్లు తదితరులు ఉన్నారు.



కాకినాడలో ఆదివారం జరిగిన ఎన్నికల సభ వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గాదిరాజు బాబు, తదితరులు

కాకినాడ ప్రచారంలో భీమవరం టీడీపీ నేతలు

భీమవరం :కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నిమిత్తం భీమవరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం నాయకులు వెళ్ళారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పాల్గొన్నారు. పలు వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సభలో పాల్గొన్న గాదిరాజు బాబును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు.



పోటీల ప్రారంభంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

సెయింట్‌మేరీస్‌లో హాకీ టోర్నమెంట్

భీమవరం ఎడ్యుకేషన్ :జాతీయ క్రీడాదినోత్సవాలు పురస్కరించుకుని నాలుగు రోజులు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో సెయింట్‌మేరీస్ హైస్కూల్ ప్రాంగణంలో హాకీ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆర్టీసీ డీఎం గిరిధర్‌కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయన్నారు. క్రీడాకారులు పోటీతత్వంతో క్రీడల్లో ప్రతిభ కనబరచాలని, గెలుపోటములను సహజంగా తీసుకోవాలని సూచించారు. ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ సభ్యుడు సాయిదుర్గాప్రసాద్ మాట్లాడుతూ జాతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకోవడం భారతదేశ క్రీడా వ్యవస్థకే గర్వకారణమన్నారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు ఈ హాకీ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని, పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారన్నారు. సెయింట్‌మేరీస్ హైస్కూల్ హెచ్‌ఎం వల్సమ్మ జార్జ్, కేతా ప్రసాద్, దుర్గారావు, ఈపి శేషులు పాల్గొన్నారు.



కొణితివాడలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ చినబాబు

మొక్కలు నాటిన సర్పంచ్

వీరవాసరం : ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా వీరవాసరం మండలంలోని ఐదు గ్రామాలకు రహదారులు వెంబడి, ప్రభుత్వస్థలాలు, పోరంబోకు స్థలాల్లో, పాఠశాలల్లోను మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమైంది.ఇటీవల బాలేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మొక్కలు నాటి ఈ పథ కాన్ని ప్రారంభించారు. కొణితివాడ పంచాయతీ పరిధిలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు(చినబాబు) ప్రారంభించారు.పంచాయతీ పరిధిలో 5 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు గాను వెలుగు పథకంలో వీటిని సరఫరా చేశారు. కొబ్బరి, పనస, మామిడి, పూల జాతులను రహదారుల వెంబడి నాటేందుకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చినబాబు మాట్లాడుతూ పర్యావరణాభివృద్ధికి దోహదం చేసే ఈ మొక్కలను ప్రతీఒక్కరూ విధిగా పెంచి పోషించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు సహకార సంఘం డైరెక్టర్ కాళ్ళ శంకర్, జోగి శ్రీనివాస్, రాపేటి రాము, కాండ్రేకుల సంజీవరావు, కోడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్శిటీ అడ్మిషన్లకు గడువు సెప్టెంబర్ 7

భీమవరం ఎడ్యుకేషన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ బిఏ, బీకాం, బీఎస్సీ, డిగ్రీల్లో ప్రవేశం కోసం అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు అంతర్‌జాలంలో నమోదు చేసుకోవడానికి చివరి తేదీ సెప్టెంబర్ 7 అని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు తెలిపారు. అర్హత పరీక్ష-2017, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా,అర్హత పరీక్ష-2013 నుంచి 2016 వరకు పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ రెండవ,మూడవ సంవత్సరాల ప్రవేశం కోసం అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు ఫీజు చెల్లించటానికి చివరి తేదీ సెప్టెంబర్ 7గా నిర్ణయించారని, మిగిలిన వివరాల కోసం స్టడీ సెంటర్ 7382929645 నెంబర్‌లో సంప్రదించవచ్చునన్నారు.